పేజీలు :12
వెల :5/-

జాతీయ తెలుగు దినపత్రిక www.mediatodaydaily.com

# మీడియా టుడే

మన మీడియా - మన సమాజం

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Rajamandri, Chittur, Visakhapatnam prakasham

సంపుటి : 01 | సంచిక : 27 | సోమవారం 27-4-2026 | పేజీలు 12 | వెల 5/-

# మండలస్థాయికి 'ప్రజావాణి'

**తొలుత రెవెన్యూ డివిజన్ స్థాయిలో.. ఫిర్యాదులను వేగంగా పరిష్కరించడమే లక్ష్యం**

**ప్రతీ అర్జీ, ఫిర్యాదు నమోదు చేయాలి**

**నిర్ణీత గడువులోగా వాటిని పరిష్కరించాలి**

**పరిష్కార పురోగతి అర్జీదారుకు తెలియాలి**

**ఫిర్యాదుల నమోదు, ట్రాకింగ్, పరిష్కారానికి ఒకే డిజిటల్ ప్లాట్‌ఫాం**

**ఆటో ఎస్కలేషన్, అవసరమైతే అప్పీలు వ్యవస్థ కూడా**

**అధికారులకు సీఎం రేవంత్ ఆదేశాలు**



**హైదరాబాద్, ఏప్రిల్ 26: మీడియా టుడే**

ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రజలకు మరింత చేరువ చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఇప్పటికే రాష్ట్ర, జిల్లా స్థాయిలో విజయవంతంగా కొనసాగుతున్న 'ప్రజావాణి'ని గ్రామీణ ప్రజలకు మరింత చేరువ చేయాలని, కార్యక్రమాన్ని మరింత పకడ్బందీగా అమలు చేయాలని స్పష్టం చేశారు. ఇందుకోసం ప్రజావాణి సేవలను మండల స్థాయికి విస్తరించాలని ఆదేశించారు. రాష్ట్ర స్థాయిలో హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో జిల్లా స్థాయిలో కలెక్టర్ల ఆధ్వర్యంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. ప్రజా వాణిలో అన్ని విభాగాలకు చెందిన అధికారులు ప్రజల నుంచి అర్జీలు, దరఖాస్తులను స్వీకరించి వాటిని వేగంగా పరిష్కంచేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నారు. అయితే, మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలో (ఎంసీహెచ్‌ఆర్‌డీ) ఆదివారం నిర్వహించిన సమావేశంలో ప్రజావాణికి సంబంధించి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సీఎంవో అధికారులకు ముఖ్యమంత్రి కీలక ఆదేశాలు చేశారు. దూర ప్రాంతాల నుంచి ప్రజలు హైదరాబాద్‌కు లేదా జిల్లా కేంద్రానికి వచ్చే బదులు ప్రజావాణి సేవలను ప్రజలకు మరింత చేరువ చేయాలని సీఎం రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా అన్నారు. అందులో భాగంగానే వెంటనే రెవెన్యూ డివిజన్ స్థాయిలో ప్రజావాణి ప్రారంభించాలని, తర్వాత దశలో మండల స్థాయికి ప్రజావాణిని విస్తరించాలని సూచించారు. ప్రజా వాణిలో వచ్చే ఫిర్యాదుల పరిష్కారానికి అన్ని స్థాయిల్లో అధికారులకు పూర్తి అధికారాలు ఇవ్వాలని ఆదేశించారు. ప్రజలిచ్చే ప్రతీ ఫిర్యాదును నమోదు చేయాలని, సంబంధిత విభాగాలకు పంపించాలని, పరిష్కార పురోగతిని అర్జీదారునికి తెలియజేయాలని స్పష్టం చేశారు. ఫిర్యాదుల పరిష్కారానికి నిర్ణీత గడువులు ఉండాలని చెప్పారు. ఫిర్యాదుల నమోదు, ట్రాకింగ్, పరిష్కారానికి ఏకీకృత డిజిటల్ ప్లాట్‌ఫాం అభివృద్ధి చేయాలని ఆదేశించారు. జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో రియల్ టైమ్ మానిటరింగ్ ఉండాలని సూచించారు. ప్రతీ స్థాయిలో ప్రజావాణికి ప్రత్యేకంగా నోడల్ అధికారులను నియమించాలని ఆదేశించారు. ప్రతి జిల్లాలోనూ, ప్రతి శాఖలో ప్రత్యేక ప్రజావాణి విభాగాలు ఏర్పాటు చేయాలని చెప్పారు. ఒక స్థాయిలో పరిష్కారం కాకపోతే, పైస్థాయి అధికారికి అర్జీ అందేలా ఆటో ఎస్కలేషన్ వ్యవస్థను అమలు చేయాలని, అవసరమైతే అప్పీలు వ్యవస్థను కూడా ప్రవేశపెట్టాలని సూచించారు.

**డ్యాష్‌బోర్డ్ ద్వారా పరిష్కార పురోగతి తెలుసుకునే వీలు**

ఫిర్యాదుల పరిష్కార ప్రక్రియలో ఎలాంటి రాజీ ఉండకూడదని స్పష్టం చేశారు. జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో క్రమం తప్పకుండా సమీక్షలు నిర్వహించి, పెండింగ్ ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. డ్యాష్‌బోర్డ్ ద్వారా పరిష్కార పురోగతి తెలుసుకునే వీలుండాలని, ఎక్కడైనా ఆలస్యం జరిగితే సంబంధిత అధికారులను బాధ్యులను చేయాలని చెప్పారు. ప్రజావాణి సేవల వికేంద్రీకరణతో జిల్లా, రాష్ట్ర స్థాయిలో పెండింగ్ అర్జీల సంఖ్య తగ్గుతుందని, కిందిస్థాయిలోనే కొన్ని పరిష్కరించే వీలుంటుందని సీఎం అభిప్రాయపడ్డారు. ప్రజలకు నమ్మకంగా ఉండేలా ప్రజావాణి సేవలు అందించాలని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

# వాయుసేనకు కొత్త తేజస్

**ఫస్ట్ ఫ్లైట్‌కు సిద్ధమైన తేజస్ ఎంకే2**




**న్యూఢిల్లీ, ఏప్రిల్ 26 మీడియా టుడే**

మన రక్షణ పరిశోధన, అభివృద్ధి సంస్థ (డీఆర్‌డీవో) దేశీయంగా అభివృద్ధి చేస్తున్న తేజస్ ఎంకే2 విమానం ఫస్ట్ ఫ్లైట్‌కు దాదాపు సిద్ధమైంది. తొలుత టాక్సీ ట్రయల్స్ నిర్వహించి (నేలపై నడిపి) ఆ తర్వాత రెండు రోజుల్లోనే ఫస్ట్ ఫ్లైట్ నిర్వహించనున్నట్టు సమాచారం. డీఆర్‌డీవోనే అభివృద్ధి చేసిన 4.5 జనరేషన్ యుద్ధవిమానాలైన 'తేజస్ ఎంకే-1ఏ'లు ఐదారు విమానాలు సిద్ధంగా ఉన్నాయి గానీ.. వాటిని వాయుసేన అమ్ములపొదిలోకి ఇంకా చేర్చలేదు. అయితే, ఆ విమానాలతో పోలిస్తే తేజస్ ఎంకే2 విమానాలు మరింత శక్తిమంతమైనవి. వాటి ఇంధన సామర్థ్యం, రేంజ్, ఫ్రంటల్ (ముందువైపు) స్టెల్త్ సామర్థ్యం చాలా ఎక్కువ. ఎక్కువ ఆయుధాలను మోసుకెళ్లగలవు. తేజస్ ఎంకే-1ఏ విమానాల్లో వాడిన ఇంజన్లు జీఈ ఎఫ్-404 రకంవైతే.. తేజస్ ఎంకే2లో వాడిన ఇంజన్లు వాటికంటే శక్తిమంతమైన ఎఫ్-414 ఇంజన్లు. అమెరికా ఎఫ్-18 యుద్ధవిమా నాల్లో వాడే ఇంజన్లు ఇవే. రేడార్, ఎలక్ట్రానిక్ వార్‌ఫేర్‌లో తేజస్ ఎంకే2 విమానాలు రఫేల్ కంటే మెరుగైన సామర్థ్యం కలిగినవి. ఇందులో వాడే ఉత్తమ్ రేడార్.. గాలియం నైట్రైడ్ రేడార్. రఫేల్ రేడార్ కంటే ఎక్కువ రేంజ్ (200 కి.మీ.) కలిగి ఉంటుంది. శత్రుదేశాలు జామింగ్ చేయకుండా తట్టుకుని నిలబడగలదు. రఫేల్‌తో పోలిస్తే.. ఎక్కువ ఎత్తులో బాగా పనిచేయగలదు.

## ఎమ్మెల్సీలుగా కోదండరాం, అజారుద్దీన్

**గవర్నర్ కోటాలో నియమిస్తూ గెజిట్ నోటిఫికేషన్ విడదల**

**నేడు ఎమ్మెల్సీగా కోదండరాం ప్రమాణ స్వీకారం**



**హైదరాబాద్, ఏప్రిల్ 26 మీడియా టుడే**

ప్రభుత్వ సిఫారసుతో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శివప్రతాప్ శుక్లా నామినేట్ చేసిన కోదండరాం, మంత్రి అజారుద్దీన్‌లను శాసన మండలి సభ్యులు (ఎమ్మెల్సీ)గా నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఆదివారం గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఆదివారం నుంచి ఆరేళ్లపాటు వీరు ఎమ్మెల్సీలుగా కొనసాగనున్నట్లు తెలిపింది. అయితే, గవర్నర్ కోటా ఎమ్మెల్సీ అభ్యర్థిత్వాలపై సుప్రీంకోర్టులో కేసు విచారణలో ఉంది. తుది తీర్పు ప్రభుత్వాని అనుకూలంగా వస్తే వీరి సభ్యత్వాలకుఎలాంటి ప్రమాదం ఉండబోదని శాసనమండలి వర్గాలు చెబుతున్నాయి. వాస్తవానికి గవర్నర్ కోటాలోని ఈ రెండు ఎమ్మెల్సీ సీట్లు 2023, మే 27నే ఖాళీ అయ్యాయి. అప్పటి కేసీఆర్ ప్రభుత్వం ఈ సీట్ల కోసం బీఆర్ఎ?సపార్టీ నేతలు దాసోజు శ్రవణ్, కుర్రా సత్యనారాయణ పేర్లను ప్రతిపాదించగా.. అప్పటి గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ తిరస్కరించారు. ప్రభుత్వ ప్రతిపాదనలను గవర్నర్ తిరస్కరించడం రాజ్యాంగ వ్యతిరేకమంటూ దాసోజు శ్రవణ్, కుర్రా సత్యనారాయణలు కోర్టును ఆశ్రయించారు. 2023లో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఈ రెండు సీట్లకు కోదండరాం, అమెర్ అలీఖాన్‌ల పేర్లను ప్రతిపాదించింది. గవర్నర్ ఆమోదంతో కొద్ది నెలల పాటు వారు ఎమ్మెల్సీలుగా కొనసాగారు. అయితే, ఎమ్మెల్సీలుగా వీరి నియామకం చెల్లదని సుప్రీంకోర్టు తీర్పునిచ్చి.. తాజా ప్రతిపాదనలు పంపాలని సూచించింది. ఆ సూచన మేరకు కోదండరాం పేరును కొనసాగిస్తూ.. అమెర్ అలీఖాన్ స్థానంలో అజారుద్దీన్ పేరును అప్పటి గవర్నర్ జిష్ణుదేవ్ వర్మకు ప్రభుత్వం పంపింది. కేసు ఇంకా విచారణలో ఉండటంతో గవర్నర్ ఆ ప్రతిపాదనను పెండింగ్‌లో పెట్టారు. తాజాగా కోర్టు చేసిన సూచన మేరకు ఇటీవల సీఎం రేవంత్‌రెడ్డి కొత్త గవర్నర్ శివప్రసాద్ శుక్లాను కలిసి వీరిని ఎమ్మెల్సీలుగా నామినేట్ చేయాలని కోరారు. న్యాయ నిపుణుల సలహాలు తీసుకున్న గవర్నర్.. కోదండరాం, అజారుద్దీన్‌లను శనివారం నామినేట్ చేశారు. దాని ఆధారంగా ఆదివారం ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. కోదండరాం నేడు ఎమ్మెల్సీగా ప్రమాణం చేయనున్నారు. కాగా, ప్రభుత్వ నిర్ణయం మంత్రి అజారుద్దీన్‌కు పెద్ద ఊరటనే ఇచ్చింది. ఆయన మంత్రిగా బాధ్యతలు తీసుకుని ఈ నెల 30 నాటికి ఆరు నెలలు పూర్తవుతుంది. ఆలోపు చట్టసభల్లో ఆయన సభ్యుడు కాకపోతే నిబంధనల ప్రకారం మంత్రి పదవిని కోల్పోవాల్సి వస్తుంది. తాజాగా ప్రభుత్వం గెజిట్ జారీచేయటంతో పదవీ గండం తప్పించుకున్నారు.

# 'నో స్టాక్' బోర్డులు కనిపించొద్దు !

**నేటిలోగా పెట్రోల్, డీజిల్ సరఫరా పెంచాలి**

**ఎక్కడా బ్లాక్‌లో అమ్మకాలు జరగకూడదు**


**ముఖ్యంగా రైతులకు ఇబ్బందులు రానీయొద్దు: సీఎం చంద్రబాబు**

**సమస్య పరిష్కారానికి టాస్క్‌ఫోర్స్, కంట్రోల్ రూమ్**

**ఉన్నట్టుండి 'క్రెడిట్' విధానం మార్చేస్తే ఎలా?**

**ఆయిల్ కంపెనీల తీరుపై ముఖ్యమంత్రి అసహనం**

**రాష్ట్రంలో 421 బంకులే మూతపడ్డాయి: అధికారులు**




**అమరావతి, ఏప్రిల్ 26 మీడియా టుడే**

రాష్ట్రంలో పెట్రోలు, డీజిల్ కష్టాలపై సీఎం చంద్రబాబు నేరుగా రంగంలోకి దిగారు. ఆదివారం ఉదయం ముంబై నుంచి ఒకసారి, రాష్ట్రానికి చేరుకున్న తర్వాత తన క్యాంపు కార్యాలయం నుంచి మరోసారి సీఎస్ సాయిప్రసాద్, ఉన్నతాధికారులు, ఆయిల్ కంపెనీల ప్రతినిధులతో టెలికాన్ఫరెన్స్‌లో వరుస సమీక్షలు నిర్వహించారు. డిమాండ్‌కు తగ్గట్టుగా సరఫరా ఉండేలా చూడాలని.. ఇంధన సంక్షోభం తొలగిపోయి సాధారణ పరిస్థితులు నెలకొనేలా తక్షణ చర్యలు తీసుకోవాలని, సోమవారం నాటికి ఎక్కడా పెట్రోల్ బంకుల వద్ద 'నో స్టాక్' బోర్డులు కనిపించకూడదని స్పష్టం చేశారు. ముఖ్యంగా వరి కోత యంత్రాలకు డీజిల్ కొరత రానివ్వొద్దన్నారు. ఎక్కడా బ్లాక్‌లో పెట్రోలు, డీజిల్ అమ్మకాలు జరగడానికి వీల్లేదని చెప్పారు. రిటైలర్లకు క్రెడిట్ విషయంలో ఉన్నట్టుండి పాలసీ మార్చడం ఏంటని ఆయిల్ కంపెనీల ప్రతినిధులను నిలదీశారు. ప్రజలను, ప్రభుత్వాన్ని ఉద్దేశపూర్వకంగా ఇబ్బంది పెట్టాలని చూస్తే అనుమతులపై పునరాలోచన చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. రాష్ట్రంలో మళ్లీ సాధారణ పరిస్థితి నెలకొనే వరకు రెవెన్యూ, పోలీసు, లీగల్ మెట్రాలజీ విభాగాలతో ప్రత్యేక టాస్క్‌ఫోర్స్, కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేయాలని కలెక్టర్లను ఆదేశించారు.

**పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోండి**


ముందుగా 'బెస్ట్ రిఫార్మర్ ఆఫ్ ద ఇయర్' అవార్డు అందుకొనేందుకు శనివారం ముంబై వెళ్లిన ఆయన.. తిరిగి ఏపీకి బయల్దేరే ముందు ఆదివారం ఉదయం అక్కడి నుంచే సీఎస్, ఇతర ఉన్నతాధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఇంధన సమస్యపై సాయంత్రంలోగా తనకు నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 4,510 పెట్రోలు బంకులు (అవుట్ లెట్లు) ఉండగా... వాటిల్లో పెట్రోల్, డీజిల్ కొరత కారణంగా 421 బంకులు మూతపడ్డాయని ఈ సందర్భంగా అధికారులు వివరించారు. ఇంధన సరఫరా గతంలో కంటే పెరిగినా.. వాహనదారుల ప్యానిక్ కొనుగోళ్ల కారణంగా అకస్మాత్తుగా డిమాండ్ పెరిగిందన్నారు. ఆయిల్ సంస్థలు శనివారం 10,345 కిలో లీటర్ల పెట్రోల్, 14,156 కిలో లీటర్ల డీజిల్‌ను సరఫరా చేసినట్లు చెప్పారు. ఇంధన కొరత ఉందన్న భయాందోళనలతో వాహనదారులు పెట్రోలు బంకుల దగ్గర బారులు తీరుతూ ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఆక్వా రైతులు డ్రమ్ముల్లో కొనుగోళ్లు జరుపుతారని, వారికి పెట్రోలు, డీజిలు విక్రయించే విషయంలో సమస్య తలెత్తుతోందని వివరించారు. తర్వాత రాష్ట్రానికి చేరుకున్న వెంటనే సీఎం తన క్యాంపు కార్యాలయం నుంచి మరోసారి ఉన్నతాధికారులు, ఆయిల్ కంపెనీల ప్రతినిధులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. రిటైల్ ఔట్‌లెట్ల దగ్గర వాణిజ్య వినియోగదారులు కొనుగోళ్లు జరపడం వల్లే సమస్య తలెత్తిందని అధికారులు వివరించారు. సాధారణ రోజులతో పోలిస్తే శనివారం ఒక్కసారిగా 34 శాతం డిమాండ్ పెరిగిందని చెప్పారు. ఆదివారం కూడా 22 శాతం అధికంగా డిమాండ్ ఉందని తెలిపారు. డీజిల్ అమ్మకాలు సాధారణ పరిస్థితులతో (రోజుకు 9,048 కిలోలీటర్ల అమ్మకాలు) పోలిస్తే.. శనివారం 16 శాతం డిమాండ్ (10,556 కిలో లీటర్లు) పెరిగిందని, ఆదివారం కూడా 3 శాతం అధికంగా ఉందని చెప్పారు. నయారా, రిలయెన్స్, జియో తదితర ప్రైవేట్ కంపెనీలు తమ బంకులకు ఇంధన సరఫరాను పూర్తిగా నిలిపివేయడం వల్ల సమస్య మరింత తీవ్రమైందని కలెక్టర్లు సీఎంకు చెప్పారు. గురువారమే సమస్యను గుర్తించామని అధికారులు చెప్పగా.. సీఎం మరింత సీరియస్ అయ్యారు. 3 రోజుల క్రితమే గుర్తించినప్పుడు పరిస్థితిని చక్కదిద్దేందుకు ఎందుకు చర్యలు తీసుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. నివేదికలివ్వడం కాదని, ఫలితాలు చూపించాలని చురకలంటించారు. వ్యవసాయం, ఆక్వా రంగాలకు డీజిల్ అవసరాలు పెరిగాయని, ప్రస్తుత రబీ సీజన్‌లో వరికోత యంత్రాలకు డీజిల్ కొరత రానివ్వొద్దని ముఖ్యమంత్రి ఆదేశించారు.

# ట్రంప్‌పై హత్యాయత్నం!

**వాషింగ్టన్‌లోని హిల్టన్ హోటల్లో వైట్‌హౌస్ కరస్పాండెంట్ల విందులో ఘటన**

**కార్యక్రమంలో ట్రంప్, మెలానియా, వాన్స్, ఉషా, హెగ్సెత్, రూబియో తదితరులు**

**హోటల్లోకి వెళ్లేందుకు యత్నించిన దుండగుడు - భద్రతా చెక్ పాయింట్ వద్ద కాల్పులు**



**వాషింగ్టన్, ఏప్రిల్ 26: మీడియా టుడే**

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పాల్గొన్న వైట్‌హౌస్ కరస్పాండెంట్ల విందులో కాల్పులు కలకలం సృష్టించాయి. వాషింగ్టన్‌లో శ్వేతసౌధం సమీపంలోని హిల్టన్ హోటల్‌లో ఏటా ఈ విందు ఏర్పాటు చేస్తారు. శనివారం రాత్రి జరిగిన విందుకు అధ్యక్షుడు ట్రంప్, ప్రథమ మహిళ మెలానియా, ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్, ఆయన సతీమణి ఉషా వాన్స్ సహా పలువురు నేతలు, జర్నలిస్టులు, ప్రముఖులు దాదాపు 2500 మంది హాజరయ్యారు. స్థానిక కాలమానం ప్రకారం రాత్రి 8.30 గంటల సమయంలో అందరూ విందు ఆరగించేందుకు సిద్ధమవుతుండగా.. ఒక్కసారిగా కాల్పుల శబ్దం వినిపించింది. ఆ సమయంలో వైట్‌హౌస్ కరస్పాండెంట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు జియాంగ్‌తో ట్రంప్ మాట్లాడుతున్నారు. వెంటనే అప్రమత్తమైన సీక్రెట్ సర్వీసెస్ ఏజెంట్లు, ఇతర భద్రతా సిబ్బంది విందు జరుగుతున్న హాల్‌లోకి ప్రవేశించి ట్రంప్, మెలానియా, వాన్స్, ఉషా వాన్స్, రక్షణశాఖ మంత్రి పీట్ హెగ్సెత్, విదేశాంగ శాఖ మంత్రి మార్కో రుబియోలను అక్కడి నుంచి సురక్షిత ప్రాంతానికి తరలించారు. కాల్పుల శబ్దం వినిపించడం, భద్రతాధికారులు రావడంతో వందలాది మంది అతిథులు హాహాకారాలు చేస్తూ పరుగులు పెట్టారు. చాలా మంది ప్రాణభయంతో డిన్నర్ టేబుళ్ల కింద దాక్కున్నారు. ఐదు నుంచి ఎనిమిది రౌండ్ల కాల్పుల శబ్దాలు వినిపించినట్లు విందులో పాల్గొన్నవారు తెలిపారు. కాగా, ఏటా జరిగే శ్వేతసౌధం మీడియా కరస్పాండెంట్ల విందుకు అధ్యక్షుడి హోదాలో ట్రంప్ హాజరవడం ఇదే తొలిసారి కావడం గమనార్హం. డిన్నర్ వద్ద సీక్రెట్ సర్వీసెస్ బృందం ఏర్పాటు చేసిన భద్రతా తనిఖీ కేంద్రాన్ని దాటుకొని ఓ దుండగుడు షాట్ గన్, హ్యాండ్ గన్, పలు కత్తులతో హోటల్‌లోనికి ప్రవేశించేందుకు ప్రయత్నించాడు. అడ్డుకున్న భద్రతా సిబ్బంది పైకి కాల్పులు జరిపాడు. వెంటనే ఎదురుకాల్పులు జరిపిన సిబ్బంది, అతన్ని వెంబడించి అదుపులోకి తీసుకొన్నాయి. ఈ కాల్పుల్లో ఓ సీక్రెట్ సర్వీస్ ఏజెంట్ గాయపడినట్లు వాషింగ్టన్ డీసీ పోలీస్ కమిషనర్ జెఫ్రీ వెల్లడించారు. నిందితుడిని 31 ఏళ్ల కోల్ థామస్ అలెన్‌గా గుర్తించారు. అతను కాలిఫోర్నియాలోని టోరెన్స్ ప్రాంతానికి చెందినవాడని, హిల్టన్ హోటల్‌లో అతిథి అని జెఫ్రీ చెప్పారు. కాల్పుల ఘటనలో అతిథులెవరికీ ఎలాంటి హానీ జరగలేదన్నారు. థామస్‌ను సోమవారం కోర్టులో హాజరుపర్చనున్నట్లు చెప్పారు. కాగా, హిల్టన్ హోటల్‌లోనే నిందితుడు ఆయుధాన్ని సిద్ధం చేసినట్లు ప్రత్యక్ష సాక్షిని ఉటంకిస్తూ అమెరికా మీడియా వెల్లడించింది. కాగా, ట్రంప్, ఆయన ప్రభుత్వంలోని అధికారులే నిందితుడి లక్ష్యమని తాత్కాలిక అటార్నీ జనరల్ టాడ్ మీడియాకు వెల్లడించారు. కాల్పుల ఘటన జరిగిన కొన్ని గంటల తర్వాత ట్రంప్ మీడియాతో మాట్లాడారు. సీక్రెట్ సర్వీస్ ఏజెంట్లు, అధికారులు అద్భుతంగా పనిచేశారని కొనియాడారు. క్షణాల్లోనే ఎంతో వేగంగా, ధైర్యంగా స్పందించి కాల్పులు జరిపిన వ్యక్తిని పట్టుకున్నట్లు వెల్లడించారు. తామంతా సురక్షితంగా ఉన్నామని ట్రంప్ పేర్కొన్నారు. అధ్యక్ష పదవి ప్రమాదాలతో కూడుకున్నదన్న విషయం తనకు స్పష్టంగా తెలుసని చెప్పారు.

# జనగణనలో అంతా భాగస్వాములు అవ్వండి

**దేశ ప్రజలకు మన్ కీ బాత్ ద్వారా ప్రధాని మోదీ పిలుపు**



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 26 మీడియా టుడే**

జనగణనలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని ప్రధాని మోదీ పిలుపునిచ్చారు. ఆదివారం 'మన్ కీ బాత్' 133వ ఎపిసోడ్‌లో దేశ ప్రజలను ఉద్దేశించి ప్రధాని ప్రసంగించారు. "ప్రస్తుతం మన దేశంలో అత్యంత కీలకమైన 'జనగణన-2027' మహా యజ్ఞం జరుగుతోంది. ఈసారి జనగణనను పూర్తి డిజిటల్ రూపంలోకి మార్చాం. గణన కోసం మీ ఇంటికి వచ్చే సిబ్బంది తమ మొబైల్ యాప్ ద్వారా సమాచారాన్ని నమోదు చేస్తారు. అయితే, మీ సౌలభ్యం కోసం ఈసారి 'స్వీయ గణన' సదుపాయాన్ని కల్పించాం. సిబ్బంది వచ్చే 15 రోజుల ముందే మీరు స్వయంగా మీ వివరాలను నమోదు చేసుకోవచ్చు. అలా పూర్తి చేసినప్పుడు లభించే ప్రత్యేక ఐడీ సంఖ్యను సిబ్బందికి చూపిస్తే సరిపోతుంది. దీనివల్ల సమాచారాన్ని మళ్లీ నమోదు చేయాల్సిన అవసరం ఉండదు. జనగణన కేవలం ప్రభుత్వ కార్యక్రమం కాదు. మనందరి బాధ్యత. మీరు అందించే సమాచారం పూర్తి సురక్షితంగా, గోప్యంగా ఉంటుంది. మనమందరం కలిసి ఈ ప్రక్రియలో భాగస్వాములై 'జనగణన-2027'ను దిగ్విజయం చేద్దాం." అని మోదీ పిలుపునిచ్చారు.

# నిరుపేదదళితులకుఎస్సీ కార్పొరేషన్ ద్వారాఐదులక్షల వరకురుణాలు ఇవ్వాలి

## నేలకొండపల్లి మండల బిజెపి దళిత మోర్చా అధ్యక్షుడు గుండె పొంగు క్రాంతి



**నేలకొండపల్లి ఏప్రిల్ 26 మీడియా టుడే**

రాష్ట్రంలో ఉన్న నిరుపేద దళితులకు ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ఒక్కొక్కరికి ఐదు లక్షల రూపాయల మేరకు రుణాలు ఇచ్చి ఆదుకోవాలనినేలకొండపల్లి మండల భారతీయ జనతా పార్టీ దళిత మోర్చా అధ్యక్షుడు గుండె పొంగు క్రాంతి డిమాండ్ చేశారు. ఆదివారం నేలకొండపల్లి మండల పరిధిలోని కొత్తూరు గ్రామంలో నేలకొండపల్లి మండలం భారతీయ జనతా పార్టీ దళిత మోర్చా మండల కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా గుండె పొంగు క్రాంతి మాట్లాడుతూ. కెసిఆర్ ప్రభుత్వం దళితులకు దళిత బంధు ఇచ్చి ఆదుకుందని ఆ పథకం అందరికీ అందలేదని వారి పార్టీ కార్యకర్తలకు మాత్రమే ఇచ్చుకున్నారని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం పార్టీలకు అతీతంగా నిరుపేద దళితులందరికీ బ్యాంకుల తో సంబంధం లేకుండా ఎస్సీ కార్పొరేషన్ ద్వారారుణాలు ఇచ్చి ఆదుకోవాలనిఆయనప్రభుత్వాన్ని కోరారు. భూమిలేని నిరుపేదలకు కనీసం మూడు ఎకరాల భూమి ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఇండ్లు లేని దళితులకు ఇళ్లస్థలం ఇచ్చి కట్టుకోవడానికి నిధులు మంజూరు చేయాలని. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఎస్సీ ఎస్టీ బ్యాక్ లాగ్ పోస్టులు భర్తీ చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్. మండల కార్యదర్శి మల్లెబోయిన గోవిందరావు. దళిత మోర్ఛ జిల్లా మాజీ అధ్యక్షుడు సూరేపల్లి జ్ఞాన రత్నం. కొదమ గుండ్ల స్వామి దాసు. టి సతీష్. కె నాగరాజు.ఎస్ వెంకటేష్. తదితరులు పాల్గొన్నారు.

# భ్రమరాంబికా మాత అమ్మవారికి 5 తులాల బంగారు హారం సమర్పించిన దాతలు.

**అమీన్ పూర్ /పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, ఏప్రిల్ 26**



సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్ పరిధిలోని బీరంగూడ శ్రీ భ్రమరాంబిక సహిత మల్లికార్జున స్వామి ఆలయంలో భ్రమరాంబికా మాతకు భక్తులు ఐదు తులాల బంగారు హారాన్ని సమర్పించారు. రామచంద్రాపురానికి చెందిన ముక్కిరాల పద్మనాభరావు --శారదాదేవి దంపతులు, ముక్కిరాల మదన్‌మోహన్‌రావు గిరిజాదేవి దంపతులు తమ మొక్కు తీర్చుకునేందుకు ఈ బంగారు హారాన్ని అమ్మవారికి ఆలయ చైర్మన్ బైంసా సుధాకర్ యాదవ్, కార్యనిర్వాహణాధికారి శశిధర్ గుప్తా సమక్షంలో ఈ హారాన్ని అందజేశారు. బీరంగూడ ఆలయం మరో శ్రీశైలంగా ప్రసిద్ధి చెందగా, ఇక్కడ వెలసిన భ్రమరాంబికా దేవి కోరిన కోరికలను తీర్చే కల్పవల్లిగా భక్తుల విశ్వాసం. విశేష మహిమలతో ప్రసిద్ధి చెందిన మల్లికార్జున స్వామి, భ్రమరాంబికా దేవి ఆశీస్సులు తమ కుటుంబంపై ఎల్లవేళలా ఉండాలని దాతలు ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పాలకమండలి సభ్యులు, దేవాదాయ శాఖ అధికారి మల్లికార్జున రెడ్డి, ముఖిరాల వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నర్సాపూర్ మున్సిపాలిటీ నగరాభివృద్ధికి అభివృద్ధికి రూ.15కోట్లు

**ప్రజల శ్రేయస్సే లక్ష్యం - ప్రజాప్రతినిధులు సేవాభావంతో పనిచేయాలి**

**సంబరంగా ఇందిరమ్మ గృహప్రవేశాలు**

**నారాయణపూర్ గ్రామాల్లో బడిబాట కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి**

**నర్సాపూర్ మున్సిపాలిటీ 04 ,6 వ వార్డులో ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి**



**సంగారెడ్డి / పటాన్ చెరు ప్రతినిధి మీడియా టుడే, ఏప్రిల్ 26 :**

నర్సాపూర్ మున్సిపాలిటీ పరిధిలో తెలంగాణ రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగారాలు, గనులు మరియు భూగర్భ శాస్త్ర మంత్రిత్వ శాఖల మరియు మెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి శనివారం విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా నర్సాపూర్ శాసనసభ్యులు సునీత లక్ష్మారెడ్డి, పట్టభద్రుల ఎమ్మెల్సీ అంజిరెడ్డి ,జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ , మున్సిపల్ చైర్ పర్సన్ లక్ష్మీ రాజ యాదవ్ , గ్రంధాలయ చైర్మన్ చిలె మల సుహాసినిరెడ్డి, మెదక్ ఆర్డీవో రమాదేవి, నర్సాపూర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జి ఆవుల రాజి రెడ్డి ప్రజా ప్రతినిధులతో కలిసి, మంత్రి పాల్గొన్నారు. మొదటిగా నగర అభివృద్ధి పథకం కింద నర్సాపూర్ మున్సిపాలిటీ లో రూ.15 కోట్లతో వివిధ అభివృద్ధి పనులకు నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మ రెడ్డి తో మెదక్ కలెక్టర్ ప్రతిమ సింగ్ తో కలిసి మంత్రి వివేక్ వెంకటస్వామి శంకుస్థాపన చేశారు. పర్యటనలో భాగంగా మంత్రి నర్సాపూర్ 04,06 వ వార్డులలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు వార్డ్ (4వ్ర) దుద్దాల దుర్గమ్మ భర్త అశోక్ 6వ్ర వార్డు మహమ్మద్ షకీరా బేగం భర్త యూసఫ్ ఉద్దీన్ గృహప్రవేశ కార్యక్రమాల్లో పాల్గొని, పూజలు నిర్వహించి లబ్ధిదారులతో కలిసి గృహాలను ప్రారంభించారు. అనంతరం నారాయణపూర్ గ్రామంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమ సంక్షేమ వారోత్సవాల్లో భాగంగా బడిబాట కార్యక్రమాన్ని మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, నర్సాపూర్ పట్టణ అభివృద్ధికి ప్రత్యేక మున్సిపల్ సమావేశం ఏర్పాటు చేసి సమగ్ర ప్రణాళికతో ముందుకు సాగుతున్నట్లు సూచించారు. మున్సిపాలిటీ నగరాభివృద్ధికి రూ.15 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. ప్రజల శ్రేయస్సే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, రాజకీయాలకు అతీతంగా అందరికీ సమానంగా అభివృద్ధి ఫలాలు అందేలా కృషి చేయాలని సూచించారు. వేసవి కాలంలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా చైర్‌పర్సన్, వైస్ చైర్‌పర్సన్, కౌన్సిలర్లు ప్రతిరోజూ సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజలతో నిత్యం ఉంటూ ఉదయం, సాయంత్రం సమయం కేటాయిస్తే మంచి ఫలితాలు సాధ్యమవుతాయని తెలిపారు. ప్రజా ప్రభుత్వం నిరంతరం ప్రజల కోసం పని చేస్తుందని, ప్రతి ప్రజాప్రతినిధి బాధ్యతగా ప్రజలకు సేవ చేయాలని మంత్రి కోరారు. కొత్తగా ఎన్నికైన సభ్యులు అధికారులతో సమన్వయం చేసుకొని సమస్యలను పరిష్కరించాలని సూచించారు.ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందించే విధంగా విద్యావ్యవస్థను బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం పటిష్ట చర్యలు తీసుకుంటుందని మంత్రి తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య ఉచితంగా అందిస్తున్నామని నమోదు పెంచుకోవాలని ఆ దిశలో జరిగే బడిబాట కార్యమాన్ని విజయవంతం చేసేందుకు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తాహసిల్దారులు, జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్యుల సంక్షేమానికి సహకారం

## అమీన్ పూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్



**అమీన్ పూర్ ప్రతినిధి, మీడియా టుడే, ఏప్రిల్ 26 :**

ఆర్యవైశ్యుల సంక్షేమానికి ఎల్లప్పుడు సంపూర్ణ సహకారం అందిస్తామని అమీన్ పూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్ అన్నారు. ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవం శ్రీ వాసవి మాత జయంతి పురస్కరించుకొని ఆదివారం బీరంగూడ మల్లికార్జున స్వామి దేవాలయం ప్రాంగణంలో ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉత్సవాల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వాసవి మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సమాజ సేవలో ఆర్యవైశ్యుల పాత్ర అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో అమీన్ పూర్ మాజీ ఎంపీపీ దేవానందం, సీనియర్ నాయకులు రమేష్ గౌడ్, జ్ఞానేశ్వర్, ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

# శ్రీ వాసవీ మాత జయంతి వేడుకల్లో పాల్గొన్న బిరంగూడా డివిజన్

## భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు ఈర్ల రాజు ముదిరాజ్



**అమీన్ పూర్ ప్రతినిధి, మీడియా టుడే, ఏప్రిల్ 26 :**

అమీన్ పూర్ మడలం బిరంగూడ డివిజన్ లో బీరంగూడ గుట్ట పైన శ్రీ వాసవి మాత జయంతి వేడుకల్లో బీరంగూడ డివిజన్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు ఈర్ల రాజు ముదిరాజ్ పాల్గొని ప్రత్యక పూజలు చేశారు. అయన మాట్లాడుతూ ఈ బిరంగడు గుట్ట పైన వాసవి మాత దేవాలయాన్ని నిర్మించేందుకు పూర్తి సహాయ సహకారాలు ఉంటాయన్నారు. అంతేకాకుండా ఇదివరకే పటాన్ చెరు శాసనసభ్యులు మహిపాల్ రెడ్డి వాసవి మాత దేవాలయం గురించి హామీ ఇచ్చారని, ఈ హామీని నెరవేర్చాలని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డిని కూడా కోరుతామన్నారు. అంతేకాకుండా బిరంగూడ గూట్టపైన పెద్ద ఎత్తున శ్రీ వాసవి మాత జయంతిని నిర్వహిస్తున్న ఆర్యవైశ్య మిత్రులకు ఆర్యవైశ్య సంఘం నాయకులకు మా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు కొండ లక్ష్మణ్, శ్రీనివాస్ గుప్తా, నాగరాజు గుప్తా, భైరవ గుప్త, రాకేష్ గుప్తా, సందీప్ గుప్తా, ఆర్యవైశ్య సంఘం నాయకులు ప్రజలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కె ఎస్‌జి యువసేన ఆధ్వర్యంలో చలివేంద్రాలు

## వాటర్ డిస్పెన్సర్లను ప్రారంభించిన కాట దంపతులు



**అమీన్ పూర్ / పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, ఏప్రిల్ 26 :**

వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రజల దాహార్తిని తీర్చేందుకు కె ఎస్ జి యువసేన సభ్యులు ముందుకు రావడం అభినందనీయమని పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్ అన్నారు. శనివారం కె ఎస్ జి యువసేన సభ్యులు లక్ష్మణ్, శ్రీనివాస్, సురేష్ ఆధ్వర్యంలో అమీన్‌పూర్, బీరంగూడ డివిజన్లలో ఏర్పాటు చేయనున్న చలివేంద్రాల కోసం వాటర్ డిస్పెన్సర్లను కాట శ్రీనివాస్ గౌడ్, వారి సతీమణి కాట సుధా రాణి లు స్వయంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎండలు మండిపోతున్న తరుణంలో బాటసారులకు, సామాన్య ప్రజలకు చల్లని తాగునీరు అందించాలనే సంకల్పంతో యువత ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపట్టడం సంతోషకరమన్నారు. లక్ష్మణ్, శ్రీనివాస్, సురేష్ యువకులు సమాజం పట్ల బాధ్యతతో వ్యవహరించడం యువత అందరికీ స్ఫూర్తిదాయకమని తెలిపారు. ఇలాంటి సేవా కార్యక్రమాలకు తమ మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందన్నారు

# ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి ని పరామర్శించిన మాజీ మంత్రి

## హరీష్ రావు, ఎమ్మెల్యేలు చింతా ప్రభాకర్, కొత్త ప్రభాకర్ రెడ్డి



**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, ఏప్రిల్ 26:**

ఇటీవల తన కార్యాలయంలో జారిపడి, స్వల్ప గాయాలకు గురై తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ని మాజీ మంత్రి, సిద్దిపేట శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావు, తన సహచర ఎమ్మెల్యేలు కొత్త ప్రభాకర్ రెడ్డి, చింతా ప్రభాకర్ లతో కలిసి పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. నిరంతరం ప్రజాసేవలో ఉంటూ... పటాన్ చెరు నియోజకవర్గ అభివృద్ధి కోసం అనునిత్యం తపనపడే ఎమ్మెల్యే త్వరగా కోలుకొని.. ప్రజా సేవలోకి రావాలని ఆయన ఆక్షాక్షించారు.

# సోమన్న 25 ఏళ్ల ప్రస్థాన సభకు ఎమ్మెల్యేకు ఆహ్వానం

**ఉప్పల్, ఏప్రిల్ 26 (మీడియా టుడే ప్రతినిధి):**



ఏపూరి సోమన్న 25 ఏళ్ల ప్రస్థాన కార్యక్రమం సందర్భంగా ఉప్పల్ సభకు స్థానిక నాయకుడు ఏపూరి సోమన్న, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించారు. కార్యక్రమ ప్రాముఖ్యతను వివరించి ప్రజల భాగస్వామ్యంతో విజయవంతం చేయాలని కోరగా, ఎమ్మెల్యే ఆహ్వానాన్ని స్వీకరించి హాజరవుతానని హామీ ఇచ్చారు.

# సాయి గణేష్ కాలనీలో జరిగిన శ్రీ ఎల్లమ్మ పోచమ్మ అమ్మవార్ల విగ్రహ ప్రతిష్టాపన



**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, ఏప్రిల్ 26**

జెపి కాలనీ డివిజన్ పరిధిలోని సాయి గణేష్ కాలనీలో నూతనంగా నిర్మించిన శ్రీ ఎల్లమ్మ తల్లి, పోచమ్మ తల్లి అమ్మవార్ల ఆలయ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పటాన్ చెరు టిఆర్ఎస్ పార్టీ కోఆర్డినేటర్ వెన్నవరం ఆదర్శ రెడ్డి , పటాన్ చెరు మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆదర్శ్ రెడ్డి , మెట్టు కుమార్ యాదవ్ అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆల్విన్ కాలనీ ప్రెసిడెంట్ సత్యనారాయణ , మాజీ వార్డ్ మెంబర్ నవీన్ రెడ్డి , అజ్మత్ అజ్జూ ,కల్యాణ్ యాదవ్, సాయి గణేష్ మెంబర్స్ అసోసియేషన్ సభ్యులు గౌరెడ్డి రామిరెడ్డి, న్యాలం శ్రీనివాస్ గౌడ్, నాగం శ్రీధర్, కాటన్ నరేష్ గౌడ్, పోతిరెడ్డి నాగార్జున రెడ్డి, స్థానిక కాలనీ ప్రజలు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## వివాహవేడుకకు హజరైననూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీశాసనసభ్యుడుకందాళ

**నేలకొండపల్లి ఏప్రిల్ 26 మీడియా టుడే**



నేలకొండపల్లి మండల పరిధిలోని కొత్తకొత్తూరు గ్రామానికి చెందిన పొడుగు శ్రీను- లక్ష్మి.కుమారుడు ( లక్ష్మీనారాయణ. నాగజ్యోతి)ల వివాహంఆదివారం కొత్తకొత్తూరులో గ్రామంలోనివారి నివాసం వద్ద జరిగింది.ఈ వివాహానికి హాజరైన పాలేరు మాజీ శాసనసభ్యుడు కందాల ఉపేందర్ రెడ్డినూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నేలకొండపల్లి మండల అధ్యక్షుడుఉన్నంబ్రహ్మయ్య. ఖమ్మం డిసిఎంఎస్ మాజీ డైరెక్టర్ డాక్టర్ నాగు బండి శ్రీనివాసరావు. నెలకొండపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ శీలం వెంకటలక్ష్మి. తిరుమలాపురం గ్రామపంచాయతీ సర్పంచ్ కమ్మదనపు ప్రవీణ్. వెంకటేశ్వరరావు.(నిఖిల్ మెడికల్ (ప్రొప్రైటర్) కృష్ణయ్య. తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి, పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, చిత్ర పటాలకు ఘనంగా పాలాభిషేకం

**-వైశ్య కార్పొరేషన్ చైర్మన్ కాల్వ సుజాత**

**జనగామ జిల్లా పాలకుర్తి నియోజకవర్గం మీడియా టుడే ఏప్రిల్ 26:**



ఆర్యవైశ్య కులస్తుల ఆరాధ్య దైవం, కులదేవత శ్రీ వాసవి కన్యకపరమేశ్వరి అమ్మవారి జయంతిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అధికారికంగా ప్రకటించిన శుభ సందర్భంగా ముఖ్యమంత్రి, వైశ్య కార్పొరేషన్ చైర్ పర్సన్, కాల్వ సుజాత పాలకుర్తి యంగ్ అండ్ డైనమిక్ ఎమ్మెల్యే యశస్విని రెడ్డి చిత్రపటాలకు పాలకుర్తి మండల కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో పాలకుర్తి మండల ఆర్యవైశ్య సంఘం,పట్టణ ఆర్యవైశ్య సంఘం యువజన ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా ఘనంగా పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి మండల ఆర్యవైశ్య బాంధవులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే వైశ్య కార్పొరేషన్ చైర్పర్సన్ కాల్వ సుజాత పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి చొరవతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆర్యవైశ్య కులస్తులకు పెద్దపీట వేశారని ఎన్నడూ,ఏ ప్రభుత్వం లో లేని విధంగా వైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేశారని అన్నారు.


## వాసవికన్యకాపరమేశ్వరి జయంతి వేడుకల్లోపాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కందాళ

**నేలకొండపల్లి ఏప్రిల్ 26 మీడియా టుడే**



నేలకొండపల్లి మండలకేంద్రంలోని శ్రీ సత్య సాయిబాబామందిరంలో నిర్వహించిన వాసవి కన్యకా పరమేశ్వరి జయంతి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారుఈ వేడుకల్లో పాలేరుమాజీ శాసన సభ్యులుకందాళ ఉపేందర్రెడ్డి వాసవికన్యకాపరమేశ్వరి జయంతి నిపరమేశ్వరి అమ్మవారికి( పత్యేకకుంకుమపూజ నిత్యభిషేకంలోపాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ఉపేందర్ రెడ్డిని ఆర్యవైశ్య సంఘ నాయకులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఆర్య వైశ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎర్రవల్లిలో సంపూర్ణ మద్యపాన నిషేధానికి ఏకగ్రీవ తీర్మానం



**మర్కుక్ ఏప్రిల్ 26 (మీడియా టుడే)**

మండలంలోని ఎర్రవల్లి గ్రామంలో సంపూర్ణ మద్యపాన నిషేధం అమలు చేయనున్నట్లు గ్రామ సర్పంచ్ కవితా రామ్మోహన్ రెడ్డి అన్నారు.ఆదివారం గ్రామంలోని చావిడి వద్ద గ్రామస్తులతో సమావేశాన్ని ఏర్పాటు చేసి ఈ నిర్ణయాన్ని తీసుకున్నట్లు తెలిపారు. గ్రామంలో బెల్ట్ షాపులు నిర్వహించడం పట్ల ప్రజలు మద్యానికి బానిసై తమ జీవితాలను నాశనం చేసుకుంటూ కుటుంబాలకు దూరమవుతున్నట్లు చెప్పారు. గ్రామంలో బెల్ట్ షాపులను పూర్తిస్థాయిలో నిషేధించడానికి గ్రామస్తులందరూ ఏకగ్రీవ తీర్మానం చేశారు. మే 1వ తేదీ నుండి సంపూర్ణ మద్యపాన నిషేధం ఎర్రవల్లి గ్రామంలో కొనసాగుతున్నట్లు పేర్కొన్నారు. ఈ నిర్ణయానికి ప్రతి ఒక్కరు కట్టుబడి ఉండాలని లేనియెడల వారికి 50 వేల రూపాయల జరిమానా విధించనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సబితా కరుణాకర్, వార్డు సభ్యులు మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు,యువకులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## "చెత్త కుప్పల నుంచి శుభ్రత దిశగా నాచారం స్మశానం వైకుంఠధామం పనులకు ఎమ్మెల్యేకు విజ్ఞప్తి"

**- మూడు కోట్ల నిధులకు టెండర్ ప్రక్రియ వేగవంతం చేయాలి**

**- రెండు రోజుల శానిటేషన్ డ్రైవ్‌కు ఆదేశాలు**



**ఉప్పల్, ఏప్రిల్ 26 (మీడియా టుడే ప్రతినిధి):**

నాచారం ఎర్రగుంటలోని హిందూ స్మశాన వాటికలో విపరీతంగా పెరిగిన పిచ్చి చెట్లు, కంపచెట్లు, ఎండిపోయిన చెట్ల కొమ్మలు, చెత్త మట్టి కుప్పలతో తీవ్ర అస్వచ్ఛత నెలకొనడంతో స్థానిక ప్రజల్లో ఆవేదన వ్యక్తమైంది. ఈ నేపథ్యంలో నూతనంగా ఏర్పాటైన స్మశాన వాటిక కమిటీ సభ్యులు ముందుకొచ్చి శుభ్రత కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. నాచారం డివిజన్ మాజీ కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ సహకారంతో స్మశాన వాటికను పూర్తిగా శుభ్రపరచడం జరిగింది.ఈ సందర్భంగా కమిటీ సభ్యులు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని కలసి, స్మశాన వాటికను వైకుంఠధామంగా తీర్చిదిద్దేందుకు మంజూరైన మూడు కోట్ల రూపాయల నిధులపై టెండర్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. అలాగే మిగిలిన చెత్త తొలగింపునకు మున్సిపల్ అధికారుల ద్వారా రెండు రోజుల పాటు ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్ నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు.దీనిపై స్పందించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, త్వరలోనే వైకుంఠధామం పనులు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. వెంటనే నాచారం సర్కిల్ డిప్యూటీ కమిషనర్ నిత్యానందంను ఫోన్ ద్వారా సంప్రదించి, స్మశాన వాటికలో శానిటేషన్ డ్రైవ్ నిర్వహించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో శ్రీమూర్తి నాగరాజ్, కొమ్మగల ప్రవీణ్, చిలుక శంకర్, జంగం నర్సింగ్, జంగం రాములు, బందెల మనోజ్, బి. బాలరాజ్, జంగా శ్రీధర్, ఎం. శ్రవణ్, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## "ఎమ్మెల్యే కృషిని కొనియాడిన ప్రజలు

**మల్లాపూర్‌లో 100 పడకల ఆసుపత్రి నిర్మాణానికి శ్రీకారం"**

**పేదల ఆరోగ్య అవసరాలకు పెద్ద ఊరట - సమీపంలోనే నాణ్యమైన వైద్య సేవలు**

**ఉప్పల్, ఏప్రిల్ 26 (మీడియా టుడే ప్రతినిధి):**



మల్లాపూర్‌లో 100 పడకల ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి నిర్మాణానికి సంబంధించిన భూమిపూజ కార్యక్రమం ఎలిఫెంట్ సర్కిల్ వద్ద ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి భూమిపూజ చేసి పనులకు శ్రీకారం చుట్టారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా మెరుగైన వైద్య సదుపాయాలు అందించడం అత్యవసరమని పేర్కొన్నారు. మల్లాపూర్ డివిజన్ మరియు పరిసర ప్రాంతాల ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు సమీపంలోనే అందించాలనే లక్ష్యంతో ఈ ఆసుపత్రి నిర్మాణాన్ని ప్రారంభించినట్లు తెలిపారు.ఆసుపత్రి నిర్మాణం పూర్తయిన తరువాత అత్యాధునిక సదుపాయాలతో వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని చెప్పారు. అత్యవసర చికిత్స, ప్రసూతి సేవలు, సాధారణ వైద్య సేవలు, పరీక్షా కేంద్రాలు వంటి విభాగాలతో ఈ ఆసుపత్రి ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా మారనుందని వివరించారు.ఈ సందర్భంగా స్థానిక ప్రజలు, నాయకులు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కృషిని కొనియాడుతూ, పేదల ఆరోగ్యానికి ఆయన తీసుకుంటున్న చర్యలు ప్రశంసనీయమని అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో ఎస్ఈ సునీత, మాజీ కార్పొరేటర్లు, అధికారులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## "మర్రిచెట్టు ప్రేమే నా బలం

**ప్రజలతో కలిసి చలివేంద్రం ప్రారంభించిన రాజేష్ ముదిరాజ్"**

**స్థానికులతో ఆప్యాయ బంధం -- ప్రతి ఒక్కరికీ అండగా ఉంటానని హామీ**

**ఉప్పల్, ఏప్రిల్ 26 (మీడియా టుడే ప్రతినిధి):**



మర్రిచెట్టు వాస్తవ్యుడిగా తాను ఈ స్థాయిలో ఉండడం గర్వంగా ఉందని, ఇక్కడి పెద్దల ప్రేమ, ఆప్యాయతలను జీవితంలో మరిచిపోలేనని చిల్కానగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ములకలపల్లి రాజేష్ ముదిరాజ్ పేర్కొన్నారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని మర్రిచెట్టు వద్ద స్థానికులతో కలిసి చలివేంద్రాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తన జీవితం మర్రిచెట్టు వద్దే ప్రారంభమైందని, ఇక్కడి వారందరితో ఒక బిడ్డగా, అన్నగా, తమ్మునిగా భావిస్తూ ఆప్యాయతలతో పెరిగానన్నారు. తన ఎదుగుదలను ఓర్వలేని కొందరు లేనిపోని ఆరోపణలు చేస్తూ తన ఇమేజ్‌ను దెబ్బతీయాలని ప్రయత్నించారని విమర్శించారు. ఆ సమయంలో మర్రిచెట్టు ప్రజలు అండగా నిలవడం తనకు మరువలేని అనుభూతిగా నిలిచిందని, వారికి ఎల్లప్పుడూ కృతజ్ఞుడిగా ఉంటానన్నారు.ఎక్కడికి వెళ్లినా తాను మర్రిచెట్టు వాస్తవ్యుడిగానే గుర్తింపు పొందడం గర్వంగా ఉందని, రానున్న రోజుల్లో కూడా ప్రజల ప్రేమ, ఆప్యాయతలు ఇదే విధంగా కొనసాగాలని ఆకాంక్షించారు. అలాగే మీలో ఒకడిగా ప్రతి ఒక్కరికీ అండగా నిలుస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బస్తీ వాసులు ధనమ్మ, పుష్ప, అనిఫా, చోటు, రమ, గంగయ్య, షబానా, కాంగ్రెస్ పార్టీ నాయకులు గండికోట గణేష్, దుండగుల శంకర్, నల్లవెల్లి మహేందర్ ముదిరాజ్, ఏ బ్లాక్ అధ్యక్షురాలు అమరేశ్వరి, రాంచర్ల బలరాం, కూరెల్లి యాదగిరి, పల్నాటి కిష్టయ్య, కొంద్ర రాములు, గండికోట భరత్, మహేందర్, సోనా, కిరణ్, సందీప్ మరియు షెడ్యూల్ కుల సేవా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## ఆడపిల్లల అక్రమ రవాణా నివారణ అందరి బాధ్యత

**-ప్రజ్వల కోఆర్డినేటర్ సురేష్ కుమార్ -ఇప్పటివరకు 32,500 మందికి పునరావాస కల్పన.**

**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**



ప్రజ్వల స్వచ్ఛంద సంస్థ ద్వారా ఖమ్మం నాయుడుపేట కల్వరి మినిస్ట్రీస్ చర్చి నందు అవగాహనా కార్యక్రమం నిర్వహించడం జరిగింది . సురేష్ కుమార్ కోఆర్డినేటర్ ప్రజ్వల స్వచ్ఛంద సంస్థ మానవ అక్రమ రవాణా అనేది ప్రపంచం లోనే మూడవ అతి పెద్ద నేరంగా ఉంది దీనిపై అందరము అవగాహనా పెంచుకొని అప్రమతంగా ఉండడంతో పాటు ముక్యంగా యుక్త వయసు బాలికలు ప్రేమ పెళ్లి, ఫోన్ మోజులో పడి జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. జీవితం పై ఎలాంటి అవగాహనా లేక వేరే ప్రాంతాలకు పారిపోవడం, చివరికి మోసపోయి వ్యభిచార గృహాలకు అమ్మబడుతున్నారు. అక్కడ ఎన్నో బాధలను అనుభవించి, వ్యాధులబారిన పడి చివరికి చనిపోతున్నారు. కాబట్టి వారికి ఈ సమస్యలపై అవగాహనా కల్పించాలి అని అన్నారు ప్రజ్వల స్వచ్ఛంద సంస్థ ఆడపిల్లల మహిళల రక్షణ కొరకు స్థాపించబడింది. పద్మశ్రీ డాక్టర్. సునీత కృష్ణన్ ఆధ్వర్యంలో ఇప్పటి వరకు 32500 మంది అమ్మాయిలను చిన్న పిల్లలను కాపాడి పునరావాసం కల్పించడం జరిగింది . ఇందులో పిల్లల మహిళల సమస్యలను గుర్తించి సంబంధిత అధికారుల ద్వారా రిపోర్ట్ చేయడం జరిగింది , ఈ అవగాహనా కార్యక్రమం లో అక్రమ రవాణా, సైబర్ ట్రాఫికింగ్, లైంగిక వ్యాపారం లో మోసపోతున్న అమ్మాయిల పరిస్థితులు ఎలా ఉన్నాయి అక్రమ రవాణా సంబంధిత చట్టాలు బి ఎన్ ఎస్ (భారతీయ న్యాయ సంహిత 2023) ఐ పి టీ ఏ (అనైతిక అక్రమ రవాణా నిరోధక చట్టం - 1956) పోక్సో (బాలబాలికల లైంగిక నేరాల సంరక్షణ చట్టం 2012) పీసీమా (బాల్య వివాహాల నిరోధక చట్టం 2006) జేజే ఏ (బాలల న్యాయ చట్టం 2015) మరియు దీని నివారణలో ప్రతి ఒక్కరి పాత్ర చాలా ముఖ్యం. మనం అందరం అప్రమతంగా ఉండి సమాజాన్ని చైతన్యం చేస్తే అక్రమ రవానను నిరోదించ వచ్చు అని అన్నారు అదే విదంగా పాఠశాల, గ్రామ స్థాయిలో సమాజ జాగృతి సంఘాలను విద్యార్థి జాగృతి సంఘాలను ఏర్పాటు చేసి రిపోర్ట్ చేయడం ద్వారా అక్రమ రవాణా నివారించవచ్చు అని అన్నారు.

**భూపాల్ అసిస్టెంట్ కోఆర్డినేటర్:**

అక్రమ రవాణాకు లేదా సైబర్ ట్రాఫికింగ్ కి గురి అయినప్పుడు భయపడకుండా దగ్గర్లోని పోలీస్ స్టేషన్ లో గాని లేదా 100 (పోలీస్) 181 (మహిళా హెల్ప్ లైన్, 1930 (సైబర్ హెల్ప్ లైన్ ) 1098 (చైల్డ్ హెల్ప్ లైన్ ) టోల్ ఫ్రీ నంబర్స్ ను సంప్రదించాలి అని సూచించారు. అనంతరం అక్రమ రవాణా నివారణకు కలిసికట్టుగా పనిచేస్తాం అని ప్రతిజ్ఞ చేయడం జరిగింది ఈ కార్యక్రమం లో చర్చి పాస్టర్ లు బి . ఎబినేజర్, కె . ప్రకాష్ మరియు వివిధ ప్రాంతాలనుండి హాజరైన భక్తులు పాల్గొన్నారు.

# పుణ్యకార్యాల పేరుతో పుణ్యాలు పొందండి

**-చలివేంద్రం ఏర్పాటు కేంద్ర ప్రాంతం నా డివిజన్ పరిధి కాదు**

**-ప్రభుత్వాన్ని నిందిస్తూ విమర్శలు చేసే యోచనను విరమించుకోండి.**

**-19వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ చామకూరి వెంకటనారాయణ హెచ్చరిక.**



**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**
పుణ్యకార్యాల పేరుతో పుణ్యాలు పొందండి... కానీ... తమ ప్రభుత్వాన్ని నిందిస్తూ... విమర్శలు చేసే యోచనను విరమించుకోండి అని 19వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ చామకూరి వెంకటనారాయణ హెచ్చరించారు. బాటసారుల దాహార్తిని తీర్చేందుకు ఏర్పాటు చేస్తున్న చలివేంద్రాలు వివాదాలకు తావివ్వకూడదని, రాజకీయపరంగా జరిగే విమర్శ, ప్రతి విమర్శలు ఆరోగ్య దాయకమైనని ఆయన అన్నారు.. పుణ్యం ఫలించే కార్యక్రమాలను అసత్య ఆరోపణలతో ప్రతి విమర్శలతో పరోక్ష సంభాషణల దాడితో దిగడం సరైన సంస్కృతి కాదని కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ చామకూరి వెంకటనారాయణ తీవ్రంగా ఖండించారు.. చలివేంద్రం ఏర్పాటు జరిగిన ప్రాంతం 20 వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ కార్పొరేటర్ పరిధి అని ఆయన హితవు పలికారు. పదుగురికి సహాయం చేసే మంచి పనులకు... అది ఏ పార్టీ అయినా కూడా ఆరోపణలు చేసే నైజం సరైనది కాదని, ఆరోపణలు, విమర్శలు చేసే వారి విధానాన్ని మార్చుకోవాలని కార్పొరేటర్ చామకూరి వెంకటనారాయణ సూచించారు.. డివిజన్ పరిధి ఎవరిది... ఒకనాటి విలీన గ్రామ పంచాయతీల అనంతరం ఏ డివిజన్ ఎవరి పరిధిలో ఉన్నది అనే అంశాన్ని తెలుసుకోకుండా కాంగ్రెస్ ప్రభుత్వం పై, అధికారులపై విమర్శలు తగవు అని ఆయన ఆరోపించారు.

## జోగులాంబ గద్వాల జిల్లాలోనీ కలెక్టరేట్ ఎస్పీ కార్యాలయంలో

## శ్రీ వాసవి మాత జయంతి వేడుకలు ఘనంగా నిర్వహణ ఏఓ లు భూపాల్ రెడ్డి

**సతీష్ కుమార్**



**జోగులాంబ గద్వాల జిల్లా మీడియా ప్రతినిధి ఏప్రిల్ 26**
తెలంగాణ ప్రభుత్వం ప్రతి సంవత్సరం వైశాఖ శుక్ల పక్ష దశమి రోజున శ్రీ వాసవి మాత జయంతిని రాష్ట్ర పండుగగా నిర్వహించాలని నిర్ణయం తీసుకుంది ఈ నేపథ్యంలో ధర్మం, త్యాగం, అహింసకు చిరస్మరణీయ ప్రతీకగా నిలిచిన శ్రీ వాసవి మాత జయంతిని జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టరేట్ ఎస్పీ కార్యాలయాల్లో ఆదివారం ఘనంగా నిర్వహించారు.జిల్లా ఇన్చార్జ్ కలెక్టర్ ఆదర్శ సురభి ఆదేశాల మేరకు ఏవో భూపాల్ రెడ్డి జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ బి. సతీష్ కుమార్ లు కార్యక్రమాన్ని నిర్వహించి, శ్రీ వాసవి మాత చిత్ర పటానికి పూలమాలలు సమర్పించి ఆమె స్ఫూర్తిదాయక జీవన విధానాన్ని స్మరించుకున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు మేడిశెట్టి బాలస్వామి పట్టణ అధ్యక్షులు ఆలూరు బిల్ల కంటి రాము మహిళా సంఘ సభ్యులు కార్యవర్గ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారుఈ సందర్భంగావారు మాట్లాడుతూ శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి మాత అహింస,ధర్మం,త్యాగానికి ప్రతీకగా నిలిచారని అన్నారు ఆమె తన ఆత్మగౌరవాన్ని కాపాడుకుంటూ సమాజానికి శాశ్వత మార్గదర్శకత్వాన్ని అందించారని పేర్కొన్నారు. ఆమె చూపిన సత్యం, న్యాయం,శాంతి మార్గంలో నడవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు అలాగే, శ్రీ వాసవి మాత అహింసా సిద్ధాంతం ధర్మ పరిరక్షణకు ప్రతీకగా నిలిచారని,ఆమె జీవితం త్యాగం,ఆత్మగౌరవం,సమాజ శ్రేయస్సుకు మార్గదర్శకమని వివరించారు. ప్రతి ఒక్కరూ ఆమె చూపిన మార్గంలో నడుస్తూ సమాజంలో శాంతి, న్యాయం నెలకొల్పడంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.అత్యంత చరిత్ర కలిగిన గద్వాల పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంకు శ్రీ వాసవి జయంతి పురస్కరించుకొని వచ్చే సంవత్సరం నుండి అమ్మవారికి ప్రభుత్వంఎస్పీ కార్యాలయాల సిబ్బంది గద్వాల పట్టణ ఆర్యవైశ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వాసవి మాత స్ఫూర్తిని ప్రతి ఒక్కరికి చాటి చెప్పాలి

**ఎమ్మెల్యే సంజీవరెడ్డి**

**నారాయణఖేడ్, ఏప్రిల్ 26:**
వాసవి మాత స్ఫూర్తిని సమాజంలోని ప్రతి ఒక్కరికి చాటి చెప్పాల్సిన అవసరం ఉందని నారాయణఖేడ్ ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం వాసవి మాత జయంతి సందర్భంగా పట్టణంలోని సాయిబాబా ఆలయంలో ఆర్యవైశ్య సంఘం, వాసవి క్లబ్ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ నాగేష్ షేట్కర్, డీసీసీ ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి తదితరులు కూడా పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, వాసవి మాత జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడమే కాకుండా తెలంగాణ పండుగల జాబితాలో చేర్చడం గర్వకారణమన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బాధ్యతలు చేపట్టిన తరువాత ఆర్యవైశ్యుల సంక్షేమానికి ప్రత్యేకంగా ఆర్యవైశ్య కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమాల అమలులో కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాత చేసిన కృషి ప్రశంసనీయమన్నారు.వేడుకల్లో పాల్గొనే అవకాశం కల్పించినందుకు ఆర్యవైశ్యులకు ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు.ఇకపోతే, నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ కార్యాలయంలో కూడా వాసవి



మాత జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మంగళపేట దుర్గామాత ఆలయం నుండి పొట్టి శ్రీరాములు చౌక్, రాజీవ్ చౌక్, బసవేశ్వర చౌక్ మీదుగా బైక్ ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మునిగాల మాణిక్ ప్రభు, సత్యం, సత్యనారాయణ, రాజు, సాయి, నర్సింలు, కృష్ణమూర్తి, నగేష్, వీరేశం, సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ నాయకులు బీజేపీలో చేరిక

**ఉప్పల్‌లో కాషాయ పార్టీకి బలం**

**ఉప్పల్ డివిజన్ అధ్యక్షుడు మారినేని ఫణీంద్ర ఆధ్వర్యంలో**

**- శివకుమార్ అనుచరులతో కలిసి బీజేపీ తీర్థం పుచ్చుకున్నారు**

**ఉప్పల్, ఏప్రిల్ 26(మీడియా టుడే ప్రతినిధి**
భారతీయ జనతా పార్టీ ఉప్పల్ డివిజన్ అధ్యక్షుడు మారినేని ఫణీంద్ర ఆధ్వర్యంలో మేతర సంఘం అధ్యక్షుడు, బీఆర్ఎస్ నాయకుడు శివకుమార్ తన అనుచర వర్గంతో కలిసి బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర నాయకులు షామీర్పేట్ ధర్మారెడ్డి, బలవంత చారి వారు కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా డివిజన్ అధ్యక్షుడు ఫణీంద్ర మాట్లాడుతూ, ఉప్పల్ డివిజన్‌లో బీజేపీని మరింత బలోపేతం చేస్తూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే దిశగా పార్టీ ముందుకు సాగుతోందన్నారు. యువత ఎక్కువగా బీజేపీ వైపు ఆకర్షితులవుతున్నారని, రానున్న రోజుల్లో మరిన్ని చేరికలు ఉంటాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రధాన కార్యదర్శి తీగ విట్టల్ రావు




ముదిరాజ్, కోశాధికారి దువ్వాళ రమేష్, నాయకులు కొండలరావు, మహిళా మోర్చా అధ్యక్షురాలు మద్దెల పద్మ, యువ మోర్చా అధ్యక్షుడు ఆడపు రమేష్, ఎస్సీ మోర్చా అధ్యక్షుడు జయరాం, ఓబీసీ అధ్యక్షుడు అమరేందర్, గిరిజన మోర్చా అధ్యక్షుడు భానోత్ రాజు నాయక్, మైనార్టీ మోర్చా అధ్యక్షుడు శ్రీధర్ల జాన్, జస్వీర్, అమిత్, కిషన్ బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదాల నివారణకు మూల మలుపుల్లో చెట్ల తొలగింపు

**సర్పంచ్ వినోద నాగేశ్వరరావు**

**మీడియా టుడే గరిడేపల్లి ఏప్రిల్ 26 :**
మండల పరిధిలోని సర్వారం నుండి కీతవారిగూడెం వెళ్లే రోడ్లో ప్రమాదాల నివారణకు ముందస్తు చర్యలు తీసుకున్నారు మలుపుల వద్ద అడ్డుగా ఉన్న చెట్లను తొలగించారు ప్రమాదాల నివారణ: రోడ్ల మలుపుల వద్ద



వాహనదారుల దృష్టికి అడ్డుగా ఉన్న చెట్లు మరియు పొదలను సర్పంచ్ మరియు ఉప సర్పంచ్ దగ్గర ఉండి మరి జెసిపి తో తొలగించారు. ఎదురుగా వచ్చే వాహనాలు స్పష్టంగా కనిపించి, రోడ్డు ప్రమాదాలు తగ్గే అవకాశం ఉంది.ఎన్నో రోజులుగా ప్రమాదకరంగా ఉన్న ఈ మలుపులను శుభ్రం చేయడం పట్ల ప్రయాణికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు, కార్యదర్శి నాగరాజు, తిరుపయ్య, దుర్గయ్య, వెంకటేశ్వర్లు, వార్డు సభ్యులు సిబ్బంది పాల్గొన్నారు.

## జిపి కార్మికుడు వెంకటయ్యను పరామర్శ

**సిఐటియు జిల్లా నాయకులు ఎస్.కె యాకూబ్**



**మీడియా టుడే గరిడేపల్లి ఏప్రిల్ 26:**
గరిడేపల్లి కీతవారిగూడెం గ్రామ పంచాయతీ లో జిపి కార్మికుడిగా పనిచేస్తున్న వెంకటయ్య అనారోగ్యంతో బాధపడుతూ ఖమ్మంలో వైద్యం చేయించుకుని ఇంటికి వచ్చిన వెంకటయ్యను పమర్శించిన సిఐటియు జిల్లా నాయకులు ఎస్.కె యాకూబ్ యూనియన్ అధ్యక్షులు కొండ సైదులు ప్రధాన కార్యదర్శి అమర వరకు శ్రవణ్ కుమార్ వీరబాబు నరసింహ గోపాలకృష్ణ పాల్గొన్నారునగర కంటి వెంకటయ్య కు చాలీచాలని వేతనాలతో పనిచేస్తున్న వెంకటయ్య కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని సిఐటియు నాయకులు డిమాండ్ చేశారు కీతవారిగూడెం గ్రామపంచాయతీ కూడా ఆర్థిక సాయం అందించాలని మానవతా దుఃఖంతో ఆలోచించి గ్రామపంచాయతీ నుంచి తగిన ఆర్థిక సాయం అందజేయాలని డిమాండ్ చేశారు.

## లేబర్ కోడ్స్ రద్దు నినాదంతో 140వ మేడే దినోత్సవాన్ని జరుపుదాం

**ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి జమ్మిచేడు కార్తీక్**

**జోగులాంబ గద్వాల జిల్లా**




**మీడియా టుడే ప్రతినిది ఏప్రిల్26**
జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో ఏప్రిల్ 2026న పార్టీ కార్యాలయంలో ఐఎఫ్టియు ఆధ్వర్యంలో మేడే గోడప్రతులను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి జమ్మిచేడు కార్తీక్ మాట్లాడుతూ, కార్మికులు పోరాడి సాధించుకున్న 140వ మేడే దినోత్సవాన్ని లేబర్ కోడ్స్ రద్దు చేయాలనే డిమాండ్‌తో నిర్వహించాలని కార్మికులకు పిలుపునిచ్చారు.అమెరికాలోని చికాగోలో 8 గంటల పని దినం కోసం కార్మికులు చేసిన పోరాట ఫలితంగానే ప్రపంచవ్యాప్తంగా ఎనిమిది గంటల పని విధానం అమలులోకి వచ్చిందని తెలిపారు.ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్ తీసుకువచ్చి, 12 గంటల పని విధానానికి దారి తీస్తోందని విమర్శించారు. వందేళ్ల పోరాటాలతో సాధించుకున్న కార్మిక హక్కులను పెట్టుబడిదారులకు తాకట్టు పెడుతోందని అన్నారు.2026 ఏప్రిల్ 1 నుండి ఈ నాలుగు కార్మిక కోడ్లను అమలు చేయాలని ప్రకటించడం దుర్మార్గమని, ప్రజాస్వామిక విలువలను కాపాడడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. ప్రశ్నించే గొంతులను అణచివేస్తోందని పేర్కొన్నారు .అంతర్జాతీయ అంశాలపై మాట్లాడుతూ, ఇరాన్ ప్రజలపై అమెరికా యుద్ధ విధానాన్ని ఖండించడంలో భారత ప్రభుత్వం మెతక వైఖరి ప్రదర్శించిందని విమర్శించారు. ఈ యుద్ధ ప్రభావంతో గ్యాస్, నిత్యావసర వస్తువుల ధరలు పెరిగాయని తెలిపారు.మేడే అమరవీరుల స్ఫూర్తితో హక్కుల కోసం కార్మికులు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గంజిపేట కోళ్ల ఆంజనేయులు, రామకృష్ణ,చిన్న భాస్కర్, పరశురాముడు, రంగన్న, కిట్టి తదితరులు పాల్గొన్నారు

## కన్యకా పరమేశ్వరి దేవి జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ దంపతులు

**ఉప్పల్ ఆలయంలో ప్రత్యేక పూజలు**

**- అన్నదాన కార్యక్రమంలో భాగస్వామ్యం**



**ఉప్పల్, ఏప్రిల్ 26 (మీడియా టుడే ప్రతినిధి):**
ఉప్పల్‌లోని శ్రీ కన్యకా పరమేశ్వరి దేవి ఆలయంలో నిర్వహించిన జయంతి ఉత్సవాల్లో మాజీ జిహెచ్ఎంసి కార్పొరేటర్, స్టాండింగ్ కమిటీ సభ్యురాలు బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీస్సులు పొందారు.అనంతరం గీత ప్రవీణ్ ముదిరాజ్ మాట్లాడుతూ, ఆలయం ఎంతో మహిమగలదని, కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు జయంతి ఉత్సవాల్లో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. తక్కువ సమయంలోనే ఆలయం ప్రసిద్ధి గాంచడం అమ్మవారి మహిమ అని పేర్కొన్నారు. ఉత్సవాలను వైభవంగా నిర్వహించిన కమిటీ సభ్యులను అభినందించారు.అనంతరం జరిగిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ బిక్కుమల్ల రమేష్ గుప్తా, సభ్యులు బిక్కుమల్ల సుధాకర్, భాస్కర్ గుప్తా, శ్రీధర్ గుప్తా, సంతోష్, కిరణ్ తదితరులతో పాటు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# బస్తీ బాటలో ఆకారపు అరుణ్ పటేల్

**ప్రజల మధ్యకు చేరి సమస్యలపై తక్షణ స్పందన**

**- రాంశంకర్ నగర్, మధురానగర్‌లో పర్యటన**

**-- అధికారులతో వెంటనే చర్చలు, పరిష్కారానికి హామీ**

**ఉప్పల్, ఏప్రిల్ 26 (మీడియా టుడే ప్రతినిధి):** ప్రజల మధ్యకు చేరి వారి సమస్యలను తెలుసుకోవాలనే లక్ష్యంతో నిర్వహిస్తున్న 'బస్తీ బాట' కార్యక్రమంలో భాగంగా వెంకట్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని రాంశంకర్ నగర్, మధురానగర్ ప్రాంతాల్లో యువ నాయకుడు ఆకారపు అరుణ్ పటేల్ పర్యటించారు. ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలను వినడం మాత్రమే కాకుండా, వారి బాధలను అర్థం చేసుకుంటూ స్పందించడం స్థానికుల్లో విశ్వాసాన్ని పెంచింది. ఈ సందర్భంగా కాలనీ వాసులు తమ ప్రాంతంలో ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. ముఖ్యంగా దెబ్బతిన్న రోడ్లు, సరైన స్ట్రీట్ లైట్ల లేకపోవడం, కరెంటు పోల్స్ సమస్యలు, వేలాడుతున్న వైర్ కేబుల్స్ వల్ల ప్రమాదాలు, డ్రైనేజీ సమస్యలు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా చూసిన అరుణ్ పటేల్ వెంటనే స్పందించి, నాయకుడు మందమూళ్ళ పరమేశ్వర్ రెడ్డి మార్గదర్శకత్వంలో సంబంధిత అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడారు. సమస్యలను ఆలస్యం లేకుండా పరిష్కరించాలని స్పష్టంగా సూచిస్తూ, కాలనీ ప్రజలకు త్వరితగతిన ఉపశమనం కల్పిస్తామని హామీ ఇచ్చారు.



ఈ సందర్భంగా పలువురు స్థానికులు మాట్లాడుతూ, తమ సమస్యలను ఇంత సమీపంగా విని స్పందించినందుకు అరుణ్ పటేల్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల మధ్య ఉండి సమస్యలకు పరిష్కారం చూపే నాయకత్వం అవసరమని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో రంజిత్ రెడ్డి, రాజేశ్వర్, బొడ్డుపల్లి రవి, పాసుల శ్రీనివాస్ రెడ్డి, జితేందర్ రెడ్డి, శివకుమార్, రాజ్నిష్ కుమార్, పరశు రాం, లవణ్ కుమార్, సత్యనారాయణ, సుబ్బారావు, మల్లేష్ యాదవ్, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. "ప్రజల సేవలోనే మన సంతోషం... సమస్య ఏదైనా పరిష్కారమే లక్ష్యం!"

# రామంతాపూర్‌లో మహిళా శక్తి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహణ

**- మహిళలు అన్ని రంగాల్లో ముందుకు రావాలి: వంగాల సంతోష్ గుప్తా**



**ఉప్పల్, ఏప్రిల్ 26 (మీడియా టుడే ప్రతినిధి):** రామంతాపూర్ చిన్న చెరువులో బీజేపీ సీనియర్ నాయకురాలు సువర్ణ సిండే ఆధ్వర్యంలో మహిళా శక్తి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రామంతాపూర్ డివిజన్ బీజేపీ అధ్యక్షుడు వంగాల సంతోష్ గుప్తా మహిళలను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మహిళలు వంటింటికే పరిమితం కాకుండా క్రీడలు సహా అన్ని రంగాల్లో ముందుకు రావాలని సూచించారు. దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మహిళల సాధికారతకు ప్రాధాన్యం ఇస్తున్నారని, 33 శాతం రిజర్వేషన్ వంటి చర్యలు మహిళల అభివృద్ధికి దోహదపడతాయని తెలిపారు. మహిళలు సమాజానికి ఆదర్శంగా నిలవాలని పిలుపునిచ్చారు. టోర్నమెంట్‌లో విజేతలైన మహిళలకు బహుమతులు అందజేసి అభినంది ంచారు. మహిళా నారీశక్తిని కొనియాడుతూ ఇలాంటి కార్యక్రమాలు మరింతగా నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారుఈ కార్యక్రమంలో లావణ్య, ప్రసన్న, రాజి, వాణి, లక్ష్మి, మేనక, రామేశ్వరి, సాయి లత, భాను, విద్య, కోమలి, నందిని, సుజాత, శ్రీలత, దుర్గా, కీర్తి, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

# జావేద్ కుటుంబానికి 'భట్టి' భరోసా

**దివంగత నేత నివాసానికి వెళ్లి పరామర్శించిన డిప్యూటీ సీఎం**

**పిల్లల చదువులకు పూర్తి సహకారం అందిస్తామని హామీ - నివాళులర్పించిన కాంగ్రెస్ ముఖ్య నేతలు**

**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :** ఖమ్మం నగర కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షుడు , దివంగత నేత మహమ్మద్ జావేద్ కుటుంబానికి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కొండంత అండగా నిలిచారు. ఆదివారం ఖమ్మం నగరంలోని రెడ్ హిల్స్ హౌసింగ్ సొసైటీలో గల దివంగత నేత జావేద్ నివాసానికి వెళ్లిన ఆయన, తొలుత జావేద్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి, ధైర్యం చెప్పారు .పరామర్శలో భాగంగా జావేద్ ఇద్దరు కుమార్తెలతో భట్టి విక్రమార్క ప్రత్యేకంగా మాట్లాడారు. వారి చదువుల గురించి ఆరా తీశారు. సివిల్స్ కోసం సిద్ధమవుతున్న పెద్ద కుమార్తె మహమ్మద్ షహేలా జావేద్ తో మాట్లాడిన డిప్యూటీ సీఎం. పట్టుదలతో చదివి లక్ష్యాన్ని చేరుకోవాలని సూచించారు. సివిల్స్ ప్రిపరేషన్‌కు అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలను అందిస్తానని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు. అలాగే ఎంబీబీఎస్ చదువుతున్న చిన్న కుమార్తె మదిహ సభాహత్ విద్యా వివరాలను అడిగి



తెలుసుకున్నారు. "మీ భవిష్యత్తుకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూసుకునే బాధ్యత మాది" అని వారికి భట్టి భరోసానిచ్చారు.

# చిల్కానగర్‌లో సిపిఎం పాదయాత్ర ప్రజా సమస్యలపై ఫోకస్



**ఉప్పల్, ఏప్రిల్ 26 (మీడియా టుడే ప్రతినిధి):** ప్రజా సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకునేందుకు సిపిఎం పార్టీ ఉప్పల్ సర్కిల్ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం చిల్కానగర్ డివిజన్‌లో పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు తమ ప్రాంత సమస్యలను నాయకుల దృష్టికి తీసుకువచ్చారు. చిల్కానగర్ చౌరస్తా వద్ద ఉదయం, సాయంత్రం వేళల్లో తీవ్ర ట్రాఫిక్ సమస్యలు ఏర్పడుతున్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. అక్కడ ఉన్న ట్రాఫిక్ పోలీస్ ఔట్‌పోస్ట్‌ను తక్షణమే ప్రారంభించి, ట్రాఫిక్ కానిస్టేబుల్‌ను నియమించాలని, అలాగే ట్రాఫిక్ సిగ్నల్ ఏర్పాటు చేయాలని కోరారు. ఇక చిల్కానగర్ మెయిన్ రోడ్డును చాలా కాలం క్రితమే నిర్మించారని, ప్రస్తుతం దెబ్బతిన్న పరిస్థితిలో ఉందని పేర్కొంటూ కొత్త రోడ్డు వేయాలని లేదా తక్షణ మరమ్మతులు చేపట్టాలని డిమాండ్ చేశారు. మంచినీటి కొరత, డ్రైనేజీ సమస్యలు, దోమల సమస్యలపై కూడా ప్రజలు నాయకులకు వివరించారు. ఈ సమస్యలను రేపు నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్తామని సిపిఎం నాయకులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం ఉప్పల్ సర్కిల్ కార్యదర్శి జే. వెంకన్న, సర్కిల్ కమిటీ సభ్యులు నాగరాజు, స్వామి, ఉపేందర్, పార్టీ నాయకులు రాజు, ఆంజనేయులు, జలీల్, అంజి తదితరులు పాల్గొన్నారు.

## నడిగూడెం శ్రీ కోదండరామ స్వామి దేవాలయంలో

# ఘనంగా వాసవి మాత జయంతి వేడుకలు

**నడిగూడెం ,ఏప్రిల్ 26 (మీడియా టుడే):** వాసవి మాత జయంతిని పురస్కరించుకొని కోదండరామస్వామి దేవస్థానం కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం వాసవి మాతకు పాలాభిషేకం ఒడిబియ్యం కార్యక్రమం నిర్వహించారు ప్రత్యేక పూజలు నిర్వహించారు కమిటీ సభ్యులు వెంకటరత్నం చెన్నూరు బాబు సూర్యప్రకాశరావు కొండ వెంకన్న మోహన్ రావు అప్పారావు మహేష్ మోహన్ దుర్గారావు చెన్నూరు లోకేశ్వరరావు మొర్రిశెట్టి రమేష్ బాబు చిల్లంచర్ల సత్యనారాయణ ఉపేందర్ ఆలయ



పూజారి శేషభట్ల వెంకట వరదాచార్యులు తదితరులు పాల్గొన్నారు . మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించారు

## భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ

**ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ**



**నడిగూడెం ,ఏప్రిల్ 26 ( మీడియా టుడే):** నడిగూడెం మండలం, సిరిపురం గ్రామంలో జై భీమ్ యువజన సంఘం అధ్యక్షులు కొత్తపల్లి వెంకటేశ్వర్లు, వ్యవస్థాపక అధ్యక్షులు కాంపాటి ధనుంజయ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారు పాల్గొని అంబేద్కర్ గారి విగ్రహ ఆవిష్కరణను చేసిన అనంతరం మాట్లాడుతూఈ దేశంలో మొట్టమొదటిగా జ్యోతి రావు పూలే, సావిత్రి బాయి పూలే ఇద్దరు బ్రిటీష్ పాలనలో చదువుకొని ఆ ఫలాలు బలహీన వర్గాలకు అందించిన మహనీయులు అని వారిని ఆదర్శంగా తీసుకొని దేశంలో, ప్రపంచంలో ఉన్న గొప్ప చదువులు చదివి స్వతంత్ర భారతదేశానికి రాజ్యాంగం రచించి రిజర్వేషన్ ఫలాలను అందించడం ద్వారానే విద్యా, ఉద్యోగ పరంగా, ఆర్థిక పరంగా సామాజికంగా దేశంలో దళితులు, గిరిజనులు ముందుకు పోయారని తెలియజేశారు దేశ స్వతంత్ర ఉద్యమంలో గాంధీ గారితో అంబేద్కర్ అతిపిన్న వయసులో పాల్గొన్న మహనీయుడు బాబు జగజీవన్ రామ్ గారు అని అన్నారు ప్రతి దళిత ఉద్యోగస్తుడు ఒక నిరుపేద కుటుంబానికి చెందిన ఇద్దరు పిల్లలకు అయ్యే విద్య ఖర్చులంతా భరించాలని తెలిపారు వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, వికలాంగుల పెన్షన్ల కోసం పోరాడి సాధించి మరియు గుండె జబ్బుల పిల్లల కోసం పోరాడి దేశంలో ఎక్కడలేని ఆరోగ్య శ్రీ పథకాన్ని సాధించిన ఘనత ఎమ్మార్పీఎస్ ఉద్యమానికి దక్కుతుందన్నారు ఆకలి కేకలు పోరాటాలు చేసి రేషన్ బియ్యం కోటాను పెంచడం జరిగినది భారత రాజ్యాంగ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు దళితులు క్రైస్తవ మతంలోకి పోతే రిజర్వేషన్ ఫలాలు చెల్లదని చెప్పడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం గుడిలోకి బడిలోకి రానివ్వని బ్రాహ్మణిజాన్ని వ్యతిరేకిస్తున్నాము రాజ్యాంగం అందరికీ ఒకే విధంగా వర్తింపజేయాలని తెలియజేస్తూ మీకు ఇష్టం వచ్చినప్పుడు రావాలి మీకు ఇష్టం లేనప్పుడు రావద్దు అనడాన్ని తీవ్రంగా ఖండిస్తూ భవిష్యత్తులో సుప్రీంకోర్టు తీర్పు రద్దు అయ్యేంతవరకు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మా పోరాటాలని కొనసాగిస్తామని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో నడిగూడెం తాహసిల్దార్ సోమపంగు సూరయ్య, నడిగూడెం ఎస్సై అజయ్ కుమార్, గ్రామ సర్పంచ్ వెంపటి రామారావు, ఉప సర్పంచ్ కొత్తపల్లి రమేష్, గ్రామ కార్యదర్శి సతీష్, అంగన్వాడి టీచర్ కొత్తపల్లి శైలజ, ఏపూరి రాజు మాదిగ ఎమ్మార్పీఎస్ సూర్యపేట జిల్లా కన్వీనర్, డాక్టర్ కత్తి వెంకటేశ్వర్లు మాదిగ ఎం ఈ ఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి, మొలుగూరి సైదులు మాదిగ, ఎంఎస్పి రాష్ట్ర నాయకులు కొండపల్లి ఆంజనేయులు, పాతకోట్ల నాగరాజు, పాతకోట్ల ప్రకాష్ , బచ్చలకూరి వెంకన్న, పందింటి నవీన్ , కొండపల్లి సూర్య ప్రకాష్, ఆకారపు కొండలు, మాతంగి కళ్యాణ్ , సిరిపురం గ్రామ జై భీమ్ యూత్ ఎమ్మార్పీఎస్ సభ్యులు కొత్తపల్లి లింగయ్య, విష్ణు, నాగరాజు, మహేష్, వెంకన్న, రమేష్, సురేందర్, సుధాకర్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు

## భగవద్గీత గీతా పఠనంలో బంగారు పతకం సాధించిన మాధవి సన్మానం



**నడిగూడెం, ఏప్రిల్ 26 ( మీడియా టుడే):** మైసూరు దత్తపీఠం వారి ఆధ్వర్యంలో నిర్వహించిన భగవద్గీత కంఠస్త పోటీలలో బంగారు పతకం సాధించిన శ్రీమతి.బొడ్ల మాధవిని వారి స్నేహితులు స్వగృహం నందు ఘనంగా సత్కరించినారు ఈ కార్యక్రమంలో మిత్రులు మాడుగుల శ్రీనివాస్ వెంకట్ రెడ్డి రేపాలయాదగిరి ఎస్పి చారి మాచవరం సురేష్ సరిత కవిత సరిత సేవిత కృష్ణకుమారి తదితరులు పాల్గొనినారు

## "బడి బాట" కార్యక్రమంలో ప్రత్యేక ప్రవేశాల డ్రైవ్ నిర్వహించిన కొప్పునూర్ ఎస్సీ బాలుర వసతిగృహ సంక్షేమ అధికారి రవీందర్ రెడ్డి




**మీడియా టుడే న్యూస్ చిన్నంబావి ఏప్రిల్ 26** చిన్నంబావి : మండల పరిధిలోని కొప్పునూర్ లో సంక్షేమ వారోత్స వారాలలో చివరి దినమైన ఆదివారం ఉదయం వసతిగృహ సంక్షేమ అధికారి రవీందర్ రెడ్డి తన హాస్టల్ వర్కర్స్ తో కలిసి బడికిరాని విద్యార్థుల వివరాలు సేకరించి,అట్టి పిల్లలను గుర్తించి అలాంటి పిల్లల ఇల్లిల్లు తిరిగి,చదువుకుంటే భవిష్యత్తులో కలిగే ప్రయోజనాలను వివరించారు.స్కూల్లో చేరితే,ఉచిత బోధనతో పాటు,పాఠ్య పుస్తకాలు,దుస్తులు ,మధ్యాహ్నం భోజనం ఉచితంగా లభిస్తాయి.తెలంగాణ ప్రభుత్వం ఈ విద్యాసంవత్సరం నుంచి ఉదయం ప్రతిరోజూ ఒక పుష్టికరమైన అల్పాహారం కూడా అందిస్తామని ప్రకటించారు. అంతేకాకుండా,స్కూల్లో జాయిన్ అయిన విద్యార్థులు ప్రభుత్వ సంక్షేమ హాస్టల్లో జాయిన్ అయితే,ప్రభుత్వం నుంచి వచ్చే ఎన్నో ప్రయోజనాలు ఉచితంగా లభిస్తాయి.కాబట్టి ఉచితంగా లభించే ఇట్టి ప్రయోజనాలు తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకొని బడికి రాని తమ పిల్లల ఉజ్వల భవిష్యత్తు కోసం ఈ విద్యా సంవత్సరం స్కూల్,హాస్టల్ లలో చేర్పించాలని కోరారు.

## తొమ్మిదవ రాష్ట్ర స్థాయి తైకాండో సబ్ జూనియర్ పోటీల్లో మెరిసిన సిద్దిపేట జిల్లా క్రీడాకారులు

**గజ్వేల్ ఏప్రిల్ 26 (మీడియా టుడే)**





ఆదివారం హైదరాబాద్ సరూర్నగర్ ఇండోర్ స్టేడియంలో 9వ రాష్ట్రస్థాయి తైక్వాండో సబ్ జూనియర్ పోటీలు నిర్వహించారు ఈ పోటీలో సిద్దిపేట జిల్లా క్రీడాకారులు పాల్గొన్నారు. సిద్దిపేట జిల్లా తైకాండో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి చింతకాయల స్వామి మాట్లాడుతూ శిక్షణ పొందిన క్రీడాకారులు పోటీల్లో పలు విభాగాల్లో విద్యార్థులు తమ యొక్క ప్రతిభను కనబరిచి గోల్డ్ మెడల్ సిల్వర్ మెడల్ బ్రౌజర్ మెడల్ సాధించారు. ఈ సందర్భంగా కోచ్ చింతకాయల స్వామి మాట్లాడుతూ అతి తక్కువ కాలంలో శిక్షణ తీసుకొని ఇంత మంచి ప్రతిభ కనబరిచినందుకు విద్యార్థులను అభినందించారు .ఇలాంటి విజయాలు మరెన్నో సాధించాలని ఆకాంక్షించారు. విజయానికి సహకరించిన తల్లిదండ్రులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు వారు అందించిన సహకారం మరువలేనిది , ఈ విజయంతో నాపై మరింత బాధ్యత ఉందన్నారు నాకు సాధ్యమైనంతవరకు బెస్ట్ కోచింగ్ ఇచ్చి జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రాణించే విధంగా తయారు చేస్తానని అన్నారు. ఈ పోటీలో పాల్గొన్న క్రీడాకారులు ద్యూతి రెడ్డి, శాన్వి, జ్ఞాన ప్రసన్న, దాహం పార్క్ ప్రసాద్ తోట శ్రీ హర్ష, పబ్బ హర్షిత్, సా తల్లి హర్షిత్ తదితరులు పాల్గొన్నారు

## బంగారు పతకాలతో మెరిసిన ద్యుతి రెడ్డి

**గజ్వేల్ ఏప్రిల్ 26 (మీడియా టుడే)**



హైదరాబాద్ సరూర్ నగర్ ఇండోర్ స్టేడియంలో ఆదివారం 9వ రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ తైక్వాండో పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ పోటీల్లో గజ్వేల్ కు చెందిన ద్యుతిరెడ్డి ం /శీ నాగేందర్ రెడ్డి రెండువిభాగాల్లో బంగారు పతకాలు సాధించడం జరిగింది. సిద్దిపేట జిల్లా తైక్వాండో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి చింతకాయల స్వామి మాట్లాడుతూ ఈ పథకాలు సాధించడం చాలా ఆనందంగా ఉందన్నారు. అంతే కాకుండా ఈ విజయం మాకు మరింత ఉత్సాహాన్ని కలిగించింది. భవిష్యత్తులో ఇంకా మంచిగా ట్రైనింగ్ ఇచ్చి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించే విధంగా కృషి చేస్తానన్నారు. ముఖ్యంగా క్రీడాకారుల తల్లిదండ్రులు అందించిన ప్రోత్సాహం మరువలేనిది వెలకట్టలేనిదని అన్నారు.

## జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వాసవీ మాత జయంతి ఉత్సవాలు

**మహబూబ్నగర్ మీడియా టుడే ప్రతినిధి**



రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్న వాసవి మాత జయంతి ఉత్సవాలను జిల్లా కలెక్టరేట్ కార్యాలయం సమావేశ మందిరంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు..వాసవీ మాత చిత్ర పటానికి జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా పూల మాలలు సమర్పించారుత్యాగ నిరతి,ధర్మ నిష్ట,,సమాజ హిత భావనకు ప్రతిరూపమైన ఆర్య వైశ్యుల ఆరాధ్య దైవం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలని కోరారు.కార్యక్రమం లో రెవెన్యూ అధనపు కలెక్టర్ జె.ఎల్. బి హరిప్రియ, డి.ఆర్. ఓ రాం రెడ్డి,డి.పి.ఆర్. ఓ శ్రీనివాస్, కలెక్టరేట్ ఏ. ఓ సువర్ణ రాజ్,ఆర్య వైశ్య నాయకులు పాల్గొన్నారు

## ఏ బూడిదపాడు గ్రామ సర్పంచ్ ను సన్మానించిన చిన్నంబావి బిజెపి మండల అధ్యక్షుడు బొగ్గు కురుమయ్య

**మీడియా టుడే న్యూస్ చిన్నంబావి ఏప్రిల్ 26**



చిన్నంబావి మండలం మియాపూర్ గ్రామంలో అల్లంపూర్ తాలూకా మానపాడు మండలం ఏ బూడిదపాడు గ్రామ బిజెపి సర్పంచ్ కావేరి రాజశేఖర్ దంపతులను మియాపూర్ గ్రామంలో చిన్నంబావి బిజెపి మండల అధ్యక్షులు బొగ్గు కురుమయ్య సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో వెలుగొండ బిజెపి ఉపసర్పంచ్ రజిత వినోద్ గౌడ్.ఉష. రాకేష్.గుజ్జుల విష్ణు మౌలాలి. ఉమా. బాలస్వామి. జీవన్ రెడ్డి.యాపర్ల రవి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## వరిధన్య కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన భీమ సంతోష్ సర్పంచ్ అఖిల అనిల్ కుమార్



**జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం మీడియా టుడే న్యూస్**

రంగదామునిపల్లి గ్రామంలో వరి ధాన్య కొనుగోలు కేంద్రం ప్రారంభించిన మార్కెట్ కమిటీ చైర్మన్ భీమ సంతోష్ సర్పంచ్ జెల్ల అఖిల అనిల్ ఉపసర్పంచ్ ఎనగందుల శ్రీనివాస్ గారు ఇట్టి ఇట్టి కార్యక్రమంలో నంచర్ల పిఏసిఎస్ సీఈవో రౌతు మధుకర్ సర్పంచుల ఫోరం అధ్యక్షులు దాసరి తిరుపతి గౌడ్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నిశాంత్ వార్డు సభ్యులు కాంచెట్టి తిరుపతి గంగయ్య సతీష్ గౌడ్ నలవాల పోచమల్లు తిరుపతి పెద్దూరి శంకరయ్య బక్కయ్య రాము మల్లేశం రైతులు తదితరులు పాల్గొన్నారు.

# 108 అంబులెన్స్ సిబ్బంది సేవలు ప్రశంసనీయం

### ఉమ్మడి జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ రవి



**మీడియా టుడే న్యూస్ చిన్నంబావి ఏప్రిల్ 26**

108 అంబులెన్స్ సిబ్బంది సేవలు ప్రశంసనీయం ప్రజలకు అత్యుత్తమ వైద్య సేవలందించండి – ఉమ్మడి జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ రవిజీవీకే ఈఎంఆర్ఐ ఆధ్వర్యంలో 108 అంబులెన్స్ సిబ్బందికి పునఃశ్చరణ (రిఫ్రెషర్) ట్రైనింగ్ కార్యక్రమాన్ని మహబూబ్ నగర్ గవర్నమెంట్ జిల్లా ఆసుపత్రి రెండో అంతస్తులో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాకు చెందిన ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్లు ( ఇ ఎన్ టి ఎస్ ) మరియు పైలెట్లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ రవి మాట్లాడుతూ “108 సిబ్బంది ఎక్కడ ఎటువంటి ఎమర్జెన్సీ తలెత్తిన వెంటనే స్పందించి ప్రజలకు ప్రాణ రక్షణలో కీలక పాత్ర పోషిస్తున్నారు. వారి సేవలు ప్రశంసనీయం,” అని అన్నారు.అదే విధంగా“ఇకముందు కూడా ఎటువంటి ప్రమాదం జరిగిన వెంటనే ఘటన స్థలానికి చేరుకుని అత్యవసర వైద్య సహాయాన్ని అందించి సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రులకు తరలించాలి,” అని సూచించారు.ప్రమాద బాధితులకు అత్యుత్తమ వైద్య సహాయాన్ని అందించాలని అదేవిధంగా అంబులెన్స్ లోని వివిధ రకాల పరికరాలు మరియు ఆక్సిజన్ ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని ఆయన పేర్కొన్నారుఈ కార్యక్రమంలో ఈఎంఎల్సి డిపార్ట్మెంట్ ఇన్స్ట్రక్టర్ పార్వతీ, అరవింద జిల్లా కోఆర్డినేటర్స్ రత్నం, ఉదయ్ కుమార్, ఈఎంటి లు మరియు పైలట్లు పాల్గొన్నారు.

# జర్నలిస్టులు రాజకీయ నాయకులు సమాజ శ్రేయస్సు కోసం కలిసి పనిచేయాలి

### ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

**మహబూబ్నగర్ మీడియా టుడే ప్రతినిధి**

మహబూబ్ నగర్ నగరంలో క్రౌన్ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన ప్రెస్ క్లబ్ సర్వసభ్య సమావేశానికి ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే లి యెన్నం శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై జర్నలిస్టులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్నలిస్టులు, రాజకీయ నాయకులు వేర్వేరు కాదని, ఇద్దరూ ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు పక్కపక్కనే ప్రయాణిస్తారని తెలిపారు. జర్నలిస్టులను తన కుటుంబ సభ్యులుగా భావిస్తున్నానని, వారు సమాజ శ్రేయస్సు కోసం నిరంతరం కృషి చేస్తారని అన్నారు. “చేస్తున్న సహాయాన్ని వక్రీకరించి చూడకండి” అని కోరిన ఆయన, మంచి పనులను ప్రజలకు చేరవేయడం జర్నలిస్టుల బాధ్యత అని, తప్పులు జరిగితే వాటిని సరిదిద్దే బాధ్యత కూడా వారిదేనని పేర్కొన్నారు. “మీ కలానికి ముగింపు లేదు... రాజకీయాలు శాశ్వతం కాదు” అంటూ జర్నలిస్టుల పాత్ర ప్రాముఖ్యతను వివరించారు. పాలమూర్ ప్రాంతం ప్రశాంతంగా ఉండేందుకు అందరూ సహకరించాలని పిలుపునిచ్చిన ఎమ్మెల్యే, ప్రజలకు మేలు చేయాలనే సంకల్పంతోనే రాజకీయాల్లోకి వచ్చానని, గుంపుగా కాకుండా ఒంటరిగా ప్రజాసేవ కోసం అడుగులు వేస్తున్నానని స్పష్టం చేశారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య సేవలు పొందుతున్న గర్భిణీ స్త్రీలకు “యెన్నం హెల్త్ కిట్లు” పంపిణీ చేస్తున్నామని, ఇప్పటివరకు 850 కిట్లు అందించామని తెలిపారు. అవసరమైతే ప్రైవేట్ ఆసుపత్రుల్లో కూడా వారికి ఉచిత వైద్య సేవలు అందించేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ప్రెస్ క్లబ్ అభివృద్ధి కోసం ప్రింటర్లు, కంప్యూటర్లు అందించనున్నట్లు ప్రకటించారు. జర్నలిస్టులు, రాజకీయ నాయకులు తమ బాధ్యతలను మరిస్తే సమాజానికి నష్టం జరుగుతుందని హెచ్చరించారు. సమాజంలో విలువలు కాపాడేందుకు అందరూ కట్టుబడి ఉండాలని సూచించారు.



విద్యార్థుల అభివృద్ధి కోసం 20 వేల మంది విద్యార్థుల జీవితాల్లో మార్పు తీసుకురావడానికి కృషి చేస్తున్నామని, ఏటీసీ సెంటర్లో నూతన సదుపాయాలు అందుబాటులోకి తెచ్చామని తెలిపారు. మహబూబ్ నగర్ జిల్లాను అన్ని రంగాల్లో మొదటి స్థానంలో నిలపడానికి కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. అందరూ కలిసి పనిచేస్తేనే సమాజ అభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, నగర డిప్యూటీ మేయర్ మారే పల్లి సురేందర్ రెడ్డి, బెక్కెం జనార్ధన్, మహబూబ్ నగర్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు నరేందర్ చారి, కార్యదర్శి నరేందర్ గౌడ్, కోశాధికారి పల్లెమోని యాదయ్య , సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణరాష్ట్రముఖ్యమంత్రి చిత్రపటానికిపాలాభిషేకం చేసిన ఆర్యవైశ్యులు



**నేలకొండపల్లి ఏప్రిల్ 26 మీడియా టుడే**

వైశాఖమాసశుక్లపక్షందశమి సందర్భంగాశ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జన్మ దినోత్సవకార్యక్రమం నేలకొండపల్లిలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నేలకొండపల్లి సత్య సాయి బాబా మందిరంలో ఆర్యవైశ్యులచే అభిషేకములు గోపూజ కుంకుమ పూజ అమ్మవారికి వడి బియ్యం పోయటం చిన్నపిల్లలని కన్యకలుగా అమ్మవారి రూపంలో వారికి తాంబూలం ఇవ్వటం వంటికార్యక్రమాలు నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జన్మ దినోత్సవ కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా అధికారికంగా చేయాలనిప్రకటించి జీవోజారి చేయడం జరిగినది. దీంతో ఆర్యవైశ్యులు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి యనమల రేవంత్ రెడ్డి చిత్రపటానికి నేలకొండపల్లి పొట్టి శ్రీరాములు సెంటర్లో పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమానికి ఇంటర్నేషనల్ అడ్మినిస్ట్రేట్ వైస్ ప్రెసిడెంట్రేగూరి హనుమంతరావు ఆర్యవైశ్య సంఘంఖమ్మం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్.(ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి)రేగూరి వాసవి,డాక్టర్ నాగబండి శ్రీనివాసరావు,వాసవి క్లబ్స్ జిల్లా వైస్ గవర్నర్ కొత్తా రమేష్, రీజియన్ చైర్మన్,గోళ్ళ నరసింహారావు,ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ గల్లా కృష్ణారావు, జోన్ చైర్మన్ భువనగిరి రామసేసయ్య. ఎర్ర నాగేశ్వరరావు.వాసవి భవన అధ్యక్షుడు మాటూరు సుబ్రహ్మణ్యం. తెల్లాకుల అశోక్. అయ్యప్పశీను. ఈగఅనిల్.కుమార్.వాసవిక్లబ్అధ్యక్షుకార్యదర్శిలు కోశాధి కారులు మరియు క్లబ్ సభ్యులు ఆర్యవైశ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రాయికల్లో ఘనంగా ‘హిందూ సమ్మేళనం’ ఆహ్వాన పత్రికల పంపిణీ

**రాయికల్: మీడియా టుడే:ఏప్రిల్ 26:**

రాయికల్ పట్టణంలోని 2 వ, 11వ వార్డులోతో పాటు మరిన్ని వార్డులలో హిందూ సమ్మేళన సమితి ఆధ్వర్యంలో నిర్వహించనున్న “హిందూ సమ్మేళనం” కార్యక్రమానికి సంబంధించిన ఆహ్వాన పత్రికలను ఆదివారం ఇంటింటికీ తిరిగి మహిళలకు తిలక ధారణ చేస్తూ పంపిణీ చేశారు.?ఈ నెల 28-04-2026 (మంగళవారం) రోజున స్థానిక శిశుమందిరంలో సాయంత్రం 5:30 గంటల నుండి రాత్రి 9:00 గంటల వరకు ఈ ఆధ్యాత్మిక మహోత్సవం జరగనుంది. ఈ సందర్భంగా నిర్వహకులు మాట్లాడుతూ.. హిందూ బంధువులందరూ ఈ సమ్మేళనంలో సకుటుంబ సమేతంగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమానికి ?ముఖ్య వక్తలుగా శ్రీశ్రీశ్రీ రాధ మనోహర్ దాస్, శ్రీమతి మచ్చ జ్యోత్స్న శశిధర్, శ్రీ జిన్న సత్యనారాయణ రెడ్డిలు విచ్చేస్తున్నారు అన్నారు. కార్యక్రమంలోసామూహిక హనుమాన్ చాలీసా పారాయణం, భజన సంకీర్తన, మరియు గోపూజ కార్యక్రమం అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ ఉంటుందన్నారు.? ఈ



కార్యక్రమంలో హిందూ సమ్మేళన సమితి సభ్యులు ఎనుగందుల రమేష్, దాసరి గంగాధర్, తోపారపు రవి, ఎద్దండి రాజు రెడ్డి, బొడగం శ్రీకాంత్ రెడ్డి, కొక్కుల రంజిత్, నివేదితా రెడ్డి, లక్ష్మీ,రంజిత్ రెడ్డి,జలపతి రెడ్డి, సామల్ల సతీష్, అంజలి, శైలజ, చెంగిలి మహేష్, కొట్టూరి రమేష్ వివిధ వార్డుల సమితి సభ్యులు పాల్గొన్నారు.

# శ్రీ వాసవి విద్యా మందిర్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

### - గురువులకు ఘన సన్మానం - పాత జ్ఞాపకాలతో సందడి చేసిన 2012-13 బ్యాచ్

**కొమురం భీం, ఆసిఫాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 26(మీడియా టుడే )**

శ్రీ వాసవి విద్యా మందిర్ తెలుగు మీడియం 2012-13 బ్యాచ్ పదవ తరగతి పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం స్థానిక ఎస్ఎం గార్డెన్స్లో అత్యంత ఆత్మీయంగా, ఘనంగా జరిగింది. 12 సంవత్సరాల తర్వాత తోటి మిత్రులంతా ఒక్కచోట కలుసుకోవడంతో సందడి వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్య బృందం మహేశ్వర్ రావు, ప్రసాద్, రాజ్ కుమార్, దాసరి సురేష్, కుమార్, అజయ్ మరియు పాఠశాల ఉపాధ్యాయులను విద్యార్థులు శాలువాలతో ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. పాఠశాలలో అప్పటి చదువులు, ఆటపాటలు, స్నేహితులతో గడిపిన మధుర



క్షణాలను విద్యార్థులు నెమరువేసుకున్నారు. అందరూ ఒక చోట కలవడం చాలా ఆనందంగా ఉందని, గురువుల ఆశీస్సులు ఎల్లప్పుడూ తమకు ఉండాలని ఆకాంక్షించారు.

**అనంతరం విధార్థులు మాట్లాడుతూ.**

“12 ఏళ్ల తర్వాత ఫ్రెండ్స్ అందరినీ కలవడం, సార్లను చూడటం చాలా హ్యాపీగా ఉంది. స్కూల్ డేస్ ఎప్పటికీ మర్చిపోలేము. విద్యతో పాటు సంస్కారం నేర్పిన గురువులకు ధన్యవాదాలు తెలిపారు .

# గొల్లపల్లిలో ఘనంగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ నామస్మరణ

**అంబేద్కర్ ఆశయాలను ఆచరించడమే ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి**

**విద్యావంతులుగా ఎదగడమే అంబేద్కర్ కు ఇచ్చే గౌరవం**

**- బొంకూర్ సర్పంచ్ ముల్కల శిరీష శ్రీనివాస్**



**జగిత్యాల:. జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం మీడియా టుడే న్యూస్**
జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలో సామాజిక సేవా కార్యకర్తలు గంగాధర మధుసూదన్, శాతల్ల లక్ష్మణ్ ఆధ్వర్యంలో ప్రతి ఆదివారం నిర్వహిస్తున్న "డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ నామస్మరణ" కార్యక్రమం ఈ వారం కూడా అత్యంత ఉత్సాహంగా సాగింది.?ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బొంకూరు గ్రామ సర్పంచ్ ముల్కాల శిరీష శ్రీనివాస్ హాజరై, అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.?అనంతరం సర్పంచ్ ముల్కాల శిరీష శ్రీనివాస్ మాట్లాడుతూ సభను ఉద్దేశించి కీలక వ్యాఖ్యలు చేశారు.చదువుకోండి, సంఘటితమవ్వండి, పోరాడండి అనే అంబేద్కర్ సూత్రాన్ని ప్రతి ఒక్కరూ తమ జీవితాల్లో అన్వయించుకోవాలిని పేర్కొన్నారు.బాబాసాహెబ్ చూపిన మార్గంలో పయనించడమే ఆయనకు మనం ఇచ్చే గొప్ప గౌరవం అని అన్నారు.గంగాధర మధుసూదన్ ఆధ్వర్యంలో అంబేద్కర్ వాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడానికి చేస్తున్న ఈ ప్రయత్నం ఎంతో అభినందనీయమని వారు కొనియాడారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు అంబేద్కర్ వాదులు ?వార్డు సభ్యులుఎరవేణి రాహుల్, జేరిపోతుల నరేష్, పొన్నగంటి రాజరత్నం, తుడుం లింగయ్య,మేకల ప్రేమానందం,బోండ్ల నవీన్, కొండ కొమరవెల్లి,సిరికొండ శ్రీకాంత్ గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ రక్షణ కోసం గ్రామాల్లో జ్వాలలా వ్యాపిస్తున్న ఉద్యమం

**ఉపాధి హామీ కాపాడండి**

**- వీబీ గ్రామం రద్దు చేయండి" నినాదంతో మున్నా జానీ పర్యటనకు విపరీత స్పందన**



**వరంగల్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 26,మీడియా టుడే.**
మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని బలహీనపరచే చర్యలపై దేశవ్యాప్తంగా వ్యతిరేకత పెరుగుతున్న నేపథ్యంలో, రాహుల్ గాంధీ పిలుపు మేరకు, కేకేసీ రాష్ట్ర నాయకుడు మున్నా జానీ ఆధ్వర్యంలో మహబూబాబాద్ జిల్లా చిన్నగూడూరు మండలంలోని జయ్యారం, చిన్నగూడూరు, ఉగ్గాంపల్లి, విస్సాంపల్లి, తుమ్మల చెరువు తండా తదితర గ్రామాల్లో విస్తృత పర్యటన జరిగింది.ఈ సందర్భంగా "ఉపాధి హామీ కాపాడండి -- వీబీ గ్రామం రద్దు చేయండి" అనే నినాదంతో గ్రామ సభలు నిర్వహించి, ఉపాధి హామీ కూలీలతో పెద్దఎత్తున సంతకాల సేకరణ చేపట్టారు. గ్రామాల్లో ప్రతి వర్గానికి చెందిన ప్రజలు భారీగా పాల్గొని ఉద్యమానికి తమ మద్దతును వ్యక్తం చేశారు.కార్యక్రమాన్ని ఉద్దేశించి మున్నా జానీ మాట్లాడుతూ, కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం, నరేంద్ర మోడీ నాయకత్వంలో పేదల సంక్షేమ పథకాలను క్రమంగా బలహీనపరుస్తోందని తీవ్రంగా విమర్శించారు. ఉపాధి హామీ చట్టం పేరు మార్చడం సాధారణ విషయం కాదని, ఇది గ్రామీణ కార్మికుల జీవనాధారాన్ని దెబ్బతీసే కుట్ర అని ఆరోపించారు.ఉపాధి హామీ పథకం గ్రామీణ భారతానికి అండగా నిలిచే కీలక పథకం అని, దానిని బలహీనపరచడం ద్వారా పేదల జీవనోపాధిపై ప్రత్యక్ష ప్రభావం పడుతోందని తెలిపారు. నిధులను తగ్గించడం వల్ల పనులు తగ్గి కూలీలకు ఉపాధి అవకాశాలు లేకుండా పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.అదేవిధంగా, కార్పొరేట్ సంస్థలకు అనుకూల విధానాలు అమలు చేస్తూ దేశ సంపదను కొద్దిమంది చేతుల్లో కేంద్రీకరిస్తున్నారని, పేదల హక్కులను నిర్లక్ష్యం చేస్తున్నారని మండిపడ్డారు. ప్రజలను మతాల పేరుతో విడదీసి రాజకీయ లాభాలు పొందే ప్రయత్నాలు దేశ ఐక్యతకు ముప్పని హెచ్చరించారు."పేదల కష్టాలను పట్టించుకోని పాలన ఇక సాగదని ప్రజలు గట్టిగా చెప్పే సమయం వచ్చింది. ఉపాధి హామీ పథకాన్ని కాపాడే వరకు మా పోరాటం ఆగదు" అని మున్నా జానీ స్పష్టం చేశారు.ఈ నేపథ్యంలో గ్రామస్థాయిలో ఉద్యమాన్ని మరింత బలపరుస్తూ, గ్రామ సభ తీర్మానాలు, కూలీల సంతకాల ద్వారా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తామని నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో కేకేసీ రాష్ట్ర జాయింట్ కార్యదర్శి తుమ్మ రాజశేఖర్ రెడ్డి, హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ జిలాని, గ్రామ శాఖ నాయకులు, సర్పంచులు మరియు పెద్దఎత్తున గ్రామస్థులు పాల్గొన్నారు.మున్నా జానీ గురించి సంక్షిప్తంగామున్నా జానీ గ్రామీణ ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడుతున్న కేకేసీ రాష్ట్ర నాయకుడు. ఉపాధి హామీ కూలీల హక్కుల పరిరక్షణకు కట్టుబడి, గ్రామస్థాయిలో ప్రజలను చైతన్యపరుస్తూ ఉద్యమాలను ముందుండి నడిపిస్తున్నారు.

# ఎంత ఎదిగినా మన సంస్కృతి, సంప్రదాయాలను మరవొద్దు

**మాజీ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి**



**శేర్లింగంపల్లి మీడియా టుడే న్యూస్ ఏప్రిల్26**
శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గోపన్‌పల్లి తండా బంజారా గ్రౌండ్‌లో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా హిందూ సమ్మేళన నిర్వహణ సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన "హిందూ సమ్మేళనం" కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే శ్రీ రవికుమార్ యాదవ్ గారు మరియు గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ శ్రీ గంగాధర్ రెడ్డి గారు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బ్రహ్మశ్రీ డా. బాచంపల్లి సంతోష్ కుమార్ శాస్త్రి (శృంగేరి శారదా పీఠం ఆశీర్వాదం పొందిన ప్రముఖ పండితుడు)హాజరై సభను ఉద్దేశించి మాట్లాడుతూ హిందూ సంప్రదాయాలు, ఆచారాలు, సాంస్కృతిక విలువల గొప్పతనాన్ని విశదీకరించి, సమాజంలో వాటి ప్రాధాన్యతను ప్రతిపాదించారు. ప్రస్తుత కాలంలో యువత ఈ సంస్కృతిని కాపాడుకోవాల్సిన అవసరాన్ని కూడా వివరించారు.తన ప్రసంగంలో సనాతన ధర్మం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. సనాతన ధర్మం కేవలం ఒక మతం మాత్రమే కాకుండా సంపూర్ణ జీవన విధానం అని, అది మన సంస్కృతి, సంప్రదాయాలు మరియు నైతిక విలువలను కాపాడే పునాదిగా నిలుస్తుందని తెలిపారు. హిందూ ధర్మంలో ఉన్న సహన భావం, పరస్పర గౌరవం, ప్రకృతి పట్ల కృతజ్ఞత వంటి గొప్ప విలువలను యువత అవగాహన చేసుకుని ఆచరించాలని పిలుపునిచ్చారు. కుటుంబ వ్యవస్థ, గురు–శిష్య పరంపర, పండుగలు మరియు సంప్రదాయ ఆచారాలు మన సమాజాన్ని బలంగా నిలబెట్టే ముఖ్యమైన ఆధారాలు అని ఆయన స్పష్టం చేశారు.నేటి ఆధునిక కాలంలో కొందరు మన సంప్రదాయాలను, దేవాలయాలను, పండుగలను తక్కువ చేసి చూస్తుండడం మనం గమనిస్తూనే ఉన్నాం . కానీ ఒకటి మనం గుర్తుంచుకోవాలి---మన మూలాలే మన బలం. మన విలువలు, ఆచారాలు మనల్ని క్రమశిక్షణతో కూడిన సమాజంగా తీర్చిదిద్దాయి. మన దేవాలయాలు కేవలం కట్టడాలు కావు, అవి మన ఆత్మగౌరవానికి ప్రతీకలు. మన పండుగలు కేవలం వేడుకలు కావు, అవి మన ఐక్యతకు నిదర్శనాలు. "సమాజ సేవ, ఐక్యత , దేశాభివృద్ధిలో హిందూ సమాజం క్రియాశీలక పాత్ర పోషించేలా సిద్ధం చేయడమే " ఈ సమ్మేళనాల అంతిమ లక్ష్యం.మన రాజకీయ పార్టీలు వేరు కావచ్చు, మనం నివసించే ప్రాంతాలు వేరు కావచ్చు, మనం మాట్లాడే భాషలు వేరు కావచ్చు. కానీ, మనందరినీ కలిపి ఉంచేది ఒక్కటే అదే మన ధర్మం. హిందూ ధర్మం అనే సముద్రంలో మనమంతా చిన్న చిన్న బిందువులం. ఆ బిందువులన్నీ కలిస్తేనే ఒక మహా ప్రవాహం ఏర్పడుతుంది. ఆ ప్రవాహమే మన సంస్కృతిని, సంప్రదాయాలను భావి తరాలకు అందిస్తుంది.అనంతరం గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ శ్రీ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ....ఎంత ఎదిగినా మన సంస్కృతి, సంప్రదాయాలను మనం మరిచిపోవద్దని, నేటి యువత ఆధునికతను అందిపుచ్చుకుంటూ మన సంస్కృతి, సంప్రదాయాలనుభవిష్యత్తు తరాలకు తెలియజేయాలన్నారు .హిందూ ధర్మం సంస్కృతి సనాతనమైనది. అది కేవలం గతం కాదు, ఈ దేశపు వర్తమానం అలాగే భవిష్యత్తు కూడా. నేటి వేగవంతమైన ప్రపంచంలో మన మూలాలను గౌరవించుకుంటూ, ఐకమత్యంతో ముందడుగు వేయాల్సిన అవసరం ఎంతో ఉంది. ఈ నేపథ్యంలో, మన గ్రామాల్లో, బస్తీల్లో జరిగే హిందూ సమ్మేళనాలు కేవలం వేడుకలు మాత్రమే కాదు, అవి మన సంఘటనా శక్తిని చాటే విజయ గీతికలు. హిందూ సమాజాన్ని ఏకం చేయడం , దేశవ్యాప్తంగాధర్మం పట్ల అవగాహన (జనజాగరణ) కల్పించడం హిందూసమ్మేళనాల ముఖ్య ఉద్దేశం పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్ర బిజెపి అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (=ూూ) తన శతాబ్ది ఉత్సవాల (100 ఏళ్లు) సందర్భంగా దేశవ్యాప్తంగా దాదాపు ఒక లక్షకు పైగా హిందూ సమ్మేళనాలను నిర్వహిస్తోంది అన్ని అన్నారు.హిందూ సమాజంలోని కుల వివక్షను తొలగించి,అందరినీ ఏకం చేయడం దీని ప్రధాన లక్ష్యం. సమాజంలో అంతర్గత విభజనలను అధిగమించి, అందరూ ఒకే హిందూ సమాజంగా కలిసి ఉండాలనే సందేశాన్ని ఇవి ఇస్తాయి.రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ఈ సమ్మేళనాల ద్వారా ఐదు ముఖ్యమైన జీవన సూత్రాలను,అవే పంచపరివర్తన్ అంటే సామాజిక సమరసత, కుటుంబ ప్రభోధన్, పౌరవిధులు, స్వదేశీ, పర్యావరణ పరిరక్షణ అనే ఐదు సూత్రాల ద్వారా సమాజంలో మార్పు జరగాలని వాటన్నింటితో కూడిన బలమైన సమాజం రావాలని, ఈ హిందూ సమ్మేళనాల ద్వారా సమాజంలోకి తీసుకెళుతోంది అని పేర్కొన్నారుకులం, వర్గము, ప్రాంతము, భాష పేరుతో విడిపోవడం మన బలహీనత కాకూడదు. "గడప లోపల కులం – గడప దాటితే హిందువులం" అనే నినాదం మన గుండెల్లో ప్రతిధ్వనించాలి. మన మధ్య ఎన్ని అంతరాలు ఉన్నా, సమాజ హితం కోసం వాటన్నింటినీ పక్కన పెట్టాలి. విభజనలను వీడి, విద్వేషాలకు తావు లేకుండా, ఒకరికొకరు తోడుగా నిలిచే సమసమాజాన్ని నిర్మించడమే ఈ సమ్మేళనాల ముఖ్య ఉద్దేశ్యం.ఇలాంటి కార్యక్రమాలు భవిష్యత్తులో కూడా కొనసాగుతూ, మన సంస్కృతి పరిరక్షణకు దోహదపడాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా నిర్వహించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అనంతరం నిర్వహించిన అన్నదానం కార్యక్రమంలో భక్తులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు.ఈ హిందూ సమ్మేళనం కార్యక్రమానికి గచ్చిబౌలి డివిజన్ ప్రజలు, హిందూ బంధువులు భారీ ఎత్తున హాజరై విజయవంతం చేయడం విశేషం. సమాజంలో ఐక్యత, సాంస్కృతిక చైతన్యం మరియు సేవాభావాన్ని మరింత బలపరిచిన కార్యక్రమంలో సుమారు 2000 మంది భక్తులు, ప్రజలు పాల్గొని విశేష స్పందన వ్యక్తం చేశారు. స్థానిక నాయకులు, యువత, మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని ఘనవిజయంగా నిలిపారు. హిందూ సంప్రదాయాలు, సంస్కృతిని పరిరక్షించడంలో ఇలాంటి కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తాయని నిర్వాహకులు తెలిపారు.

# పేదింటి అమ్మాయి పెళ్లికి సహాయం



**జగిత్యాల మీడియా టుడే – ఏప్రియల్26**
జగిత్యాల పట్టణ వ్యాపార గ్రూపులు మరియు సోషల్ మీడియా ద్వారా గాజుల శ్రీనివాస్ అనే సామాజిక కార్యకర్త పెట్టిన పోస్ట్ స్పందించి అమ్మాయి పెళ్లి కోసం అందరి మిత్రులు తమకు తోచిన విధంగా ఫోన్ ద్వారా కొన్ని డబ్బులు పంపించడం జరిగింది. అలాగే ఒక బట్టల షాపు యజమాని పెళ్లికి చీర అందజేయడం జరిగింది ఈ సహాయాన్ని సహకరించిన మిత్రులందరికీ ప్రత్యేక ధన్యవాదములు భవిష్యత్తులో నిజమైన గరీబ్ వాళ్ళకి సహాయం చేసే గుణం అందరికీ ఇవ్వడు దేవుడు అందుకే చేసిన వారందరికీ దేవుడు ఆశీస్సులు ఉండాలని ఇంకా ముందు ముందు మంచి సేవా కార్యక్రమంలో పాల్గొనాలని కఆశించిన గాజుల శ్రీనివాస్, సహచర మిత్రులు జగిత్యాల 50 వ వార్డు సామాజిక కార్యకర్త

**ఎర్రవల్లి క్రికెట్ క్లబ్ ఆధ్వర్యంలో**

# కెసిఆర్ కప్ క్రికెట్ టోర్నమెంట్



**మర్కుక్ ఏప్రిల్ 26 (మీడియా టుడే)**
మర్కుక్ మండల్ ఎర్రవల్లి గ్రామంలో ఎర్రవల్లి క్రికెట్ క్లబ్ ఆధ్వర్యంలో కెసిఆర్ కప్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎర్రవల్లి సర్పంచ్ కవితా రామ్ మోహన్ రెడ్డి జగదేవ్ పూర్ మాజీ ప్యాక్స్ వైస్ చైర్మన్ కమ్మరి బాలరాజు , మాజీ ఎంపీటీసీ తుమ్మ కృష్ణ , వార్డుమెంబర్ చేవెళ్ల గణేష్ గ్రామ యువకులు కొంతం వెంకటేష్ ,బాలు మరియు క్రీడాకారులు చేన్ రాజ్ కృష్ణ పొన్నోజి శేఖర్ కొంతం స్వామి శ్రీనివాస్. వెంకటేష్. శ్రీకాంత్. కుంట స్వామి తదితరులుపాల్గొనడం జరిగింది.

# శిల్పారామంలో అంతర్జాతీయ నృత్య దినోత్సవం



**శేరిలింగంపల్లి మీడియా టుడే న్యూస్ ఏప్రిల్ 26**
శిల్పారామం మాదాపూర్ లో అంతర్జాతీయ నృత్య దినోత్సవం సందర్భంగా మన భారత దేశం లోని వివిధ రాష్ట్రాల శాస్త్రీయ జానపద నృత్య ప్రదర్శనలు కళాకారులూ ప్రదర్శించారు. రవి బృందం కూచిపూడి, శ్రీమతి వైదేహి సుభాష్ బృందం భరతనాట్యం, కుమారి సుచరిత ఘోష్ మణిపురి, శ్రీ సాయి మరియు సంతోష్ బృందం పేరిణి, శ్రీమతి అర్చన మిశ్ర బృందం కథక్ మరియు గర్భ, శ్రీమతి సస్మితా మిశ్ర బృందం ఒడిసి మరియు సంబల్పూరి, కుమారి సాత్విక బృందం ఆంధ్రనాట్యం, శ్రీమతి సుచిస్మితా స్వైన్ బృందం కాశ్మీరీ, శ్రీమతి అస్మిత కాలే బృందం లావని, శ్రీమతి సంజుక్త ఘోష్ బృందం రభింద్రా నృత్యం ప్రదర్శించారు. ఎనభై మంది కళాకారులూ గురువులు పాల్గొన్నారు. భిన్నత్వం లో ఏకత్వం పరిఢమిల్లాలి అని , శిల్పారామం లో ప్రతి సంవత్సరం అన్ని కళారూపాలను ప్రదర్శింపచేసి ఎందరో కళాకారులను ప్రోత్సహిస్తున్నాము అని అందరికి అంతర్జాతీయ నృత్య దినోత్సవ శుభాకాంక్షలు అని శిల్పారామం స్పెషల్ ఆఫీసర్ శ్రీ జి. కిషన్ రావు తెలిపారు.

# మేడే పోస్టర్‌ను విడుదల చేసిన కేటీఆర్

**- తెలంగాణ భవన్‌లో ఘనంగా జరగనున్న కార్మికుల దినోత్సవ వేడుకలు**




**జూబ్లీహిల్స్, ఏప్రిల్ 26 (మీడియా టుడే ప్రతినిధి):**
నంది నగర్, జూబ్లీహిల్స్‌లోని కేటీఆర్ నివాసంలో ఆదివారం నాడు బీఆర్టీయూ ఆటో యూనియన్ ముద్రించిన మేడే ఆటో పోస్టర్‌ను ఆయన చేతుల మీదుగా విడుదల చేశారు. ఈ సందర్భంగా కార్మికుల హక్కుల పరిరక్షణకు మేడే ప్రాముఖ్యతను నాయకులు వివరించారు.రాబోయే మేడే సందర్భంగా భారత్ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో తెలంగాణ భవన్‌లో కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కేటీఆర్ హాజరవుతారని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు వేముల మారయ్య, మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు హైమద్ భాయ్, జిల్లా కార్యదర్శి మల్లేష్, హైదరాబాద్ జిల్లా కార్యదర్శి ప్రశాంత్ బాబు, మేడ్చల్ జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షుడు సత్యనారాయణ గౌడ్, జూబ్లీహిల్స్ నియోజకవర్గ అధ్యక్షుడు రమేష్, అలాగే చిన్న ఆనందు, ఖురాన్ శేఖర్, బాలకృష్ణ, అశోక్, నరేష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# డివైడర్‌ల గోడల పై పోస్టర్లు అంటించిన వారిపై చట్ట పరమైన చర్యలు

**డివైడర్లు, ఫ్లైఓవర్ గోడలపై పోస్టర్లు అంటించ వద్దు**

**- మున్సిపల్ చైర్‌పర్సన్ కుసుమ బాబు హెచ్చరిక..**

**కోదాడ, ఏప్రిల్ 25 (మీడియా టుడే)–:**



కోదాడ పట్టణ సుందరీకరణ కార్యక్రమంలో భాగంగా ప్రధాన రహదారుల మధ్య డివైడర్లు, ఫ్లైఓవర్ గోడలకు ఆకర్షణీయమైన రంగులు, బొమ్మలు వేయించినట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబు తెలిపారు. అయితే ఇటీవల కొందరు వ్యక్తులు ఈ పెయింటింగ్స్‌పై వివిధ రకాల పోస్టర్లు అంటించి వాటి అందాన్ని దెబ్బతీస్తున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి చర్యలు పట్టణ సౌందర్యానికి భంగం కలిగిస్తాయని పేర్కొంటూ, పోస్టర్లు అంటించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పట్టణాన్ని అందంగా తీర్చిదిద్దే ఈ కార్యక్రమానికి ప్రజలు సహకరించాలని కోరారు

# అక్రమ నిర్మాణాలకు అడ్డాగా మారిన బాలాజీ ఎంక్లేవ్

**ఇరిగేషన్ అధికారులు ఫిర్యాదు చేసిన**

**పట్టించకపోవడం వెనక ఆంతర్యం ఏమిటి?**

**మామూళ్ల మత్తులో మున్సిపల్ అధికారులు మునిగిపోతున్నారా**


**మీడియా టుడే/మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా: కీసర సర్కిల్ ఏప్రిల్ 26**




మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధి కీసర సర్కిల్ చేర్యాల రెవెన్యూ పరిధిలోని బాలాజీ ఎంక్లేవ్ లో ఇష్టానుసారం అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. గతంలో గ్రామపంచాయతీ పరిధిలో ఉండగా ఈ కాలనీలో అనేక సమస్యలు ఏర్పడ్డాయి. జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం ఇరిగేషన్ అధికారులు సర్వే చేపట్టి కొన్ని ప్లాట్లు బఫర్ జోన్ లో ఉన్నవని నిర్ధారణ చేసి, ఎలాంటి నిర్మాణాలు చేపట్టదని ఆదేశాలు జారీ చేశారు. కానీ నేడు ఆదేశాలను తుంగలో తొక్కి మున్సిపల్ అధికారులతో కుమ్మక్కై అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని ప్రజలు భావిస్తున్నారు. ఇరిగేషన్ అధికారులు ఫిర్యాదు చేసిన మున్సిపల్ అధికారులు పట్టించుకోకపోవడం వెనుక ఆంతర్యం ఏమిటి? మున్సిపల్ అధికారులు మామూలు మత్తులో మునిగిపోతున్నారా ఇలా ప్రజలలో అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించకపోతే ఇట్టి విషయమై మున్సిపల్ కమిషనర్, హైడ్రా అధికారులకు ఫిర్యాదు చేస్తామని ప్రజలు హెచ్చరిస్తున్నారు.

# తెలంగాణ సమాచార,పౌర సంబంధాల శాఖ ప్రత్యేక కమిషనర్‌గా జి. ముకుంద రెడ్డి బాధ్యతలు స్వీకరించారు

**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, ఏప్రిల్ 26:**



జి. ముకుంద రెడ్డి ఈరోజు సమాచార, పౌర సంబంధాల శాఖ ప్రత్యేక గా ాధ్యతలు స్వీకరించారు .ప్రస్తుత ప్రత్యేక కమిషనర్ సి. హెచ్. ప్రియాంక బదిలీ నేపథ్యంలో, జీహెచ్ఎంసీ జోనల్ కమిషనర్‌గా పనిచేస్తున్న ముకుంద రెడ్డిని ఆ పదవికి నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.ఆయన సమాచార, పౌర సంబంధాల శాఖ ప్రత్యేక కమిషనర్‌గా తన బాధ్యతలతో పాటు, ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శిగా కూడా బాధ్యతలు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో సమాచార, పౌర సంబంధాల శాఖ డైరెక్టర్ కిషోర్ బాబు, అదనపు డైరెక్టర్ జగన్, చీఫ్ ఇన్ఫర్మేషన్ ఇంజనీర్ రాధా కృష్ణ, జాయింట్ డైరెక్టర్ శ్రీనివాస్, డిప్యూటీ డైరెక్టర్ హష్మీ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# జిల్లాలో ఘనంగా శ్రీ వాసవి మాత జయంతి ఉత్సవాలు - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి తేళ్ల విజయ్ / మీడియా టుడే,ఏప్రిల్ 26, 2026:**



శ్రీ వాసవి మాత జయంతి ఉత్సవాలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్న నేపథ్యంలో జిల్లాలో ఘనంగా వేడుకలు నిర్వహించడం జరిగిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని విశ్వనాథ ఆలయంలో ఏర్పాటు చేసిన శ్రీ వాసవి మాత జయంతి ఉత్సవాలకు సతీ సమేతంగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆర్యవైశ్యుల కులదైవం అయిన శ్రీ వాసవి మాత జయంతి వేడుకలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఉదయం కుంకుమ పూజ, సాయంత్రం ఊరేగింపు, పవళింపు సేవ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, భక్తులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని తెలిపారు. ఆలయానికి విచ్చేసిన జిల్లా కలెక్టర్ దంపతులకు దేవాదాయ శాఖ అధికారి, ఆలయ అర్చకులు, ఆర్యవైశ్య ప్రముఖులు స్వాగతం పలికారు.జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన శ్రీ వాసవి జయంతి వేడుకలకు కలెక్టరేట్ పరిపాలన అధికారి పిన్న రాజేశ్వర్, జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి చాతరాజుల దుర్గాప్రసాద్, జిల్లా యువజన క్రీడా సేవల అధికారి హనుమంత రెడ్డి, ఈ – డిస్ట్రిక్ట్ మేనేజర్ సునీల్, ఆర్యవైశ్య ప్రముఖులు సిరిపురం రాజేశం, కటకం హరీష్, చిలువేరు శ్రీనివాస్, ముక్త శ్రీనివాస్, మాదంశెట్టి సత్యనారాయణ, కొత్త రాజేశం, కేశెట్టి వంశీకృష్ణ, వాసవి క్లబ్ మంచిర్యాల ప్రతినిధులు హాజరై శ్రీ వాసవి మాత చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ఆర్యవైశ్య ప్రముఖులు, వాసవి క్లబ్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో ప్రజల అర్జీలు, ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను మరింత పకడ్బందీగా అమలు చేయాలి

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

**బాపట్ల కృష్ణమోహన్,మీడియా టుడే, ఏప్రిల్ 26:**



రాష్ట్రంలో ప్రజల అర్జీలు, ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను మరింత పకడ్బందీగా అమలు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ప్రజావాణి సేవలను క్షేత్రస్థాయికి విస్తరించాలని సూచించారు.ప్రజా ప్రభుత్వం అధికారం చేపట్టిన మరుసటి రోజున (2023 డిసెంబర్ 8వ తేదీన) ప్రజావాణి కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి గారు ప్రారంభించారు. అప్పటి నుంచి ఇప్పటివరకు ప్రతి మంగళవారం, శుక్రవారం మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్‌లో చూతీఘుయిఝుఝుఅఅ విజయవంతంగా అమలవుతోంది.అన్ని విభాగాలకు చెందిన అధికారులు అక్కడికక్కడే ప్రజలు ఇచ్చే అర్జీలు, దరఖాస్తులను స్వీకరించి వేగవంతంగా వాటిని పరిష్కరించే చర్యలు చేపడుతున్నారు. జిల్లా స్థాయిలోనూ కలెక్టర్ల ఆధ్వర్యంలో ప్రతి వారం ప్రజావాణి నిర్వహిస్తున్నారు.దూర ప్రాంతాల నుంచి ప్రజలు హైదరాబాద్‌కు, జిల్లా కేంద్రానికి వచ్చే బదులు ప్రజావాణి సేవలను ప్రజలకు మరింత చేరువ చేయాలని ముఖ్యమంత్రి గారు ఎంసీహెచ్?ఆర్?డీలో జరిగిన సమావేశంలో తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు తో పాటు సీఎంవో అధికారులను ఆదేశించారు.వెంటనే రెవెన్యూ డివిజన్ స్థాయిలో ప్రజావాణి ప్రారంభించాలని చెప్పారు. తరువాత దశలో మండల స్థాయికి ప్రజావాణిని విస్తరించాలని సూచించారు. ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదుల పరిష్కారానికి అన్ని స్థాయిల్లో అధికారులకు పూర్తి అధికారాలు ఇవ్వాలని ఆదేశించారు.ప్రజలు ఇచ్చే ప్రతి ఫిర్యాదును నమోదు చేయాలని, సంబంధిత విభాగాలకు పంపించాలని, పరిష్కార పురోగతిని అర్జీదారునికి తెలియజేయాలని ముఖ్యమంత్రి గారు అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఫిర్యాదుల పరిష్కారానికి నిర్ణీత గడువులు ఉండాలని, ఆలస్యం జరగకూడదని చెప్పారు. ఫిర్యాదుల నమోదు, ట్రాకింగ్, పరిష్కారానికి ఏకీకృత డిజిటల్ ప్లాట్‌ఫాం అభివృద్ధి చేయాలని ఆదేశించారు. జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో రియల్ టైమ్ మానిటరింగ్ ఉండాలని సూచించారు.ప్రతి స్థాయిలో ప్రజావాణికి ప్రత్యేకంగా నోడల్ అధికారులను నియమించాలని ఆదేశించారు. ప్రతి జిల్లాలోనూ, ప్రతి శాఖలో ప్రత్యేక ప్రజావాణి విభాగాలు ఏర్పాటు చేయాలన్నారు. ఒకస్థాయిలో పరిష్కారం కాకపోతే, పైస్థాయి అధికారికి అర్జీ అందేలా ఆటో ఎస్కలేషన్ వ్యవస్థను అమలు చేయాలని చెప్పారు. అవసరమైతే అప్పీల్ వ్యవస్థను ప్రవేశపెట్టాలని సూచించారు.ఫిర్యాదుల పరిష్కార ప్రక్రియలో ఎలాంటి రాజీ ఉండకూడదని, జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో క్రమం తప్పకుండా సమీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. పెండింగ్ ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని చెప్పారు. డ్యాష్‌బోర్డ్ ద్వారా పరిష్కార పురోగతి తెలుసుకునే వీలుండాలని, ఎక్కడైనా ఆలస్యం జరిగితే సంబంధిత అధికారులను బాధ్యులుగా చేయాలని చెప్పారు.ప్రజావాణి సేవలను వికేంద్రీకరించటంతో జిల్లా స్థాయి, రాష్ట్ర స్థాయిలో పెండింగ్ అర్జీల సంఖ్య తగ్గుతుందని, కిందిస్థాయిలోనే కొన్ని పరిష్కరించే వీలుంటుందని ముఖ్యమంత్రి గారు సూచించారు. ప్రజలకు నమ్మకంగా ఉండేలా ప్రజావాణి సేవలు అందించాలని సూచించారు.

# మే డే స్ఫూర్తితో కార్మికుల ఐక్య పోరాటం అవసరం

**గోనె యువరాజు - నాలుగు లేబర్ కోడ్‌ల రద్దుకు ఉద్యమించాలి**




**వరంగల్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 26,మీడియా టుడే.**

నర్సంపేట, మే 1న నిర్వహించనున్న మేడే వేడుకలను విజయవంతం చేయాలని, మే డే స్ఫూర్తితో కార్మిక వర్గం ఐక్యంగా ఉద్యమించాలని BRTU జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు పిలుపునిచ్చారు. నర్సంపేట వ్యవసాయ మార్కెట్ యార్డులో హమాలీ కార్మికుల సమావేశం హమాలీ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కొల్లూరి లక్ష్మీనారాయణ అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన గోనె యువరాజు మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లు కార్మికుల హక్కులకు వ్యతిరేకంగా ఉన్నాయని విమర్శించారు.కార్పొరేట్, బహుళజాతి కంపెనీలకు అనుకూలంగా ఈ చట్ట సవరణలు జరిగాయని పేర్కొన్నారు. ఎనిమిది గంటల పని విధానం వంటి హక్కులు కార్మికుల దీర్ఘకాల పోరాటాల ఫలితమని గుర్తుచేశారు .కార్మికుల హక్కులను కాపాడేందుకు రూపొందించిన చట్టాలను రద్దు చేయడం సమంజసం కాదని ఆయన స్పష్టం చేశారు. తమిళనాడు, కేరళ, పశ్చిమబెంగాల్ రాష్ట్రాలు ఇప్పటికే ఈ లేబర్ కోడ్‌ల అమలుకు వ్యతిరేకంగా అసెంబ్లీలో తీర్మానాలు చేసి కేంద్రానికి పంపిన విషయాన్ని ప్రస్తావించారు. అదే విధంగా తెలంగాణ ప్రభుత్వం కూడా అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి పాలడుగుల రమేష్, హమాలీ డివిజన్ అధ్యక్షుడు బొల్లం ప్రసాద్, నాయకులు గాండ్ల రాములు, బిక్షపతి, అనిల్ కుమార్, స్వామి, మొగిలి, దేవేందర్, రమేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# స్వీయ గణన ద్వారా జనగణన వేగవంతం

**జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్ - కొమురం భీమ్ ఆసిఫాబాద్ ప్రతినిధి,**

**ఏప్రిల్ 26( మీడియా టుడే)**




జనగణన–2027లో భాగంగా స్వీయ గణన ప్రక్రియ నిర్వహణపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలోని జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జన గణనను 2 విడతలుగా నిర్వహించడం జరుగుతుందని, మొదటి విడతలో మే 11వ తేదీ నుండి జూన్ 9వ తేదీ వరకు ఇండ్ల గణన, 2వ విడతలో జనగణన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. డిజిటల్ సాంకేతికతను ఉపయోగించి నాణ్యమైన, స్పష్టమైన జాబితా రూపొందించడం జరుగుతుందని, ఇందు కొరకు ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లకు తగు శిక్షణ అందించడం జరుగుతుందని తెలిపారు. స్వీయ గణన కార్యక్రమం నిర్వహణలో ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ ఉద్యోగులు, ప్రముఖ వ్యక్తులు, గణన అధికారులు, యువత, స్వయం సహాయక సంఘాల ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ నెల 26వ తేదీ నుండి మే 10వ తేదీ వరకు స్వీయ గణన పోర్టల్ అందుబాటులో ఉంటుందని, జిల్లా స్థాయి జనగణన అధికారులు ప్రతిరోజు స్వీయ గణన వివరాలను నవీకరించాలని తెలిపారు. జిల్లాలోని అన్ని మండలాలు, గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీలలో స్వీయ గణనపై ప్రజలందరికీ తెలిసే విధంగా విస్తృత ప్రచారం నిర్వహించాలని తెలిపారు. జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు స్వీయ గణన కార్యక్రమ కార్యచరణను పకడ్బందీగా అమలు చేయాలని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల అమలు జనాభా ప్రాతిపదికన చేపట్టడం జరుగుతుందని, ఈ క్రమంలో స్పష్టమైన జాబితా రూపొందించేందుకు జిల్లా ప్రజలు సహకరించాలని తెలిపారు. ఈ నెల 26వ తేదీ నుండి మే 10వ తేదీ వరకు ఆన్ లైన్ లో https://sc.census.gov.in వెబ్ సైట్ ద్వారా స్వీయ గణన చేసుకోవచ్చని, జనగణలో భాగంగా అధికారులు ఇంటికి వచ్చినప్పుడు స్వీయ గణన ఐ.డి. అందించవచ్చని తెలిపారు. జన గణన కొరకు అధికారులు వచ్చిన సమయంలో ప్రజలు వాస్తవ సమాచారాన్ని అందించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ముఖ్య ప్రణాళిక అధికారి కార్యాలయ సిబ్బంది, మాస్టర్ ట్రైనర్లు, ఫీల్డ్ ట్రైనర్లు, సాంకేతిక సహాయకులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

**కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగుల ఫ్రెండ్లీ ప్రభుత్వం -ఉద్యోగులకు ఇచ్చిన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరిస్తుంది**

**ప్రభుత్వం డిమాండ్ల అంగీకారం పై కోదాడ ఆర్టీసీ డిపోలో కార్మికుల పాలాభిషేకం ఉత్సవాలు.**

**కోదాడ, ఏప్రిల్ 25 (మీడియా టుడే)–:**



ఆర్టీసీ కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని కోదాడ మున్సిపల్ చైర్ పర్సన్ ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు, వైస్ చైర్ పర్సన్ దేవరపల్లి మల్లేశ్వరి లు అన్నారు. ఆదివారం కోదాడ ఆర్టిసి డిపోలో ప్రభుత్వం ఆర్టీసీ కార్మికుల డిమాండ్లను అంగీకారం పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్ గౌడ్,ఉత్తమ్ కుమార్ రెడ్డి ఎమ్మెల్యే పద్మావతి ఫ్లెక్సీ లకు నిర్వహించిన పాలాభిషేకం కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగుల ఫ్రెండ్లీ ప్రభుత్వం అన్నారు. ఉద్యోగ కార్మికులకు ఇచ్చిన హామీలు అన్ని అమలు చేస్తుందన్నారు. మహా లక్ష్మీ పథకం అమలు లో ఆర్టీసీ కార్మికుల సేవలు ప్రశంస నీయం అన్నారు. ఆర్టీసీని గత ప్రభుత్వం నిర్వర్యం చేసిందన్నారు. తమ ప్రభుత్వం వచ్చి మహా లక్ష్మి మహిళల కు ఉచిత బస్సు పథకం పెట్టి ఆర్టీసీ కి వైభవం తెచ్చిందన్నారు. ఆర్టీసీ కార్మికులు సమిష్టి గా పని చేస్తూ ఆర్టీసీ నీ లాభాల బాట లోకి తెచ్చారని కార్మికుల సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా పలువురు ఆర్టిసి నాయకులు మాట్లాడుతూ తమ డిమాండ్ లు అంగీకరించిన ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ శ్రీనివాసరావు, యూనియన్ నాయకులు బి. పుల్లయ్య, చక్రపాణి, ఎస్. ఎస్. గౌడ్, అబ్దుల్, ఎస్. జానయ్య, ఎన్వి చారి ,రాజశేఖర్, సుధారాణి, శ్రీదేవి, నాగమణి, రవి తదితరులు పాల్గొన్నారు.

## జనాభా గణంకాలకు ఉపాధ్యాయులకి శిక్షణ



**చిలుకూరు :-ఏప్రిల్ 26(మీడియా టుడే )**

జనాభా గణాల్లో భాగంగా జడ్పీ స్కూల్ లో మూడు రోజుల శిక్షణ కార్యక్రమం భాగంగా ఉపాధ్యాయులు ఐదు బృందాలుగా విడిపోయి నమూనా సర్వేను చిలుకూరు బస్టాండ్ సెంటర్లో గల పలు భవనాలలో సర్వే చేయడం జరిగింది ఈనెల 26వ తేదీ నుండి సొంతంగా ఇంటి యజమాని నమోదును ఎవఅంబం యాప్ లో నమోదు చేసుకొవచ్చునిజనాభా నమోదు రెండు దశల్లో జరుగుతుందని మొదటి దశలో మే నెల 10వ తారీఖు నుండి జూన్ 9వ తారీకు రెండవసారి 2027 ఫిబ్రవరి నెలలో జరుగుతుందనీ మండల ప్రజలందరూ సహకరించాలని మండల రెవెన్యూ ఆఫీసర్ ధ్రువకుమార్ గారు మరియు మండల ఏఎస్ఓ ప్రవీణ్ గారు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల ట్రైనర్స్ చందా శ్రీనివాసరావు ఓరుగంటి నాగేశ్వరరావు గారు మరియు మండలంలోని ఉపాధ్యాయ మిత్రులు గుండు ఆదినారాయణ కొండ ధనమూర్తి సురగాని లింగయ్య యలగొండ శ్రీనివాసరావు రామ నర్సయ్య రామ్మూర్తి పుల్లారావు పవన్ రామారావు గండు లక్షయ్య .. సూక్య . శ్రీనివాస్ రెడ్డి బ్రహ్మారెడ్డి. శ్రీహరి .కరుణాకర్ గారు వెంకన్న గారు వీరస్వామి నరసింహారెడ్డి శ్యామ్. శ్రీ పాల్ రెడ్డి. వీరన్న గారు .గడ్డంకృష్ణారెడ్డి.ప్రసాద్ గారు .బచ్చయగారు రామకృష్ణ అరుణ .సుజాత.జ్యోతి . స్వాతి. వెలగొండ విజయకుమారి శిక్షణ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది

## కత్తితో దాడి పాల్పడిన వ్యక్తిపై అత్యాయత్నం కేసు నమోదు

అమీన్ పూర్ ప్రతినిధి,
మీడియా టుడే, ఏప్రిల్ 26 :



అకారణంగా కత్తితో దాడి చేసిన వ్యక్తిపై అత్యాయత్నం కేసు నమోదయింది. పోలీసులు లేపిన వివరణ ప్రకారం..అడిగిన ధరకు కర్రీ ఇవ్వనందుకు ఓ ఉన్మాది కత్తితో దాడి చేసి గాయపరిచిన ఘటన అమీన్పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బీరంగూడలో చోటుచేసుకుంది. కూకట్ పల్లి లో ఉండే గోలే ఉదయభాను బీరంగూడ లో ఓం శ్రీ సాయి ఫుడ్స్ నిర్వహిస్తున్నారు. శనివారం రాత్రి అంబేద్కర్ కాలనీకి చెందిన ఆటో డ్రైవర్ జీవరత్నం పది రూపాయలకు కర్రీ ఇవ్వాలని ఉదయభానును బెదిరించాడు. పది రూపాయలకు కర్రీ రాదు అని 30 రూపాయలకు తీసుకోవాలని ఉదయభాను సూచించాడు. దాంతో ఆగ్రహంతో జీవరత్నం పెద్ద కత్తిని తీసుకొని వచ్చి దుకాణం షట్టర్ కిందకి వేసి ఉదయభాను పై కత్తితో దాడి చేశాడు. దాంతో ఉదయభాను తలకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు గమనించి షట్టర్ పైకి ఎత్తి జీవరత్నం అక్కడి నుండి పారిపోయాడు. తీవ్ర గాయాలైన ఉదయభాను స్థానికులు ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు ఎస్సై రామాంజనేయులు హత్యాయత్నం కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. జీవరత్నకు కోసం పోలీసులు రెండు బృందాలుగా వెతుకుతున్నారు.

## నేడు జరిగే బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్నిఘనంగా నిర్వహించాలి

**నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడుఉన్నంబ్రహ్మాయ్య**

**నేను కొండపల్లి ఏప్రిల్ 26 మీడియా టుడే**



నేడు జరిగేబీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని నేలకొండపల్లి మండలంలో ప్రతి గ్రామాలలో ఘనంగా నిర్వహించాలని నేలకొండపల్లి మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పొన్నం బ్రహ్మయ్య పిలుపునిచ్చారు.బీఆర్ఎస్ పార్టీ అధినేత,మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు. బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్. కల్వకుంట్ల తారక రామారావు. ఆదేశాల మేరకు ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు శాసనమండలి సభ్యుడు తాత మధుసూదన్ పాలేరు ఇంచార్జి మాజీ శాసనసభ్యుడుకందాళఉపేందర్‌రెడ్డిపిలుపుమేరకుసోమవారం ేలకొండపల్లి మండల వ్యాప్తంగా ప్రతి గ్రామంలోని,గులాబీ జెండా ఆవిష్కరణ కార్యక్రమంనిర్వహించాలని బీఆర్ఎస్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.అన్ని గద్దెలకు, జెండా పైపులకు కొత్తగా రంగులు వేయాలి. కొత్తజెండాలు వాడాలని గద్దెలు లేనిచోట అవకాశం ఉంటే కొత్త గద్దెలు నిర్మించి జెండా ఆవిష్కరణ జలపాలని.పార్టీ జెండా ఆవిష్కరణ సమయంలో ోటోలు,వీడియోలుతీసితప్పనిసరిగామండలపార్టీకిపంపించాలనిబ్రహ్మాయ్యచెప్పారు. నేలకొండపల్లి మండల కేంద్రంలో ఉదయం 9:00 గంటలకు బీఆర్ఎస్ పార్టీ కందాళ క్యాంపు కార్యాలయంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు, పార్టీశ్రేణులందరు పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు.

# జన గణనలో భాగంగా స్వీయ గణన ప్రారంభం

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్




**మంచిర్యాల జిల్లా ప్రతినిధి తేళ్ల విజయ్ /
మీడియా టుడే,ఏప్రిల్ 26, 2026:**

జనగణన-2027లో భాగంగా ఆదివారం రోజున స్వీయ గణన ప్రక్రియ ప్రారంభించడం జరిగిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. ఆదివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో జనగణన అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జన గణనను 2 విడతలుగా నిర్వహించడం జరుగుతుందని, మొదటి విడతలో మే 11వ తేదీ నుండి జూన్ 9వ తేదీ వరకు ఇండ్ల గణన, 2వ విడతలో జనగణన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. డిజిటల్ సాంకేతికతను ఉపయోగించి నాణ్యమైన, స్పష్టమైన జాబితా రూపొందించడం జరుగుతుందని, ఇందు కొరకు ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లకు తగు శిక్షణ అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ నెల 26వ తేదీ నుండి మే 10వ తేదీ వరకు స్వీయ గణన జరగనున్న నేపథ్యంలో ఆదివారం కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని, తాను వివరాలను పోర్టల్ లో నమోదు చేశానని, జిల్లాలో దాదాపు 1 వేయి మంది తమ వివరాలను నమోదు చేశారని తెలిపారు. స్వీయ గణన కార్యక్రమం నిర్వహణలో ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ ఉద్యోగులు, ప్రముఖ వ్యక్తులు, గణన అధికారులు, యువత, స్వయం సహాయక సంఘాల ద్వారా ప్రజలందరికీ తెలిసేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. జిల్లా స్థాయి జనగణన అధికారులు ప్రతిరోజు స్వీయ గణన వివరాలను నవీకరించాలని తెలిపారు. జిల్లాలోని అన్ని మండలాలు, గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీలలో స్వీయ గణనపై ప్రజలందరికీ తెలిసే విధంగా విస్తృత ప్రచారం నిర్వహించాలని తెలిపారు. జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు స్వీయ గణన కార్యక్రమ కార్యచరణను పకడ్బందీగా అమలు చేయాలని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల అమలు జనాభా ప్రాతిపదికన చేపట్టడం జరుగుతుందని, ఈ క్రమంలో స్పష్టమైన జాబితా రూపొందించేందుకు జిల్లా ప్రజలు సహకరించాలని తెలిపారు. మే 10వ తేదీ వరకు ఆన్ లైన్ లో స్వీయ గణన చేసుకోవచ్చని, ఒక కుటుంబానికి ఒకే మొబైల్ నెంబర్ వినియోగించాలని, ఇండ్ల గణనకు సంబంధించి 33 ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చి రివ్యూ ద్వారా పరిశీలించుకోవాలని తెలిపారు. పూర్తి వివరాలు నింపిన తరువాత సబ్మిట్ చేయడంతో హెచ్ అక్షరంతో ప్రారంభమయ్యే 11 అంకెల సంఖ్యతో ఐ.డి. వస్తుందని, ఈ సంఖ్యను నమోదు చేసి భద్రపరచుకోవాలని తెలిపారు. మే 11వ తేదీ నుండి ఇండ్ల గణన అధికారులు కార్యక్రమంలో భాగంగా ఇంటికి వచ్చినప్పుడు ఈ నెంబర్ ను అందించాలని తెలిపారు. ఆ సమయంలో ఏమైనా మార్పులు ఉన్నట్లయితే ఎన్యుమరేటర్ ద్వారా సవరించుకోవచ్చని తెలిపారు. జన గణన కొరకు అధికారులు వచ్చిన సమయంలో ప్రజలు వాస్తవ సమాచారాన్ని అందించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పోగుల వారి వివాహ వేడుకలు పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి

**ఉమ్మడి మండలాల ఇన్చార్జి గోవిందు శ్రీధర్ రెడ్డి**

**గ్రామ సర్పంచ్ మద్దూరి శంకర్**





**మీడియా టుడే న్యూస్ చిన్నంబావి మండలం**

చిన్నంబావి మండల పరిధిలోని చిన్నమారు గ్రామంలో పోగుల వారి ఆహ్వానం మేరకు గొల్ల సాయన్న ( పోగుల గొల్ల నరసింహ) ఆహ్వానం మేరకు వారి కుమారుడు ఆనంద్ కుమార్ అనూష వివాహనికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి ఉమ్మడి మండలాల ఇన్చార్జి గోవిందు శ్రీధర్ రెడ్డి, కేసి రెడ్డి చిన్నారెడ్డి, నూతన దంపతులు అక్షింతలు వేసి ఆశీర్వదిస్తూ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో కలిసి ఉండాలని ఆశీర్వదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి టిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు ఉమ్మడి మండలాల ఇన్చార్జి గోవిందు శ్రీధర్ రెడ్డి, కేశిరెడ్డి చిన్నారెడ్డి, మహేశ్వర్ రెడ్డి, గూడెపు శివారెడ్డి, గుండ వెంకటస్వామి, ఉప సర్పంచ్ పింజరి భాష, మాజీ ఉప సర్పంచ్ గొల్ల బాలపీరు, కేత పాగ సుధాకర్, చిన్నంబావి మాజీ సర్పంచ్ రంజిత్ కుమార్, మాజీ ఉపసర్పంచ్ తగరం కురుమయ్య, సర్పంచు మద్దూరి శంకర్, చారకొండ బాబు, చెల్లెపాడు సర్పంచ్ నరసింహ, ఉగ్ర నరసింహ, సంపంగి మద్దిలేటి, ఎస్ మద్దిలేటి, డేగ శేఖర్ యాదవ్, నాగరాజు, నరసింహ, మరియు నాయకులు పోగుల కురుమయ్య, పోగుల లాల్ కుమార్, పోగుల మహేషు, పోగుల ఎర్రన్న, పోగుల గోవిందు, బడికలి బాబు, మరియు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## ఇంటి పన్నుల వివాదంపై ఆరోపణలు నిరాధారం

**- కారోబార్ బండోజు రాజు వివరణ**

**వరంగల్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 26,మీడియా టుడే.**

అయోధ్య నగర్ గ్రామంలో ఇంటి పన్నుల వసూళ్ల విషయంలో తనపై వచ్చిన ఆరోపణలను కారోబార్ బండోజు రాజు ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ, ప్రభుత్వ అధికారుల పర్యవేక్షణలోనే తాను పన్నులు వసూలు చేశానని తెలిపారు.కొన్ని సందర్భాల్లో వసూలైన మొత్తంలో భాగం తన వద్ద ఉన్న విషయం నిజమేనని, అయితే అదే విషయాన్ని అప్పట్లోనే గ్రామ పాలకవర్గానికి, సర్పంచ్‌కు, గ్రామ సెక్రటరీకి తెలియజేశానని వివరించారు. తనకు ఐదు నెలల జీతం రావాల్సి ఉందని, జీతం అందిన వెంటనే ఆ మొత్తాన్ని చెల్లిస్తానని గ్రామసభలో అందరి సమక్షంలో ప్రకటించానని చెప్పారు.కుటుంబ అవసరాల కారణంగా తాత్కాలికంగా ఆ మొత్తాన్ని చెల్లించలేకపోయానని, అయినప్పటికీ జీతం వచ్చిన వెంటనే చెల్లించేందుకు తాను సిద్ధంగా ఉన్నానని తెలిపారు. ఇటీవల వారం క్రితం జీతం ప్రాసెస్ అయినప్పటికీ సిస్టమ్ సమస్యల వల్ల ఆలస్యం జరిగిందని, ఇంకా జీతం అందలేదని పేర్కొన్నారు. మరో రెండు మూడు రోజుల్లో జీతం వస్తుందని అధికారుల నుండి సమాచారం వచ్చిందని చెప్పారు.ఈ పరిస్థితులన్నీ తెలిసినప్పటికీ, తనపై కావాలనే కక్షపూరితంగా ఆరోపణలు చేసి పత్రికలో ప్రచురించడం బాధాకరమని రాజు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ వార్తతో గ్రామానికి చెడ్డపేరు వచ్చిందని, తన కుటుంబ గౌరవాన్ని దెబ్బతీసిందని అన్నారు.గ్రామ సేవకుడిగా ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి ఆదరణ పొందుతున్నానని, కొన్ని వ్యక్తుల కుట్రపూరిత చర్యల వల్ల తన ప్రతిష్ట దెబ్బతినేలా ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ఈ విషయంలో నిజాలు తెలుసుకున్నప్పటికీ కొందరు కావాలనే ప్రచారం చేయడం బాధాకరమని పేర్కొన్నారు.చివరగా, తనపై చేసిన ఆరోపణలు అసత్యమని, త్వరలోనే పూర్తి వివరాలతో నిజాన్ని నిరూపిస్తానని కారోబార్ బండోజు రాజు తెలిపారు.

## అంగరంగ వైభవంగా వాసవి మాత జయంతి వేడుకలు

**కన్నులపండుగగా శోభాయాత్ర**

**ఆభరణాలు సమర్పించిన అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా**

**నిజామాబాదు, ఏప్రిల్ 26: (మీడియా టుడే ప్రతినిధి)**


ఇందూరు: వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా తెలిపారు. వాసవి కన్యకా పరమేశ్వరి జయంతి పురస్కరించుకొని ఆదివారం కిషన్ గంజ్ లో వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధన్ పాల్ మాట్లాడుతూ... ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవం వాసవి మాత జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ప్రకటించడం సంతోషకరమన్నారు. అమ్మవారి ఆశీస్సులతో సనాతన ధర్మాన్ని కాపాడేందుకు ఆర్యవైశ్యులు ఎప్పుడు ముందుంటారని పేర్కొన్నారు. అంతకుముందు అమ్మవారికి ఆభరణాలు సమర్పించారు. వైభవంగా శోభాయాత్ర.. .నగరంలోని పెద్ద బజారులో గల నగరేశ్వర దేవాలయం వద్ద ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా శోభాయాత్రను జెండా ఊపి ప్రారంభించారు. శివాజీ నగర్ పెద్ద బజార్ గాంధీచౌక్ మీదుగా కన్యకాపరమేశ్వరి ఆలయం వరకు శోభాయాత్ర కొనసాగింది. ఒగ్గు కళాకారులు, పులి వేషాలు, బోనాలు, డప్పు వాయిద్యాల నడుమ అమ్మవారి ఊరేగింపు ఆద్యాంతం కన్నుల పండుగ కొనసాగింది. ఘనంగా డోలారోహణ..నగరంలోని కిషన్ గంజ్ వాసవి మాత ఆలయంలో అమ్మవారి



నామకరణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఎంపీ ధర్మపురి అరవింద్ తో కలిసి అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా వాసవి మాతకు నామకరణం చేశారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్తా, ఆలయ కమిటీ అధ్యక్షుడు పాల్తే రవి కుమార్, ప్రధాన కార్యదర్శి రాఘవేంద్ర, కోశాధికారి మామిడి శేఖర్, పట్టణ సంఘం అధ్యక్షుడు ధనపాల్ శ్రీనివాస్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

# గ్రామంలో ప్రతీ ఆడపడుచు పెళ్లికి ఆర్థిక సాయం అందిస్తా

## సర్పంచ్ రాథోడ్ శ్రీనివాస్ నాయక్



**కుల్కచర్ల, ఏప్రిల్ 26(మీడియా టుడే)**
గ్రామంలో ప్రతీ ఆడపడుచు పెళ్లికి ఆర్థిక సాయం అందిస్తానని లాల్ సింగ్ తాండా సర్పంచ్ రాథోడ్ శ్రీనివాస్ నాయక్.అన్నారు.ఆదివారంనాడు మండల పరిధిలోని లాల్ సింగ్ తండాలో ఆడపిల్ల పెళ్లికి కానుక గా ఆర్థిక సాయంగా చెక్కు అందజేశారు.ఈ సందర్భంగా గ్రామంలో ఇప్పటి నుండి ప్రతీ ఆడపడుచు పెళ్లి కానుక గా ఆర్థిక సాయం అందిస్తానని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు గోపాల్ నాయక్, రామ్ లాల్ నాయక్, బిందెం గడ్డ తాండ సర్పంచ్ బాసు నాయక్, బుర్ర హిమ్యా తాండ సర్పంచ్ లవడియా శ్రీను, నాయక్, బజ్జ నాయక్ తండా సర్పంచ్ తుకారం నాయక్, తండా ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లమ్మ దివ్య కళ్యాణానికి హరీష్ రావును ఆహ్వానించిన జగదేవ్ పూర్ సర్పంచులు



**జగదేవ్ పూర్ :మీడియా టూడే (ఏప్రిల్ 26)**
సిద్దిపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మాజీ మంత్రి, ప్రస్తుత ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు ని జగదేవపూర్ మండల పరిధిలోని వివిధ గ్రామాల సర్పంచులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ నెల 28వ తేదీన నిర్వహించనున్న జగదేవపూర్ ఎల్లమ్మ దేవాలయ పదవ వార్షికోత్సవం మరియు దివ్య కళ్యాణ మహోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరుకావాలని కోరుతూ ఆయనకు అధికారికంగా ఆహ్వాన పత్రికను అందజేశారు. ఆలయ ప్రతిష్ఠాపన జరిగి పదేళ్లు పూర్తయిన సందర్భంగా జరగనున్న ఈ వేడుకల్లో భాగంగా ప్రత్యేక పూజలు, హోమాలు మరియు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వారు ఈ సందర్భంగా వివరించారు.

# మానవత్వం చాటుకున్న గ్రీన్ ఫార్మసిటీ సీఐ సత్యనారాయణ



యాచారం, మార్చి 26,(మీడియా టుడే)
ఫ్యూచర్ సీటీ కమిషనరేట్, గ్రీన్ ఫార్మసిటీ పోలీస్ స్టేషన్ పరిధిలోని కందుకూరు మండలం మీర్ఖాన్పేట్ గ్రామ సమీపంలోని కంకర మిషన్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో, బైక్పై ప్రయాణిస్తున్న గుర్తుతెలియని వ్యక్తి డివైడర్ను ఢీకొని స్పృహ కోల్పోయాడు. ప్రమాదంలో తలకు తీవ్ర గాయమైంది. వాహనదారుల సమాచారంతో వెంటనే స్పందించిన ఫ్యూచర్ సీటీ కమిషనరేట్, గ్రీన్ ఫార్మసిటీ పోలీస్ స్టేషన్ సీఐ బి. సత్యనారాయణ ఘటన స్థలానికి చేరుకుని, గాయపడిన వ్యక్తిని తన వాహనంలో ఆసుపత్రికి తరలించేందుకు ప్రయత్నించారు. మార్గమధ్యంలో అంబులెన్స్లోకి మార్చి, చికిత్స కోసం సమీప ఆసుపత్రికి పంపించారు.సమయానకి స్పందించి ప్రాణాలనుకాపాడేందుకు కృషి చేసిన సీఐ సేవలను స్థానికులు అభినందించారు.

# అమరుడు కోలా శంకర్ గౌడ్కు ఘన నివాళులు



**వరంగల్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 26, మీడియా టుడే.**
నర్సంపేట ఆర్టీసీ డిపోకు చెందిన అమరుడు కోలా శంకర్ గౌడ్ చిత్రపటానికి ఘనంగా నివాళులు అర్పించారు. బీసీ సంఘం జాతీయ అధ్యక్షులు శ్రీ జాజుల శ్రీనివాస్ గౌడ్, ఆర్టీసీ బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ ఈ. నిరంజన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించబడింది.ఈ సందర్భంగా నాయకులు శంకర్ గౌడ్ చిత్రపటానికి పుష్పగుచ్ఛం సమర్పించి, ఆయన సేవలను స్మరించుకున్నారు. ఆర్టీసీ కార్మికుల హక్కుల కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని కొనియాడారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి ఆయన చూపిన అంకితభావం అందరికీ ఆదర్శమని పేర్కొన్నారు.ఇలాంటి త్యాగాలు వృథా కాకుండా, కార్మికుల సంక్షేమం కోసం మరింత కృషి చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పలువురు ఉద్యోగులు, కార్మిక సంఘాల నాయకులు పాల్గొని అమరునికి తమ గౌరవాన్ని తెలియజేశారు.

# మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు తుమ్మల కనకయ్య గృహప్రవేశంలో పాల్గొన్న మాజీ రాజ్యసభ సభ్యుడు జోగినపల్లి సంతోష్ కుమార్ డాక్టర్ ఎమ్మెల్సీ యాదవ రెడ్డి

## గజ్వేల్ నియోజకవర్గ బి ఆర్ ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి



**గజ్వేల్ మీడియా టుడే ఏప్రిల్ 26**
సిద్దిపేట జిల్లా మర్కూక్ మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు శివార్ వెంకటాపూర్ గ్రామ సర్పంచ్ తుమ్మల కనకయ్య ముదిరాజ్ కుటుంబ సభ్యులు నూతనంగా నిర్మించుకున్న గృహప్రవేశం ఆధ్యాత్మిక వాతావరణంలో జరిగింది. వేకువ జామున నుండే గణపతి పూజ స్వస్తి పుణ్యా వచనం, నవగ్రహ పూజ, సర్వతో భద్ర మండలం పూజ, వాస్తు పూజ, లక్ష్మీనారాయణ కళ్యాణం, మత్స్య యంత్ర ప్రతిష్ట హోమం నిర్వహించారు. మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు తుమ్మల కనకయ్య ముదిరాజ్ పిలుపుమేరకు ముఖ్యఅతిథిగా మాజీ రాజ్యసభ సభ్యులు జోగినపల్లి సంతోష్ కుమార్, శ్రావణ్ కుమార్ రెడ్డి,కెసిఆర్ పి ఈ ,ఎమ్మెల్సీ యాదవ రెడ్డి నాగేందర్ రెడ్డి, బాలమల్లు గజ్వేల్ నియోజకవర్గ బి ఆర్ ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి లు పాల్గొని నూతన గృహాన్ని పరిశీలించి శాస్త్రోక్తంగా జరుగుతున్న పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు. అనంతరం తుమ్మల కనకయ్య ముదిరాజ్ కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఈ కొత్త నివాసం మీ కుటుంబానికి ఆయురారోగ్యాలను సుఖసంతోషాలను ప్రసాదించాలని ఆకాంక్షించారు. కష్టపడి నిర్మించుకున్న ఇల్లు ఒక దేవాలయం వంటిదని ఆ ఇంట్లో తుమ్మల కనకయ్య ముదిరాజ్ కుటుంబ సభ్యులు ఎల్లప్పుడూ సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం తుమ్మల కనకయ్య ముదిరాజ్ ముఖ్య అతిథులకు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. అనంతరం నూతన గృహప్రవేశం శుభ సందర్భంగా ఇంట్లోకి అడుగుపెట్టిన ప్రతి అతిథికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షుడు కరుణాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ పాండు గౌడ్,మాజీ జడ్పీటీసీ మంగమ్మ రామచంద్రం,మండల బి ఆర్ ఎస్ పార్టీ బిసిసెల్ అధ్యక్షులు మ్యాకల కనకయ్య ముదిరాజ్, మాజీ సర్పంచ్ అచ్చం గారి భాస్కర్,మహేష్ మాజీ ఎంపిటిసిలు సర్పంచ్ లు మండల నాయకులు అధికారులు స్థానిక సర్పంచులు ఉప సర్పంచ్లు తదితర బి ఆర్ ఎస్ నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# స్వీయ జనగణనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

## జిల్లా కలెక్టర్ మను చౌదరి పిలుపు



**మీడియా టుడే,మేడ్చల్ జిల్లా ప్రతినిధి (ఏప్రిల్ 26):**
జనాభా లెక్కల స్వీయ గణన-2027 కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి జిల్లాలోని ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కలెక్టర్, జిల్లా ప్రిన్సిపల్ సెన్సెస్ అధికారి మను చౌదరి పిలుపునిచ్చారు. ఎల్లంపేట్, అలియాబాద్, మూడుచింతలపల్లి మున్సిపాలిటీల పరిధిలో ఈ కార్యక్రమం అమలవుతుందని తెలిపారు. ఏప్రిల్ 26 నుంచి మే 10 వరకు వెబ్ ఆధారిత డిజిటల్ స్వీయ గణన సౌకర్యం అందుబాటులో ఉంటుందని, ప్రజలందరూ తమ కుటుంబ వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు.ఆదివారం జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన ప్రెస్ మీట్లో కలెక్టర్ మాట్లాడుతూ, ఈ ప్రక్రియ సులభమైందని, సుమారు 15 నిమిషాల్లో పూర్తవుతుందని తెలిపారు. ప్రజలు స్వచ్ఛందంగా పెద్ద ఎత్తున పాల్గొని ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. సైబరాబాద్, ఎంఎంసీ పరిధిలో విలీనం కాని మున్సిపాలిటీలకు ప్రిన్సిపల్ సెన్సెస్ అధికారి బాధ్యతలు తాను నిర్వర్తిస్తున్నట్లు వెల్లడించారు.

**స్వీయ గణన విధానం**
స్వీయ గణన కోసం అధికారిక వెబ్సైట్ను సందర్శించి మొబైల్ నంబర్ నమోదు చేస్తే ఓటీపీ వస్తుందని, దాన్ని నమోదు చేసిన తరువాత ఇంటి వివరాలు, సౌకర్యాలు, కుటుంబ సభ్యుల వివరాలు నమోదు చేయాలని తెలిపారు. నమోదు పూర్తయిన తర్వాత గుర్తింపు సంఖ్య లభిస్తుందని, మే 11 తర్వాత ఇంటికి వచ్చే గణన అధికారికి చూపిస్తే వారు ధృవీకరిస్తారని వివరించారు.

**జిల్లాలో గణన సిబ్బంది ఏర్పాటు**
జిల్లాలోని ఎల్లంపేట్, అలియాబాద్, మూడు చింతలపల్లి మున్సిపాలిటీలలో 177 మంది గణన సిబ్బంది విధులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అదనంగా 15 మందిని రిజర్వ్ సిబ్బందిగా నియమించినట్లు చెప్పారు. 31 మంది సూపర్వైజర్లు పనిచేస్తూ, ప్రతి సూపర్వైజర్ పరిధిలో 6 మంది గణన సిబ్బంది ఉంటారని పేర్కొన్నారు. ప్రతి గణన సిబ్బంది సుమారు 800 మంది జనాభా, 150 నుంచి 200 ఇళ్లను కవర్ చేయాల్సి ఉంటుందని, ఒక్కొక్కరికి సుమారు 184 ఇళ్ల జాబితా కేటాయించినట్లు తెలిపారు.ఈ జనాభా లెక్కల సేకరణలో సుమారు 75 వేల జనాభా కవరవుతుందని, ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందని వారు ఇతరుల విభాగంలో వివరాలు నమోదు చేసుకోవచ్చని చెప్పారు. వెబ్సైట్లో నమోదు చేసే వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని స్పష్టం చేశారు. ప్రస్తుతం ఎక్కడ నివసిస్తున్నారో అక్కడే వివరాలు నమోదు చేయాలని సూచించారు.దేశవ్యాప్తంగా తొలిసారిగా నిర్వహిస్తున్న ఈ డిజిటల్ జనగణన కార్యక్రమంలో జిల్లాలోని ప్రతి ఒక్కరూ గర్వంగా పాల్గొని తమ కుటుంబ వివరాలు నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ మను చౌదరి పిలుపునిచ్చారు.

# త్రివర్ణ కాంతులతో వెలుగుతున్న వరదరాజపురం

**మర్కుక్ ఏప్రిల్ 26 (మీడియా టుడే)**
మర్కుక్ మండలంలోని వరదరాజపురం గ్రామ నివాసి అయిన బోల్ల శ్రీకాంత్ సహకారంతో వీధిలైట్లుత్రివర్ణ కాంతులతో వికసిస్తుంది . ఈ లైట్లు రాత్రి సమయంలో గ్రామానికి ప్రత్యేకమైన అందాన్ని తీసుకువచ్చాయి.ఈ లైట్ల వల్ల గ్రామ ప్రజలకు రాత్రి వేళల్లో సురక్షితంగా ప్రయాణం చేయడానికి సౌకర్యం కలుగుతోంది. అంతేకాకుండా, దేశభక్తిని ప్రతిబింబించే త్రివర్ణ రంగులతో గ్రామం మరింత ఆకర్షణీయంగా కనిపిస్తోంది.దీనికి సహకరించిన బోళ్ల శ్రీకాంత్ ను గ్రామ సర్పంచ్ మాడమైన కిష్టయ్య, ఉప్పసర్పంచ్ కొంతం సరిత కిషన్ మరియు సభ్యులు గ్రామ ప్రజలు అభినందించారు.



# రైతు నమోదు తప్పనిసరి

## పథకాల లబ్ధికి ఇదే కీలకం: జిల్లా వ్యవసాయ అధికారి కే. చంద్రకళ



**మీడియా టుడే, మేడ్చల్ జిల్లా ప్రతినిధి, (ఏప్రిల్ 26):**
రైతులకు ప్రభుత్వం అందించే పథకాల లబ్ధి పారదర్శకంగా, వేగంగా చేరాలంటే రైతు నమోదు ప్రక్రియ తప్పనిసరిగా పూర్తి చేయాలని జిల్లా వ్యవసాయ అధికారి కే. చంద్రకళ స్పష్టం చేశారు. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలోని ప్రతి రైతు తెలంగాణ రైతు నమోదు వ్యవస్థ (అగ్రి స్టాక్)లో తమ వివరాలను నమోదు చేసుకోవాలని ఆమె ఒక ప్రకటన లో ఆదివారం సూచించారు.రైతు గుర్తింపు సంఖ్య ఆధారంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు నేరుగా రైతుల ఖాతాల్లోకి జమ అవుతాయని తెలిపారు. పత్తి, వరి కొనుగోళ్లలో, పంట రుణాల మంజూరులో ఈ నమోదు ముఖ్య పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. అలాగే పంట బీమా, సబ్సిడీలు, ఇతర సహాయాలు ఆలస్యం లేకుండా అందించడంలో రైతు నమోదు ఉపయోగపడుతుందని వివరించారు. ఈ విధానం ద్వారా ప్రభుత్వ పథకాల అమలులో పారదర్శకత మరింత పెరుగుతుందని ఆమె తెలిపారు.

**నమోదుకు అవసరమైన పత్రాలు:**
ఆధార్ కార్డు భూమి పట్టా పాస్బుక్ ఆధార్కు అనుసంధానమైన మొబైల్ నంబర్ (ఓటీపీ కోసం) రైతులు తమ మండల పరిధిలోని వ్యవసాయ విస్తరణాధికారులను (రైతు వేదికలలో) సంప్రదించడం ద్వారా లేదా సమీపంలోని మీ సేవ కేంద్రాల్లో నమోదు చేసుకోవచ్చని సూచించారు. జిల్లాలోని రైతులందరూ ఆలస్యం చేయకుండా రైతు నమోదు ప్రక్రియను పూర్తి చేసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి పిలుపునిచ్చారు.

# తైక్వాండో బెల్ట్ ప్రమోషన్ పొందిన క్రీడాకారులను అభినందించిన మున్సిపల్ చైర్ పర్సన్ చిలుకూరి సుధాబాలకృష్ణ

**మిర్యాలగూడ, ఏప్రిల్ 26 (మీడియా టుడే):**
తైక్వాండో శిక్షణ వల్ల మానసిక శారీరక దృఢత్వం మరింత పెరుగుతుందని తైక్వాండో వంటి క్రీడల్లో నేర్చుకోవడం వల్ల భవిష్యత్తులో స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగాలు వస్తాయని ఇంజనీరింగ్, మెడికల్ లో ఫ్రీ అడ్మిషన్ పొందవచ్చు అని కఠిన పరిస్థితులలో తమను తాము రక్షించుకోవచ్చని మాస్టర్ మహమ్మద్ యూనుస్ కమాల్ అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మిర్యాలగూడ మున్సిపల్ ఛైర్పర్సన్ చిలుకూరి సుధా బాలకృష్ణ, 23వ వార్డు కౌన్సిలర్, బిఆర్ఎస్ పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఇలియాస్ ఖాన్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి తల్లిదండ్రులు ఇలాంటి మార్టియల్ ఆర్ట్స్ విద్యలను తప్పకుండా నేర్పించాలని కోరారు. విశ్వభారవి పాఠశాల సీఈఓ రామకృష్ణ, పరీక్షకులు మాస్టర్ జానకి రామ్, మాస్టర్ సురేష్, మాస్టర్ దేవేందర్, మాస్టర్ అరుణ్ కుమార్, కోచ్ లు సైదులు, పవన్ కళ్యాణ్, సీనియర్ క్రీడాకారులు తైక్వాండో బృందానికి ప్రణీత్, నసీరుద్దీన్, లోకేష్, అబ్దుల్, ముఖ్సిత్, అనూరా, రేష్మా మయేరా జునేరా, రాజు, షాయన్ ల సహకారం అమూల్యమైనదని సీనియర్ బెల్టులు పరీక్షను సజావుగా నిర్వహించడంలో మీ అంకితభావానికి సహాయానికి ధన్యవాదాలు, బృంద సభ్యులందరికీ మాస్టర్ మహమ్మద్ యూసుఫ్ కమల్ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.



# గులాబీ జెండా ఎగురవేద్దాం

- బీఆర్‌ఎస్ ఆవిర్భావ దినోత్సవం కు  కార్యకర్తలకు పిలుపు
- ప్రతి గ్రామం నుంచి జిల్లా కేంద్రం వరకు వేడుకలు
- తెలంగాణ భవన్‌లో రాష్ట్ర స్థాయి సమావేశం
- ప్లీనరీకి బదులుగా పరిమిత కార్యవర్గ భేటీ
- కేటీఆర్



**హైదరాబాద్, ఏప్రిల్ 26**
బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ప్రతి గ్రామం, పట్టణం, నియోజకవర్గం, జిల్లా కేంద్రాల్లో పార్టీ జెండాలను ఎగురవేసి వేడుకలను నిర్వహించాలని సూచించారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించిన తారక రామారావు, కార్యక్రమాల నిర్వహణపై స్పష్టమైన దిశానిర్దేశం ఇచ్చారు. స్థానిక స్థాయిలో అన్ని ప్రాంతాల్లో సమన్వయంతో వేడుకలను జరపాలని సూచించారు. రేపు ఏప్రిల్ 27న తెలంగాణ భవన్‌లో రాష్ట్ర స్థాయి ప్రతినిధుల సమావేశం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశం ద్వారా పార్టీ భవిష్యత్ కార్యాచరణపై చర్చించనున్నట్లు పేర్కొన్నారు. ఇటీవల జగిత్యాలలో భారీ బహిరంగ సభ నిర్వహించిన నేపథ్యంలో, ప్రస్తుత ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఆదేశాల మేరకు ఈసారి ప్లీనరీ సమావేశాన్ని పరిమితంగా నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఈ సమావేశానికి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జిల్లా అధ్యక్షులతో పాటు మాజీ ప్రజాప్రతినిధులు, కార్పొరేషన్ మాజీ చైర్మన్లకు మాత్రమే ఆహ్వానం ఉందని పార్టీ తెలిపింది. తెలంగాణ భవన్‌లో పరిమిత సంఖ్యలోనే ప్రవేశం ఉంటుందని స్పష్టం చేసింది. ఆహ్వానం లేని నాయకులు, కార్యకర్తలు తమ తమ ప్రాంతాల్లోనే ఉండి ఉదయం జెండా ఆవిష్కరణ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించాలని, దూర ప్రాంతాల నుండి వచ్చే ప్రతినిధులు మధ్యాహ్నం ఒకటిన్నర గంటల కల్లా హైదరాబాద్ చేరుకోవాలని తారక రామారావు సూచించారు.

## ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి



**రాయికల్-మీడియా టుడే-ఏప్రిల్ 26:**
ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ (టిఆర్టిఎఫ్) రాష్ట్ర అధ్యక్షులు కటకం రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాయికల్ పట్టణంలో ఆదివారం ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉపాధ్యాయులు ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న పదోన్నతులతో కూడిన బదిలీల ప్రక్రియను ఎటువంటి జాప్యం లేకుండా జనాభా లెక్కల అనంతరం జూలై మాసంలో చేపట్టాలనీ...అర్హులైన ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించడం ద్వారానే విద్యా వ్యవస్థలో మరింత ఉత్సాహంతో పని చేసే వాతావరణం ఏర్పడుతుందని పేర్కొన్నారు. రాష్ట్రంలోని ప్రతి ప్రాథమిక పాఠశాలకు ఖచ్చితంగా ఒక ప్రధానోపాధ్యాయుడి పోస్టును మంజూరు చేయాలి. పరిపాలనాపరమైన ఇబ్బందులు తొలగి, విద్యా ప్రమాణాలు మెరుగుపడాలంటే ప్రాథమిక స్థాయి నుండే పటిష్టమైన నాయకత్వం అవసరమని ఆయన పేర్కొన్నారు. పాఠశాలల్లో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసి, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ లకు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం నాటికీ పి ఆర్ సి అమలు చేయాలని కోరారు. మే 5న నిర్వహించే జిల్లా కేంద్ర నిరహార దీక్షలో ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ సమావేశంలో జగిత్యాల జిల్లా అధ్యక్షులు తుంగూరి సురేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి గుర్రం శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు బొల్లె చిన్నయ్య, రాష్ట్ర అదనపు ప్రధానకార్యదర్శి బేతి సాయికృష్ణ, రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి అంగడి రవీందర్, రాష్ట్ర కన్వీనర్ ముక్కెర శేఖర్, నాయకులు రాజ్ కిశోర్, రమేష్ , సత్యనారాయణ, నాగభూషణం, సురేష్, మధు తదితరులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



**రాయికల్-మీడియా టుడే-ఏప్రిల్ 26:**
రాయికల్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పరిధిలోని మైతాపూర్, రామాజీపేట్, మూటపెల్లి, కొత్తపేట గ్రామాలలో ఆదివారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను అసిస్టెంట్ రిజిస్ట్రార్‌డపర్సన్ ఇంచార్జీ సాయికుమార్, సర్పంచులు తలారి నాగమణి, బెజ్జంకి మోహన్, సంగెం కీర్తన-రమేష్, మీనుగురాజగంగు-అంజయ్యల తో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సంఘం సిఈఒ ఎలిగేటి రవి కుమార్, మాజీ డైరెక్టర్లు బేతి మోహన్ రెడ్డి, బోడ భూమరాజం, ఉపసర్పంచులు, వార్డు మెంబర్లు, రైతు నాయకులు, సంఘ సభ్యులు, రైతులు, సంఘ సిబ్బంది పాల్గొన్నారు.

# జనగణన-2027కు శ్రీకారం

- స్వీయ గణనలో సీఎం రేవంత్ రెడ్డి
- ఆన్‌లైన్ స్వీయ నమోదు ప్రారంభం
- ప్రజల భాగస్వామ్యంతో ఖచ్చితమైన జనాభా లెక్కలు లక్ష్యం
- డిజిటల్ తెలంగాణ దిశగా మరో కీలక అడుగు






**హైదరాబాద్, ఏప్రిల్ 26**
దేశవ్యాప్తంగా చేపట్టనున్న జనగణన-2027లో భాగంగా తెలంగాణలో స్వీయ గణన ప్రక్రియను అధికారికంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా సెల్ఫ్ ఎన్యుమరేషన్‌లో పాల్గొని తమ కుటుంబ వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసి నాంది పలికారు. దీంతో రాష్ట్రంలో ఈ ప్రక్రియకు విస్తృత స్థాయిలో ప్రచారం లభించింది. అధికారిక వెబ్ పోర్టల్ ద్వారా ముఖ్యమంత్రి స్వీయ నమోదు పూర్తి చేసి ప్రజలకు ఆదర్శంగా నిలిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి కుటుంబం తమ వివరాలను ఖచ్చితంగా నమోదు చేయడం ద్వారా సరైన జనాభా లెక్కలు సాధ్యమవుతాయని తెలిపారు. జనగణన విజయవంతం కావడానికి ప్రజల సక్రియ భాగస్వామ్యం అత్యంత కీలకమని స్పష్టం చేశారు. జనగణనలో భాగంగా తొలిసారిగా ప్రవేశపెట్టిన స్వీయ గణన విధానం ప్రజలకు సులభతరం చేయబడిందని అధికారులు వివరించారు. మొబైల్ నంబర్, ఓటీపీ ధృవీకరణ ఆధారంగా ప్రజలు సురక్షితంగా తమ వివరాలను నమోదు చేసుకోవచ్చని తెలిపారు. కుటుంబ సభ్యుల వివరాలు, నివాస సమాచారం, సౌకర్యాలు వంటి అంశాలను సమగ్రంగా నమోదు చేసే అవకాశం కల్పించారు. ఈ సందర్భంగా సెన్సస్ అధికారులు స్వీయ గణన ప్రక్రియపై ముఖ్యమంత్రికి సమగ్ర వివరణ అందించారు. డిజిటల్ మ్యాపింగ్ ద్వారా నివాస స్థలాన్ని ఖచ్చితంగా గుర్తించడం ముఖ్యమని సూచించారు. నమోదు అనంతరం ప్రత్యేక ఎస్‌ఈ ఐడీ జారీ అవుతుందని, తద్వారా డేటా ధృవీకరణ సులభమవుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ఆఫ్ సెన్సస్ ఆపరేషన్స్ భారతి హోళికేరి, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్, జాయింట్ ప్రిన్సిపల్ సెన్సస్ ఆఫీసర్ ప్రియాంక, సమాచార శాఖ కమిషనర్ సీహెచ్ ప్రియాంక తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. కార్యక్రమం అధికారికంగా ప్రారంభమైన సందర్భంగా అధికారులు ప్రజలకు అవసరమైన మార్గదర్శకాలు అందించారు. ప్రతి కుటుంబం తాము నివసిస్తున్న ప్రదేశంలోనే వివరాలను నమోదు చేయాలని, లొకేషన్ మ్యాపింగ్ ఖచ్చితంగా చేయాలని అధికారులు సూచించారు. ఒక మొబైల్ నంబర్‌తో ఒకే కుటుంబం నమోదు చేయాలని, తుది సమర్పణకు ముందు వివరాలను జాగ్రత్తగా పరిశీలించాలని చెప్పారు. స్వీయ గణన చేసినప్పటికీ ఎన్యూమరేటర్ గృహ సందర్శన కొనసాగుతుందని అధికారులు స్పష్టం చేశారు. ఎస్‌ఈ ఐడీ ఆధారంగా వివరాలు ధృవీకరించి అవసరమైతే సవరణలు చేస్తారని తెలిపారు. ఈ విధానం ద్వారా ఖచ్చితమైన జనాభా డేటా సేకరణ సాధ్యమవుతుందని పేర్కొన్నారు. డిజిటల్ విధానాలను వినియోగిస్తూ పారదర్శక పరిపాలనను బలోపేతం చేసే దిశగా జనగణన--2027 ఒక కీలక మైలురాయిగా నిలవనుందని ప్రభుత్వం ఆశాభావం వ్యక్తం చేసింది. ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అధికార యంత్రాంగం కోరింది.

# మాదక ద్రవ్యాలపై కఠిన చర్యలు

- యువతకు మంత్రి శ్రీధర్ బాబు పిలుపు
- నోటి క్యాన్సర్ మారథాన్‌లో మంత్రి పాల్గొనడం
- ఆరోగ్యకర జీవనశైలిపై అవగాహన అవసరం
- డ్రగ్స్, పొగాకు వినియోగంపై హెచ్చరిక




**హైదరాబాద్, ఏప్రిల్ 26**
రాష్ట్రంలో మాదక ద్రవ్యాల వినియోగం, అక్రమ అమ్మకాలపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటోందని ఐటీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి తమ భవిష్యత్తును సురక్షితంగా నిర్మించుకో వాలని ఆయన పిలుపునిచ్చారు. నగరంలోని రాయదుర్గం సత్వ నాలెడ్జ్ పార్క్‌లో గ్లోబల్ ఓరల్ క్యాన్సర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన నోటి క్యాన్సర్ మారథాన్ కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా 10 కిలోమీటర్ల పరుగును జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రజలను ఉద్దేశించి ఆరోగ్యంపై శ్రద్ధ పెంచుకోవాలని సూచించారు. మంత్రి మాట్లాడుతూ యువత యోగా, వ్యాయామం వంటి మంచి అలవాట్లను అలవరచుకోవాలని అన్నారు. ఆరోగ్యకర జీవనశైలిని పాటించడం ద్వారా అనేక వ్యాధులను దూరంగా ఉంచుకోవచ్చని పేర్కొన్నారు. సమాజంలో ఆరోగ్యంపై అవగాహన పెంపు అత్యవసరమని తెలిపారు. చెడు అలవాట్ల వల్ల ప్రాణనష్టాలు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేసిన మంత్రి, గుట్కా వంటి హానికర పదార్థాలపై చైతన్య కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టాలని అన్నారు. పొగాకు వినియోగం వల్ల క్యాన్సర్ వంటి వ్యాధులు పెరుగుతున్నాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సైబరాబాద్ పోలీస్ కమిషనర్ రమేష్ 5 కిలోమీటర్ల పరుగును ప్రారంభించారు. బీసీ కమిషన్ మాజీ చైర్మన్ వకుళాభరణం కృష్ణ మోహన్ రావు 2 కిలోమీటర్ల పరుగును జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో గ్లోబల్ ఓరల్ క్యాన్సర్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ దిలీప్ కుమార్, డాక్టర్ నాగ దీపిక, డాక్టర్ సౌమ్య, డాక్టర్ వినూత్న, డాక్టర్ చంద్రకాంత్ పాల్గొన్నారు. ఆరోగ్యకర సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు.

# పర్యావరణవేత్తపై దాడిని ఖండించిన మంత్రి కొండా సురేఖ

- నిమ్స్‌లో పరామర్శించిన మంత్రి -  దుశ్చర్ల సత్యనారాయణకు మద్దతు - దాడి ఘటనపై కఠిన చర్యల ఆదేశాలు



**హైదరాబాద్, ఏప్రిల్ 26**
ప్రముఖ పర్యావరణవేత్త, జలసాధన సమితి జాతీయ అధ్యక్షుడు దుశ్చర్ల సత్యనారాయణపై జరిగిన దాడి ఘటనపై మంత్రి కొండా సురేఖ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. పర్యావరణ పరిరక్షణ కోసం కృషి చేస్తున్న వ్యక్తిపై దాడి జరగడం దురదృష్టకరమని పేర్కొన్నారు. నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సత్యనారాయణను మంత్రి పరామర్శించి ఆయన ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. వైద్యులతో మాట్లాడి చికిత్స వివరాలు అడిగి తెలుసుకున్నారు. పూర్వీకుల నుంచి వచ్చిన 70 ఎకరాల భూమిలో వేలాది మొక్కలు నాటి కృత్రిమ అడవిని సృష్టించిన ఆయన సేవలను మంత్రి ప్రశంసించారు. పర్యావరణ సమతుల్యత కోసం ఆయన చేస్తున్న కృషి సమాజానికి ఆదర్శమని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రకృతిని కాపాడే వ్యక్తిపై దాడి జరగడం సమాజానికి చెడు సంకేతమని అన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకో వాలని అధికారులను ఆదేశించినట్లు వెల్లడించారు. దాడి చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మంత్రి స్పష్టం చేశారు. బాధ్యులను విడిచిపెట్టే ప్రసక్తే లేదని తెలిపారు. సత్యనారాయణ త్వరగా కోలుకుని మళ్లీ పర్యావరణ సేవలో ముందుకు రావాలని మంత్రి ఆకాంక్షించారు. పర్యావరణ పరిరక్షణలో సమాజం మొత్తం భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.

# పంచాయతీ రాజ్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా దాన కిషోర్

- చీఫ్ సెక్రటరీని మర్యాదపూర్వకంగా కలిసిన అధికారి
- బాధ్యతల స్వీకరణ అనంతరం తొలి భేటీ
- గ్రామీణ అభివృద్ధిపై చర్చ




**హైదరాబాద్, ఏప్రిల్ 26**
పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించిన దాన కిషోర్ రాష్ట్ర చీఫ్ సెక్రటరీ కె. రామకృష్ణారావును మర్యాదపూర్వకంగా కలిశారు. బాధ్యతలు చేపట్టిన అనంతరం ఈ భేటీ ప్రాధాన్యత సంతరించుకుంది. శాఖ పరిధిలో చేపట్టాల్సిన కార్యక్రమాలు, అభివృద్ధి అంశాలపై చర్చ జరిగినట్లు సమాచారం. రాష్ట్రంలో గ్రామీణాభివృద్ధి పనులను వేగవంతం చేయడం, పంచాయతీ రాజ్ వ్యవస్థను బలోపేతం చేయడం వంటి అంశాలపై దృష్టి సారించినట్లు అధికారులు తెలిపారు. ప్రభుత్వ పథకాలు గ్రామ స్థాయికి సమర్థంగా చేరేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరంపై చర్చ జరిగినట్లు తెలుస్తోంది. సమన్వయంతో పనులు నిర్వహించాలని చీఫ్ సెక్రటరీ సూచించినట్లు సమాచారం. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధి, పంచాయతీల పనితీరును మెరుగుపరచడం వంటి అంశాలు సమావేశంలో ప్రస్తావనకు వచ్చినట్లు అధికారులు తెలిపారు. ఈ భేటీ ద్వారా శాఖ పనితీరులో వేగం పెరగడంతో పాటు గ్రామీణాభివృద్ధి కార్యక్రమాలకు మరింత ఊతం లభిస్తుందని భావిస్తున్నారు.



## లెజెండరీ సింగర్ బయోపిక్‌లో?

ప్రస్తుతం రుక్మిణీ వసంత్‌కి మహర్దశ నడుస్తున్నది. పానిండియా బ్లాక్‌బస్టర్ 'కాంతార 2'తో దేశవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్నది ఈ కన్నడ కస్తూరి. ప్రస్తుతం 'ఎన్టీఆర్‌నీల్' చిత్రంలో కథానాయికగా నటిస్తూ బిజీగా ఉన్నది. తాజా సమాచారం ప్రకారం ఈ అందాలభామకు మరో అద్భుతమైన అవకాశం వరించిందని ఇన్‌సైడ్ టాక్. వివరాల్లోకెళ్తే.. మహాగాయని ఎమ్మెస్ సుబ్బులక్ష్మి బయోపిక్ తెరకెక్కించేందుకు దర్శకుడు గౌతమ్ తిన్ననూరి సన్నాహాలు చేసుకుంటున్న విషయం విదితమే. ఇందులో సుబ్బులక్ష్మి పాత్రను సాయిపల్లవి పోషిస్తున్నదని వార్తలు కూడా వచ్చాయి. అయితే.. తాజా సమాచారం ప్రకారం సాయిపల్లవి స్థానాన్ని రుక్మిణీవసంత్ రీప్లేస్ చేసిందట. సూపర్‌స్టార్‌డమ్ ఉన్న సాయిపల్లవి కంటే, ఎలాంటి ఇమేజ్ లేని రుక్మిణీ వసంత్ అయితే.. ఆ పాత్రకు సరైన న్యాయం జరుగుతుందని దర్శకుడు గౌతమ్ తిన్ననూరి భావించారట. అందుకే.. ఆ పాత్ర కోసం ఇటీవలే రుక్మిణీ వసంత్‌ని ఆయన కలిసినట్టు తెలిసింది. ఈ ప్రాజెక్ట్‌పై అధికారికంగా క్లారిటీ ఇంకా రావాల్సివుంది.

# పోలీస్‌ఆఫీసర్ తిరుపతి తడాఖా



సమైరా, సముద్రఖని, అభిరామి ప్రధాన పాత్రలుగా రూపొందుతున్న థ్రిల్లర్ మూవీ 'కామాఖ్య'. అభినయ కృష్ణ దర్శకుడు. వడ్డేపల్లి శ్రీవాణీనాథ్‌ర, యశ్వంత్ రాజ్ నిర్మాతలు. ప్రస్తుతం ఈ సినిమా నిర్మాణ దశలో ఉన్నది. ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలకు ప్రేక్షకుల నుంచి మంచి స్పందన లభిస్తున్నదని మేకర్స్ ఆనందం వెలిబుచ్చారు. ఇందులో సముద్రఖని 'తిరుపతి' అనే పవర్‌ఫుల్ పోలీస్ ఆఫీసర్‌గా నటిస్తున్నారు. ఆదివారం ఆయన పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలుపుతూ ఈ సినిమాలోని ఆయన ఫస్ట్‌లుక్ పోస్టర్‌ని మేకర్స్ విడుదల చేశారు. పోలీస్ ఆఫీసర్ తిరుపతిగా అద్భుతమైన స్క్రీన్ ప్రెజెన్స్‌తో సముద్రఖనిని ఈ పోస్టర్‌లో చూడొచ్చు. ఆనంద్, శరణ్య ప్రదీప్, వైష్ణవ్, ధనరాజ్, రాఘవ తదితరులు ఇతర పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: రమేశ్ కుశేందర్‌రెడ్డి, సంగీతం: గ్యాని, నిర్మాణం: మై ఫిల్మ్ ప్రొడక్షన్స్ ప్రై.లిమిటెడ్.

## రావు బహదూర్ ఆగమనం అప్పుడే



సత్యదేవ్ హీరోగా రూపొందుతున్న చిత్రం 'రావు బహదూర్'. వెంకటేశ్ మహా దర్శకుడు. చింతా గోపాలకృష్ణారెడ్డి, అనురాగ్‌రెడ్డి, శరత్‌చంద్ర నిర్మాతలు. సూపర్‌స్టార్ మహేశ్‌బాబు, నమ్రత శిరోద్కర్ జీఎంబీ ఎంటర్‌టైన్‌మెంట్ సమర్పణలో రానున్న ఈ చిత్రం ప్రస్తుతం నిర్మాణదశలో ఉన్నది. జూన్ 5న థియేటర్లలో విడుదల చేయనున్నట్టు అధికారికంగా ప్రకటించారు. ఈ సందర్భంగా విడుదల చేసిన రిలీజ్ డేట్ పోస్టర్‌లో రావు బహదూర్‌గా రాయల్‌గా కనిపిస్తున్న సత్యదేవ్‌ని చూడొచ్చు. సంప్రదాయ దుస్తుల్లో, అధికారదర్పంతో కనిపిస్తున్న సత్యదేవ్, తలపాగాపై కనిపిస్తున్న ఆ పురుగు.. ఇవన్నీ సింబాలిక్‌గా కథలోని ఏదో లోతైన అంశాన్ని చెబుతున్నట్టు గోచరిస్తున్నాయ్. ఇటీవల విడుదలైన తొలిపాట 'ఓ సుందరి' చార్ట్‌బస్టర్‌గా నిలిచిందని, సత్యదేవ్, దీప థామస్‌లపై చిత్రీకరించిన ఈ మెలొడీని వింటేజ్ ప్రేమ ను ప్రతిబింబించేలా వెంకటేశ్ మహా తెరకెక్కించాడని మేకర్స్ చెబుతున్నారు. ఈ చిత్రానికి కెమెరా: కార్తీక్ పర్మార్, సంగీతం: స్మరణ్ సాయి.

## అసాధారణ పరిస్థితుల్లో చిక్కుకున్న సామాన్యుడి కథ



'దర్శకుడు విఘ్నేష్‌రాజా గొప్ప సినిమా తీశాడు. అతని పేరు భవిష్యత్‌లో బాగా వింటారు. అసాధారణ పరిస్థితుల్లో చిక్కుకున్న ఓ సామాన్యుడి కథ ఇది. నిర్మాత సపోర్ట్ వల్లే సినిమా బాగా వచ్చింది. నమిత ప్రతిభ గల నటి. కెమెరా ముందు విశ్వరూపం చూపించింది. మంచి నటీనటులు ఇందులో భాగమయ్యారు. జీవి ప్రకాశ్ అద్భుతమైన పాటలు ఇచ్చాడు. గ్లోబల్‌గా నచ్చే కాన్సెప్ట్ ఇది. ఏప్రిల్ 30న వస్తుంది. అందరూ చూసి ఎంజాయ్ చేయండి ' అని తమిళ అగ్ర నటుడు ధనుష్ అన్నారు. ఆయన హీరోగా రూపొందిన యాక్షన్ థ్రిల్లర్ 'కర'. మమితాబైజు కథానాయిక. విఘ్నేష్ రాజా దర్శకుడు. ఐషరీ కె.గణేశ్ నిర్మాత. ఈ నెల 30న సినిమా విడుదల కానున్నది. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన ప్రీరిలీజ్ ఈవెంట్‌లో ధనుష్ మాట్లాడారు. అతిథిగా విచ్చేసిన సాయిదుర్గతేజ్ మాట్లాడుతూ 'గొప్ప టీమ్ పనిచేసిన ఈ సినిమా తప్పకుండా విజయం సాధిస్తుందని నా నమ్మకం. నటుడిగా నాకు ధనుష్ ఆదర్శం. ఈ సినిమాలో ఆయన అద్భుతంగా నటించినట్టు ట్రైలర్ చెబుతున్నది. అందరితోపాటు నేనూ ఈ సినిమాకోసం ఎదురుచూస్తున్నా. ఆల్‌ది బెస్ట్ 'కర' టీమ్' అని సాయిదుర్గతేజ్ అన్నారు. కె.ఎస్.రవికుమార్, కుష్మిత గణేశ్ తదితర చిత్రబృందంతోపాటు దర్శకులు వెంకీ అట్లూరి, బుచ్చిబాబు సానా కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## అది స్త్రీకి దేవుడు ఇచ్చిన హక్కు

'పిల్లల్ని కనడానికి పెళ్లే అవసరం లేదు. ఒక ప్రాణానికి జన్మనివ్వాలనే కోరికను సామాజిక హోదాతో ముడిపెట్టాల్సిన అవసరం లేదు' అంటూ బోల్డ్ స్టేట్‌మెంట్ ఇచ్చేసింది సహజనటి నిత్యామీనన్. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో పెళ్లి గురించి ఆమె మాట్లాడిన మాటలు ప్రస్తుతం చర్చనీయాంశమయ్యాయి. 'నేను పెళ్లికి వ్యతిరేకం కాదు. కానీ కొందరు పెళ్లి లేనిదే జీవితమే వ్యర్థం అన్నట్టు మాట్లాడుతుంటారు. వారికి నేను వ్యతిరేకం. మరో జీవికి జన్మనివ్వడం అనేది జన్మతహః స్త్రీకి భగవంతుడిచ్చిన హక్కు. దానికి పెళ్లితో ప్రమేయం లేదు. తల్లి కావాలనుకోవడం పూర్తిగా వ్యక్తిగత నిర్ణయం' అని పేర్కొన్నది నిత్యామీనన్.



Printed, Published, Editor and owned by K.Koteshwar Rao, Ph.9052477378,#6-1-106, 1st Floor, shop No. 13&14&, near Post office Khairatabad, Hyderabad-04, T.S. RNI No. APTEL/2013/54465, Volme: 12, Issu:103